## బ్రహ్మోత్సవాల్లో ఇబ్బందులు లేకుండా చర్యలు :తిరుమలలో డిఐజి రవిప్రకాష్



**తిరుమల, సెప్టెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల్లో మరో ఇరవైరోజుల్లో ఆరంభంకానున్న శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో పటిష్ట భద్రత చర్యలు తీసుకుంటూ, భక్తులకు భద్రత పరంగా ఎక్కడా రాజీలేని ధోరణితో విధులు నిర్వహించాలని అనంతపురం రేంజ్ డిఐజి ఎం.రవిప్రకాష్ ఆదేశించారు. బ్రహ్మోత్సవాల్లో వాహనసేవలవీక్షణతోబాటు స్వామివారి దర్శనానికి భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. భక్తుల వాహనాల పార్కింగ్, వాహనసేవల వీక్షణకు మాఢవీధుల్లో గ్యాలరీలు ఏర్పాటు, ప్రవేశనిష్క్రమణ మార్గాలు సాఫీగా వుండాలన్నారు. దొంగతనాలు జరగకుండా చూడాలని, చిన్నపిల్లలు, వృద్ధుల భద్రతపై ప్రత్యేక నిఘా వుంచాలన్నారు. అవసరమైన అదనపు సిసికెమెరాలు ఏర్పాటుచేసి నిరంతరం అణువణువూ నిశితంగా పర్యవేక్షించాలన్నారు. గురువారం ఉదయం అనంతపురం రేంజ్ డిఐజి రవిప్రకాష్, టిటిడి సివిఎస్ఓ నరసింహకిశోర్, తిరుపతి జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి, తిరుమల అదనపు ఎస్‌పి మునిరామయ్య, టిటిడి విజిఓ బాలిరెడ్డితో కలసి ఆలయం పరిసరాలు, మాఢవీధులు, క్యూలైన్ల నిర్వహణ, కమాండ్ కంట్రోల్ కేంద్రం పరిశీలించారు. ఈ సందర్భంగా డిఐజి మాట్లాడుతూ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు 27వతేదీ నుంచి మొదలుకానున్నాయని, ఈ బ్రహ్మోత్సవాల్లో తొలిరోజు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పట్టువస్త్రాలు సమర్పించేందుకు తిరుమలకు వస్తున్నందున మరింత గట్టి భద్రత చర్యలు తీసుకోవాలన్నారు. గరుడసేవరోజు భక్తుల తాకిడి మరింతగా రెట్టింపవుతుందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని, ఉగ్రవాద కార్యకలాపాలకు అవకాశం లేకుండా మరింత లోతుగా నిఘా వుంచాలని పోలీసు అధికారులకు దిశానిర్దేశం చేశారు. తిరుమలకు వచ్చే భక్తులతోబాటు బ్రహ్మోత్సవాల్లో అదనంగా విచ్చేసే భక్తులు పోలీసుల సూచనలు పాటించాలని డిఐజి రవిప్రకాష్ కోరారు.

# అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగించాలి

## ఘాట్‌రోడ్లపై వేడుకగా వినాయకుని పూజలు

**తిరుమల, సెప్టెంబర్ 1 ప్రభాతవార్తప్రతినిధి:** విఘ్నాలకు అధిపతి వినాయకుడు అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగించి, మంచి జరిగేలా చూడాలని టిటిడి జెఇఒ వీరబ్రహ్మం ఆకాంక్షించారు. తిరుమల మొదటి, రెండోఘాట్ రోడ్డులోని వినాయకస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఘాట్‌రోడ్లపై వినాయకస్వామి ఆశీస్సులతో భక్తులు, ఉద్యోగులు, స్థానికులు సురక్షితంగా కనుమరోడ్లలో ప్రయాణిస్తున్నారనిచెప్పారు. భక్తులు సురక్షిత ప్రయాణినికి ప్రతి సంవత్సరం టిటిడి రవాణావిభాగంఆధ్వర్యంలో వినాయకునికి పూజలు జరిపించడం సంప్రదాయంగా వస్తోందన్నారు.

# ఉద్యోగులపై కేసులు ఉపసంహరించుకోవాలి

## ఎన్‌జిఒ డిమాండ్

**సచివాలయం సెప్టెంబరు1, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులపై పెట్టిన కేసులు తక్షణమే ఉపసంహరించుకోవాలని ఏపీ ఎన్‌జీవో సంఘం డిమాండ్ చేసింది. గురువారం ఓ ప్రకటన విడుదల చేస్తూ ఉద్యోగులకు బెదిరింపులు, వేధింపులు బైండోవర్ చేయడం లాంటి విషయాలు విరమించుకోవాలని కోరారు. సెప్టెంబరు 1వ తేదీని విద్రోహ దినంగా పాటిస్తామని స్పష్టం చేశారు. సీఎం జగన్ ఇంటి ముట్టడి కార్యక్రమాన్ని విరమించుకున్నా అరెస్టులు చేయడం దుర్మార్గం అన్నారు. శుక్రవారం అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేస్తామన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌కు అనుకూలంగా ప్రభుత్వ నిర్ణయం ప్రకటించాలని డిమాండ్ చేశారు. సీఎం ఇచ్చిన హామీని నెరవేర్చకపోతే ఉద్యమం కొనసాగిస్తామని ఎన్‌జీవో నేతలు హెచ్చరించారు. ఉద్యోగులు తలపెట్టిన ఛలో విజయవాడ కార్యక్రమం సెప్టెంబర్11కు వాయిదా వేయడం జరిగిందన్నారు.

# తమ్ముడిని హతమార్చిన అన్న అరెస్ట్

## తమ్ముడిని పాతిపెట్టిన ప్రదేశాన్ని చూపించిన అన్న

## మృతదేహాన్ని వెలికి తీసిన పోలీసులు

**పాడేరు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** హుకుంపేట మండలం సుకూరు పంచాయితీ చట్రాయిపుట్టు గ్రామానికి చెందిన కిల్లో కొండమ్మ తన భర్త కిల్లో జయరాం (38) కనిపించడం లేదని ఆగస్టు 30న హుకుంపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. దీంతో హుకుంపేట పోలీసు వెంటనే కేసు నమోదు చేసి రంగశీల గ్రామంలో సదరు జయరాం ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఇదిలా ఉండగా సదరు జయరాంకు స్వయాన అన్నయ్య అయన రంగశీల గ్రామానికి చెందిన కిల్లో కృష్ణ (48) తన తమ్ముడైన జయరాంకు గతంలో ఆర్థికపరంగా గొడవలు ఉండగా ఎప్పటిలాగానే ఆగస్టు 2న జయరాం తనకు ఇవ్వాల్సిన రూ.5000 తన అన్నయ్య అయిన కృష్ణను తన ఇంటి సమీపంలో ఉన్న వరిపొలం వద్ద అడగడం జరిగిందని అయితే ఈ క్రమంలో వారిద్దరి మధ్య గొడవ జరగడంతో సదరు కృష్ణ తన తమ్ముడిని చంపి అడ్డు తొలగించుకోవాలని, తన తమ్ముని కంఠం మీద పలుమార్లు పిడిగుద్దులు గుద్దడంతో సదరు జయరాం అక్కడికక్కడే చనిపోయాడు. దీంతో కృష్ణ ఈ విషయం గ్రామస్తులకు తెలిస్తే తనపై పోలీసులకు ఫిర్యాదు చేస్తారని భయపడి తన తమ్ముడు మృతదేహాన్ని అన్న కృష్ణ ఒక్కడే మోసుకుని వెళ్లి కొంత దూరంలో ఉన్న తన పొలంలో గొయ్యి తీసి అదే రోజు పాతిపెట్టాడు. అనంతరం తన ఇంటికి వెళ్లిపోయాడు. కొన్ని రోజులు గడిచాక ఆగస్టు 30న మృతుడు భార్య అయిన కొండమ్మ హుకుంపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలుసుకున్న అన్న కిల్లో కృష్ణ తనను పోలీసులు ఎలాగైనా పట్టుకుని జైల్లో పెడతారని భావించి ఆగస్టు 31న రంగశీల విఆర్ఓ పాడి కొండమ్మ వద్దకు వెళ్లి తమ్ముడును హత్య చేసిన ఘటన జరిగిన విషయం చెప్పి ఆమె ద్వారా హుకుంపేట పోలీస్ స్టేషన్‌కు వెళ్లి స్వచ్ఛందంగా లొంగిపోయారు. అనంతరం పాడేరు సిఐ బి.సుధాకర్ హుకుంపేట మండల తహాశీల్దారు బి.రాజ్యలక్ష్మికి పై విషయాన్ని తెలియజేసి ఆమె ద్వారా పాడేరు జిల్లా ఆసుపత్రిలో టీమ్ ఆఫ్ డాక్టర్స్‌ను రప్పించి హుకుంపేట ఎస్సై కె.పాపినాయుడు, వారి సిబ్బందితో కలిసి, రంగశీల గ్రామంలో సంఘటనా స్థలం వద్ద ముద్దాయిచే చూపించబడిన స్థలంలో ఉన్న మృతదేహాన్ని వెలికి తీశారు. అనంతరం హత్యకు పాల్పడిన కిల్లో కృష్ణ నిందితుని పాడేరు కోర్టులో హాజరు పరచి రిమాండ్‌కు తరలించినట్టు సిఐ సుధాకర్ తెలిపారు.



# కనకదుర్గమ్మ ఆలయానికి బంగారు కలశాలు బహూకరణ

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా కనకాచలంపై వెలసిన కనకదుర్గమ్మ ఆలయంలో వెలసిన అమ్మవారి ఆలయానికి ఈ నెల 4,5నమహాకుంభాభిషేకం నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో గురువారం శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన ప్రముఖ మెడికల్ షాప్ అరుణమెడికల్స్ అధినేత తజ్బుల రాము గుప్తా వారి కుటుంబసభ్యులు ఆలయ గోపురంపై ఏర్పాటు చేసే కలశాలను విరాళంగా బహూకరించారు. గోపురం పై మూడు కలశాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసుల అభ్యర్థన మేరకు రాముా గుప్తా బంగారు తాపటం కలశాలను తయారు చేయించి గురువారం అందించారు. ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి సభ్యులు సాధనమునస్వామి స్థపతి కుమార్, అకౌంటెంట్ యుగంధర్, బాలాజి వైఎస్సార్సీ నాయకులు కొళ్ళూరు హరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిరోధానికి సహకరించాలి : ఎస్పీ

## ఏలూరులో ఎస్ఇబి టోల్‌ఫ్రీ గోడపత్రిక విడుదల




ఏలూరులోని డిపిఓ కార్యాలయంలో ఎస్ఇబి టోల్‌ఫ్రీ నెంబర్ గోడపత్రికను విడుదల చేస్తున్న ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ, ఏఎస్పీ చక్రవర్తి, ఏసిలు

**ప్రభాతవార్త-ఏలూరు:** మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలు, నిషేధిక పదార్థాలను నిరోధించడానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఏలూరు జిల్లా ఎస్పీ ఎం.రాహుల్ దేవ్ శర్మ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాశ్రేయస్సు కోసం అమలులోకి తీసుకువస్తున్న వాటిని సద్వినియోగం చేసుకుని జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలను కూకటి వేళ్ళతో అణచివేసేందుకు పోలీసు శాఖతో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. గురువారం ఏలూరులోని జిల్లా పోలీసు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో టోల్‌ఫ్రీ 14500 నెంబర్ గోడపత్రికను అదనపు ఎస్పీ, ఎస్ఇబి ఇన్‌ఛార్జి ఏఎస్పీ చక్రవర్తితో కలిసి ఎస్పీ శర్మ విడుదల చేశారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మద్యం, జూదం, ఇసుక, నాటుసారా, గంజాయి, గుట్కా, ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన ఫిర్యాదులుగాని, సమాచారంగాని తెలిస్తే పైన తెలిపిన టోల్‌ఫ్రీ నెంబర్‌కు తెలపాలన్నారు. సమాచారం, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా వుంచబడతా యన్నారు.

జిల్లాలో నాటుసారా, అక్రమ మద్యం రవాణా, గంజాయి నిరోధానికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు చెప్పారు. అంతర్ రాష్ట్ర చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు ముమ్మరం చేశామని, ఏజెన్సీ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులు వద్ద ప్రతి వాహనాన్ని పోలీసులు తనిఖీలు చేస్తున్నారన్నారు. ఇతర రాష్ట్రాల నుండి నిషేధిత మాదకద్రవ్యాలు రవాణాను అడ్డుకట్ట వేసేందుకు నిఘా వ్యవస్థను పటిష్టం చేశామన్నారు. జిల్లాలో వున్న 26 పోలీసు స్టేషన్ల పరిధిలో ఇప్పటి వరకు రూ.2 కోట్ల 17 లక్షలు విలువ చేసే మద్యాన్ని ధ్వంసం చేయడం జరిగిందన్నారు. అదే విధంగా 123 గ్రామాల్లో నాటుసారా తయారీ జవనోపాధిగా ఎంచుకున్న వారిని పరివర్తన కార్యక్రమం ద్వారా వారిలో మార్పు తీసుకువచ్చి 88 గ్రామాలను నాటుసారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. నాటుసారా తయారీ, విక్రయం వల్ల కలిగే నష్టాలను ఆయా గ్రామాల్లో ప్రజలకు వివరిచడం వల్ల అనేక మందిలో సమూల మార్పులు వచ్చాయన్నారు. ఇలా మార్పు చెందిన వారందరికీ చేతివృత్తుల్లో శిక్షణ ఇచ్చి ప్రత్యామ్నాయ జీవనోపాధి వైపు అడుగులు వేయించడం జరిగిందన్నారు. మిగిలిన గ్రామాల్లో కూడా నాటుసారా తయారీపై అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తున్నామన్నారు. అదే విధంగా అనేకసార్లు నాటుసారా తయారీ చేసి రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు పిడి యాక్టు కూడా అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇబి అసిస్టెంట్ కమీషనర్ శ్రీనివాస చౌదరి, సూపరింటెండెంట్ కుమారి, జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ధనరాజు, జిల్లాలోని ఎస్ఇబి సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# విఐపి బ్రేక్ దర్శనాల పేరుతో మోసం

## పోలీసులకు విజిలెన్స్ ఫిర్యాదు

**తిరుమల,సెప్టెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ దర్శనార్థం సామాన్య భక్తులు భారీగా విచ్చేస్తుండటంతో కొందరు భక్తులను సులభంగా నమ్మించి సొమ్ముచేసుకుంటున్న దళారులు పట్టుబడుతున్నారు. తాజాగా కర్నాటక బెంగుళూరుకు చెందిన సిద్ధలింగప్ప కుటుంబ సభ్యులకు దళారులు రవి, వేణుగోపాల్ పరిచయమై విఐపి బ్రేక్ దర్శనం చేయిస్తామని నమ్మించారు. ఆరుమంది భక్తులకు 24వేల రూపాయలు విఐపి బ్రేక్ దర్శనాలకు వసూలుచేశారు. అయితే గురువారం భక్తులకు దర్శనాలు కల్పించక పోగా టిక్కెట్లు సమాచారం ఇవ్వకపోవడంతో భక్తులు విజిలెన్స్‌కు ఫిర్యాదు చేశారు. విజిలెన్స్ అధికారులు తిరుమల పోలీసులకు ఫిర్యాదు ఇవ్వడంతో కేసు నమోదు చేశారు. కాగా దళారీలు ఏ ప్రాంతంవారనేది పోలీసులు విచారణ చేస్తున్నారు.

**STARS MULTIPURPOSE CO-OPERATIVE SOCIETY LIMITED**
Regd. Office : 3rd Floor, Door No. 5-9-15, Opposite A.P. Secretariat, Saifabad, Hyderabad, Andhra Pradesh-500063.
Email : stars.mpcsl@starsencsl.in, Regd. No. MSCS/CR/940/2014

**NOTICE**

The 9th Annual General Meeting of the members of Stars Multipurpose Co-operative Society Limited is scheduled to be held on 27th day of September, 2022 on Tuesday at 11:00 A.M. at its registered office at 3rd Floor, Door No. 5-9-15, Opposite A.P. Secretariat, Saifabad, Hyderabad, Andhra Pradesh-500063.

**BUSINESS ITEMS ON AGENDA**

1. To confirm the minutes of last General Body Meeting.
2. To consider and adopt the audited financial statement of accounts for the Financial Year 2021-22.
3. To consider and approve the Auditor's Report and Annual Report for the Financial Year 2021-22.
4. To consider the creation of specific reserve and other funds.
5. To consider the disposal of net profit.
6. To approve the annual budget for the Financial Year 2023-24.
7. To approve the annual action plan for the Financial Year 2023-24.
8. To consider and approve the appointment/ re-appointment of Statutory Auditors for the Financial Year 2022-23.
9. To consider the list of employees who are relatives of members of the Board or of the Managing Director.
10. To consider and approve amendments in the bye-laws of the Society.
11. Any other item, if any, with the permission of Chairman.

By order of the Board
For Stars Multipurpose Co-operative Society Limited
Sd/-
Managing Director

Place : Hyderabad
Date : 27th August, 2022

Note :
1. In case the required quorum is not present within half an hour of the scheduled time, the meeting shall be adjourned to transact the aforesaid agenda items at 11:30 a.m. on the same day i.e. 27/09/2022 and that no quorum shall be necessary in the adjourned meeting.
2. Members are requested to strictly follow the guidelines issued by the Government of India for Covid-19 pandemic.

వార్త

అదృష్టాన్ని నమ్ముకోవడం కంటే ధైర్యాన్ని నమ్ముకోవడం మంచిది.

–సెనెకా

# చేయూత చేతల్లో ఇవ్వాలి!


'కల్లాకపటం కాననివాడా లోకంపోకడ తెలియనివాడా'అంటూ రైతులను ఉద్దేశించి ఒక పాట రాస్తూ పల్లెటూళ్లలో చెల్లని వాళ్లు, పాలిటిక్స్‌తో బతికేవాళ్లు ప్రజాసేవ అని అరిచేవాళ్లు, ఓట్లు గుంజించి నిను మరిచేవాళ్లే, పదవులు స్థిరమని భ్రమసేవాళ్లు నీవే దిక్కని ఒత్తురుపదవోయ్...రోజులు మారాయ్ అంటూ ఆరు దశాబ్దాల క్రితమే ఓ సినీకవి ఆశాభావం వ్యక్తం చేశారు. ఆ స్థితి వచ్చేరోజు, ఆ రోజులు మారి ఆ కవి కల నిజమయ్యే కోసం ఇంతకాలంగా రైతులు ఆశతో ఎదురుచూస్తూనే ఉన్నారు. ఆశ, నిరాశాలమధ్య నిస్పృహలతో నీరసించి దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారు, పాల్పడుతున్నారు. గత యేడాది దేశవ్యాప్తంగా నాలుగు వేల ఎనిమిదివందలకుపైగా రైతులు ఐదువేల నూటఇరవై ఒక్క మందికిపైగా కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇక రైతుకూలీలు మరో ఐదువేల ఐదువందల అరవై మంది బలవన్మరణాలకు పాల్పడ్డారు. గత రెండున్నర దశాబ్దాలలో దాదాపు నాలుగు లక్షలమందికిపైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నట్లు ఎన్‌సీఆర్‌బీ నివేదిక స్పష్టం చేస్తున్నది. ఇక లెక్కల్లోకి రాని మరణాలు ఎన్ని ఉన్నాయో చెప్పలేం. తమది రైతు సంక్షేమ ప్రభుత్వమని పాలకులు ఎంతగా చెప్పుకుంటున్నారో వ్యవసాయరంగం అంత కుదేలైపోతున్నదనేందుకు ఈ ఆత్మహత్యలు అద్దం పడుతున్నాయి. రోజురోజుకు వ్యవసాయం పట్ల మరింత గౌరవం తగ్గుతున్నది. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా రైతులకు సంబంధించి సమస్యలు జటిలమైపోతున్నాయి. విత్తేనాటి నుండి పంట అమ్ముకునే వరకు అడుగడుగునా కష్టాలే. తలతాకట్టుపెట్టి పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక అల్లాడిపోతున్నారు. మొన్న పొగాకు రైతులు, నిన్న పత్తి, మిర్చి, ఇలా ఒకటేమిటి ప్రతి పంట రైతుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. గ్రామీణ ప్రాంతంలో ఉండి నాగలిపట్టి మడిలో తేలిన కుటుంబాల నుంచి వచ్చిన పెద్దలే చట్టసభలకు ఎక్కగానే పుట్టిపెరిగిన వ్యవసాయానికి తిలోదకాలు ఇస్తున్నారు. రంగుల హరివిల్లు లాంటి రాజకీయ రంగంలో కాలుమోపగానే తమదర్పాన్ని మరుస్తున్నారు. కర్తవ్యాన్ని విస్మరిస్తున్నారు. ఇలాంటి దురదృష్టపు పరిస్థితుల్లో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న రైతుబంధు లాంటి పథకాలు రైతులకు కొంతలో కొంత ఊరట కల్పిస్తున్నాయి. అయితే రైతుల రుణాల విషయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ అంతగా అమలు కావడంలేదు. కొందరు బ్యాంకు అధికారుల హస్తలాగవంతో కొన్ని ప్రాంతాల్లో రైతులు ఇబ్బంది పడుతున్నారు. బ్యాంకు నిర్వహణ ఖర్చులు అంటున్నారు, వడ్డీలంటున్నారు, ఇన్సూరెన్స్ అంటున్నారు ఇలా కనపడని, కనపడే ఖర్చులు రాస్తూ అక్కడికక్కడే బుక్ అడ్జెస్‌మెంట్ చేస్తున్నారనే విమర్శలున్నాయి. అందుకే ప్రభుత్వం ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని తాము విడుదల చేస్తున్న డబ్బు వాస్తవంగా రైతులకు ఏమేరకు చేరింది? అందులో ఎంత వడ్డీకి పోయింది? తదితర వివరాలు అన్నీ ఆడిట్ చేయిస్తే రైతులకు కొంతమేలు జరిగే అవకాశం ఉంది. ప్రకృతి చేస్తున్న బీభత్సంతోపాటు తోటిమానవుడు చేస్తున్న దగాతో రైతులు కుదేలవుతున్నారు. గత మూడు నెలలుగా కురుస్తున్న ముసుర్లు, వర్షాలు, వరదలతో లక్షలాది ఎకరాల్లోని మెట్టపంటపూర్తిగా దెబ్బతిన్నది. ముఖ్యంగా పత్తిరైతులు కోలుకోలేకపోతున్నారు. ఇక కళ్లముందు నాసిరకం విత్తనాల్లో పురుగుమందులతో రైతులను దోపిడీ చేస్తున్నా పాలకులు అంతగా పట్టించుకోవడం లేదు. అందిన చోటల్లా అప్పులు చేసి తీరా పంటచేతికి అందే సమయంలో విత్తనాలు నాసిరకమనో, నకిలీవనో తేలడంతో రోగానికి కొట్టిన పురుగుమందులు బోగస్ కావడంతో రైతు కుప్పకూలిపోతున్నాడు. ఈ యేడాది కూడా నకిలీ రకం విత్తనాలు, క్రిమిసంహారక మందులు రైతులను నిలువునా ముంచాయి. ఎప్పటికప్పుడు ఈనకిలీ, నాసిరకం వ్యాపారులపై ఉక్కుపాదం మోపుతామని, చట్టాన్నిమరింత కఠినతరం చేస్తామని చెప్తున్నారే తప్ప అవి ఆచరణకు వచ్చేసరికి కాగితాలకే పరిమితమవుతున్నాయి. రెండు తెలుగురాష్ట్రాల్లోనే నకిలీ, నాసిరకం క్రిమిసంహారక మందులు, ఎరువులు, విత్తనాల వ్యాపారం దాదాపు ఐదారు వందల కోట్లరూపాయల వరకు ఉంటుందని అనధికార అంచనా. విత్తన చట్టం రైతులకంటే వ్యాపారస్తులకు ప్రయోజనకరంగా ఉంది. దీనిని మార్చాలని రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని మోసపోకుండా పటిష్టమైన చట్టాన్ని చేయాలని ప్రతిపాదనలు దశాబ్దాల తరబడి కేంద్రప్రభుత్వం వద్ద పెండింగులో ఉన్నాయి. మొత్తం వ్యవసాయరంగం అస్తవ్యస్తంగా ఉంది. ఈ తరుణంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఇరవైఆరురాష్ట్రాలకు చెందిన రైతు నాయకులు, రైతు ప్రతినిధులతో హైదరాబాద్‌లో సమావేశమై వారి సమస్యలపై రెండు రోజులపాటు సుదీర్ఘంగా చర్చించారు. దేశవ్యాప్తంగా రైతు ఐక్యవేదికను రూపొందించి తద్వారా సమస్యల పరిష్కారానికి, పోరాటం చేసేందుకు సంసిద్ధమవుతున్నట్లు ఇచ్చిన సంకేతాలపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్నది. ఏదిఏమైనా రైతులను ఆత్మహత్యల బాట నుంచి మళ్లించేందుకు త్రికరణ శుద్ధిగా ప్రయత్నాలు జరగాలి. వారు నమ్ముకున్న భూమి వెనుక నేటి సమాజం, ప్రభుత్వం, సాంకేతిక పరిజ్ఞానం తమ వెంట ఉన్నాయనే విశ్వాసాన్ని వారిలో కలిగించాలి. రైతుల్లో విశ్వాసం కోల్పోవడం దేశానికి ఏమాత్రం క్షేమం కాదు. రాజకీయాలకు అతీతంగా రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వ్యవసాయాన్ని లాభసాటిగా చేసేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం జరగాలి. చేపట్టే కార్యక్రమాల్లో అవినీతికి ఆస్కారం లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి. ప్రకృతి సహాయనిరాకరణతోపాటు మానవ వంచనకు గురై కృంగికృశించిపోతున్న రైతన్నలకు అభయహస్తం అందించాలి. చేయూత చేతల్లో ఇవ్వాలి.

> కట్టెలు కొట్టేవాడు వచ్చినా చెట్టు తన నీడను ఇచ్చినట్లే, మీ ఇంటికి శత్రువు వచ్చినా అతిథ్యం ఇవ్వాలి.



ఫిలిప్స్

> ఏదైనా మంచి సాధించాలనుకున్నప్పుడు శ్రమించే భావం, విమర్శలను భరించే సహనం ఉండాలి.



షేక్స్పియర్

# తెలంగాణ అభివృద్ధే బిజెపి లక్ష్యం

**రాష్ట్రం ఏ రీతిన అభివృద్ధి జరగాలన్నదే బిజెపి తపన. ప్రజాసంక్షేమం కోసమే కెసిఆర్‌పై కొట్లాట. కానీ అభివృద్ధి ఊసేత్తని కెసిఆర్ ప్రజలను పక్కదారి పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. గోదావరి జలాలలో తెలంగాణ వాటా కోసం తెలంగాణ గొంతెత్తిన మొదటిపార్టీ బిజెపి. గోదావరి జలాలతో తెలంగాణ సుభిక్షం కావాలని పాదయాత్రచేసిన పార్టీ బిజెపి. న్యాయంగా తెలంగాణకు దక్కాల్సిన 575టిఎంసిల లో 299 టిఎంసిలే చాలని తెలుగుదేశం నేతలతో ఒప్పందం చేసుకున్న ఘనుడు కెసిఆర్. ఇంతకంటే తెలంగాణకు జరిగిన అన్యాయం, దగా మరొకటి ఉండదు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రాంతాల మధ్య అసమానతల గురించి పోరాడాం. కాని స్వరాష్ట్రంలో ఒక ప్రాంతానికి, మరో ప్రాంతానికి మధ్య జిల్లా,జిల్లాలకు మధ్య అసమానతలు పెరగడానికి, అభివృద్ధిలో సమతుల్యత దెబ్బ తినడానికి కెసిఆర్ అసమర్థ విధానాలే కారణం కాదని ఏ తెలంగాణ బిడ్డ అయినా అనగలడా?**



బండి సంజయ్‌కుమార్

దోపిడీ చేసే ప్రాంతేతరులను దూరం దాకా తన్ని తరుముతాం– ప్రాంతం వాడే దోపిడీ చేస్తే ప్రాణంతోనే పాతరేస్తం' అని 1969లో ప్రజా సమితి సదస్సులో తెలంగాణ వైతాళికుడు, మహాకవి కాళోజీ అన్నారు. వలసలు పోయే దీనావస్థ పోవాలని, తెలంగాణ రాష్ట్రంలోనే కొలువులు కావాలని, నీళ్లు, నిధులు సొంత రాష్ట్రం ఉంటేనే సాకారం అవుతాయని కొట్లాడి తెలంగాణ సాధించుకున్నాం. మరి ఈ ఎనిమిదేళ్లలో మన గతిఏమైంది. మన బిడ్డలకు కొలువులు వచ్చినయా, మన బీడు భూములు పచ్చగైనయా, ధనికరాష్ట్రంగా ఉన్నతెలంగాణ నిధులు మన ప్రాంతాల అభివృద్ధికి దోహదపడినాయా అన్నది మనమందరం ఆలోచించాలి. నేను లేకపోతే తెలంగాణ ఆగమవుతుందని కెసిఆర్ ప్రగల్భాలు పలుకుతున్నారు. అసలు మీరు అధికారం చేపట్టాక సాధించిన ఘనత ఏమిటో శ్వేతపత్రం విడుదల చేసే ధైర్యం ఉందా? 'ఆడలేక మద్దెలు ఓడి అన్నట్లు' మీ అసమర్థ పాలనను కప్పిపుచ్చుకునేందుకు కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వంపై నిందలు మోపేందుకు చేయని ప్రయత్నం లేదు. అభివృద్ధే ధ్యేయంగా దూసుకుపోతున్న నరేంద్ర మోడీపై మీరు చేసే విమర్శలు 'సూర్యుడిపై ఉమ్మివేసినట్టే' అనే విషయం తెలంగాణ ప్రజలకు ఇప్పటికే అర్థం అయింది. గతంలో నిధులన్నీ చిత్తూరుజిల్లాకు తరలించుకుపోతున్నారని ఉమ్మడి రాష్ట్ర శాసనసభలో మీ ఎమ్మెల్యే బల్లగుద్ది ప్రశ్నించారు. ఈ విషయంపై ఆనాడు తెలంగాణ శాసనసభ్యులు ఒకరు కోర్టులో కేసు కూడా వేశారు. ఇప్పుడు స్వరాష్ట్రంలో జరుగుతున్నదేమిటో జగమెరిగిన సత్యం. గజ్వేలు, సిరిసిల్ల, సిద్ధిపేట మినహా రాష్ట్రంలో ఇతర నియోజకవర్గాల అభివృద్ధిపై కెసిఆర్ ప్రభుత్వం చర్చించగలదా? ఈరోజు ఎంపిటిసి మొదలు ఎమ్మెల్యే,ఎంపి వరకు తమ నియోజకవర్గం అభివృద్ధి కావాలంటే అధికారపక్షం గూటికి చేరాల్సిందేనని పరిస్థితి కల్పించారు. 2018లో కాంగ్రెస్ పార్టీ బిఫారమ్‌పై గెలిచిన 12 మంది ఎమ్మెల్యేలను టిఆర్ఎస్ ఎల్పీలో విలీనం చేసుకుని కాంగ్రెస్‌కు ప్రతిపక్ష హోదా కూడా దక్కకుండా చేశారు. 2014లో తెలుగుదేశం నుండి గెలిచిన ఎమ్మెల్యేల విషయంలోనూ టిఆర్ఎస్ ఇదే అప్రజాస్వామిక వైఖరిని ప్రదర్శించింది. మరి అధికార పార్టీలోకి మారిన తరువాత వారి నియోజకవర్గాలలో జరిగిన అభివృద్ధి ఏమిటో ఆ ప్రజాప్రతినిధులు ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. నేడు దెయ్యాలు వేదాలు వల్లించినట్టు నాతోనే తెలంగాణలో ప్రజాస్వామ్యం నిలబడిందని సన్నాయినొక్కులు నొక్కుతున్నారు. ప్రజాప్రతినిధులు రాజీనామా చేస్తే తప్ప వారు ప్రాతినిధ్యం వహించే ప్రాంతాలు అభివృద్ధి కావనే పరిస్థితి కెసిఆర్ తీసుకువచ్చారు. ప్రతిపక్ష పార్టీలో చేరి కూడా నియోజకవర్గం అభివృద్ధి సాధించవచ్చని రాజగోపాల్‌రెడ్డి నిరూపించారు. ఏళ్లతరబడి నియోజకవర్గంలో పేరుకుపోయిన సమస్యలన్నింటికీ రాజగోపాల్‌రెడ్డి రాజీనామా తరువాత మోక్షం లభిస్తుంది. అసలు కెసిఆర్ దృష్టిలో తెలంగాణ ఆగం కావడమంటే ఏమిటి? ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి కాకుండా వారి దైనందిన జీవితాలు అతలాకుతలం కావడమా? తమ పిల్లలకు నైపుణ్యమైన విద్య, ఏదైనా జబ్బు చేస్తే ఆధునికమైన వైద్యం అందించు కోగలడమా? ఈ రెండు విషయాలోల కెసిఆర్ తన హామీలను అమలు చేయగలిగారా అన్నది తెలంగాణ ప్రజలు ఆలోచించాలి. కేజీ టూ పిజి ఉచిత విద్య,ప్రతి జిల్లాలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, ప్రతి మండల కేంద్రంలో నలుగురు డాక్టర్లతో 30 పడకల దవఖానా, ప్రతి నియోజకవర్గంలో వంద పడకలతో ఏరియా హాస్పిటల్ ఇవి కెసిఆర్ ఎన్నికల మేనిఫెస్టో హామీలు. తాను ఇచ్చిన ఏ హామీని కెసిఆర్ అమలు చేయలేదు. ఈ హామీలపై మాట్లాడేందుకు కెసిఆర్ నోరువిప్పకపోవడం వెనుక మతలబు ఏంటో తెలంగాణ ప్రజలు ఆలోచించాలి. రాష్ట్రంలో 50 శాతానికి పైగాఉన్న బిసిలపట్ల కూడా కెసిఆర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. బిసి విద్యార్థులకు ఇవ్వాల్సిన రూ.3,500 కోట్ల ఫీజురీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదు. చేసిన పనులకు బిల్లులు మంజూరు కాకపోవడంతో సర్పంచ్‌లు తీవ్ర మనస్తాపానికి గురవుతున్నారు. దళిత బంధు తరహాలోనే బిసిబంధు ప్రకటిస్తామని అసెంబ్లీ సాక్షిగా చెప్పారు.ఇప్పుడు ఆఊసే ఎత్తడం లేదు. సబ్సిడీ రుణాల కోసం బిసి కార్పొరేషన్‌లో దరఖాస్తు చేసుకున్న 5.50 లక్షల మంది గతనాలుగేళ్లుగా పడిగాపులు పడుతున్నారు. ఎంబిసి కార్పొరేషన్‌కు రూ. వెయ్యి కోట్లు కేటాయిస్తామని చెప్పి ఆర్భాటం చేసి చివరకు మొండి చేయిచూపారు. నాయీ బ్రాహ్మణులు, రజకులు వంటి వృత్తిదారులకు సైతం బడ్జెట్‌లో కేటాయించిన నిధులను సైతం ఖర్చు చేయని మోసకారి ప్రభుత్వం కెసిఆర్‌ది.





రాష్ట్రం ఏరీతిన అభివృద్ధి జరగాలన్నదే బిజెపి తపన. ప్రజాసంక్షేమం కోసమే కెసిఆర్‌పై కొట్లాట. కానీ అభివృద్ధి ఊసేత్తని కెసిఆర్ ప్రజలను పక్కదారి పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. గోదావరి జలాలలో తెలంగాణ వాటాకోసం తెలంగాణ గొంతెత్తిన మొదటి పార్టీ బిజెపి. గోదావరి జలాలతో తెలంగాణ సుభిక్షం కావాలని పాదయాత్రచేసిన పార్టీ బిజెపి.న్యాయంగా తెలంగాణకు దక్కాల్సిన 575టిఎంసిల లో 299 టిఎంసిలే చాలని తెలుగుదేశం నేతలతో ఒప్పందం చేసుకున్న ఘనుడు కెసిఆర్. ఇంతకంటే తెలంగాణకు జరిగిన అన్యాయం, దగా మరొకటి ఉండదు.ఉమ్మడి రాష్ట్రంలో ప్రాంతాలమధ్య అసమానతల గురించిపోరాడాం.కాని స్వరాష్ట్రంలో ఒక ప్రాంతానికి, మరో ప్రాంతానికి మధ్యజిల్లా, జిల్లాలకు మధ్య అసమానతలు పెరగడానికి, అభివృద్ధిలో సమతుల్యత దెబ్బతిన డానికి కెసిఆర్ అసమర్థ విధానాలే కారణం కాదని ఏ తెలంగాణ బిడ్డ అయినా అనగలడా? రుణమాఫీ అమలు కాలేదు. కౌలు రైతులకు రక్షణ లేదు. గొర్రెల పంపిణీ ఆగిపోయింది. గిరిజనుల పోడుభూములకు పట్టాల సమస్య అటకెక్కింది. డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు రాలేదు. సొంత జాగా ఉన్నవాళ్లకు రూ.3 లక్షల సాయం అమలు కాలేదు. దళితబంధు అర్హులందరికీ అమలు చేస్తామన్న మాట మరిచారు. గిరిజనులకు ఆర్డినెన్సు తెచ్చి 10శాతం రిజర్వేషన్ ఇచ్చే అవకాశం ఉన్నా పట్టించుకోలేదు. ఉద్యోగులు, పెన్షన్ దారులకు కనీసం సక్రమంగా వేతనాలు ఇవ్వలేని దుస్థితిలోకి రాష్ట్రాన్ని నెట్టివేశారు. విఆర్ఎలకు పేస్కేల్ ఇస్తామన్న హామీగాలిలో కలిసిపోయింది. ఈ రకంగా కెసిఆర్ పాలన వల్ల అన్ని రకాలుగా తెలంగాణ ఇప్పటికే ఆగమైంది. 'ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా' అన్నట్లుంది కెసిఆర్ పాలన. ఎనిమిదేండ్ల తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు బిజెపిపై ఎక్కడలేని అక్కసు వెళ్లగక్కుతున్నారు కెసిఆర్. ప్రజల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టి ఆ నెపం బిజెపిపై నెట్టాలనే కెసిఆర్ ఎత్తులను తెలంగాణ ప్రజలు ఎవరు నమ్మరు. అసలు కెసిఆర్‌నే నమ్మేస్థితిలో తెలంగాణ ప్రజలు లేరు. కెసిఆర్ కుటుంబ, నియంతృత్వ పాలనలో ఆగమైన తెలంగాణను రక్షించుకోవడమే తెలంగాణ ప్రజల తక్షణ కర్తవ్యం. తెలంగాణ ప్రజల ఈతక్షణ కర్తవ్యాన్ని నెరవేర్చే దిశలో బిజెపి అండదండగా ఉంటుంది. 'నా తెలంగాణ కోటి రతనాల వీణ' అన్నారు మహాకవి దాశరథి అటువంటి భవ్యతెలంగాణ కోసమే బిజెపి పోరాడుతుంది. దీనికి యావత్ తెలంగాణ సమాజం అండగా నిలవాలని సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నాం. ●

**(రచయిత: పార్లమెంటు సభ్యులు)**

# కష్టాల కడలిలో కాంగ్రెస్ పార్టీ

**డా.డి.వి.జి.శంకరరావు**

కాంగ్రెస్ పార్టీలో దశాబ్దాల తరబడి పదవులు అనుభవించ ఇటీవల పార్టీని వీడిన గులాం నబీ ఆజాద్ ఆ పార్టీలో లోటుపాట్లను ఎత్తిచూపిస్తున్నారు. అందరికీ అవి తెలిసినవే అయినా ఆయన చెప్పడం కొంత విశేషం. ఆయన ఏమంటారంటే అనారోగ్యంతో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఇప్పుడు స్పెషలిస్ట్ వైద్యం అవసరం. కానీ అదిప్పుడు కాంపౌండర్ల మీద ఆధారపడి ఉంది అని నిజమే. కానీ అది ఎలా ఉందంటే కన్న తల్లి బాగున్నంత సేపూ సేవలు పొంది, ఆవిడ అనారోగ్యం పాలైనప్పుడు వదిలిపారిపోతూ, ఈవిడనెవరికైనా చూపించండ్రా అంటూ సలహాలిచ్చిన కొడుకు వరుసలాగుంది. గులాం నబీ ఆజాద్ కాంగ్రెస్‌పార్టీకి అందించిన సేవలకన్నా ఆ పార్టీ ఆయనకిచ్చిన పదవులే ఎక్కువ.అయితే కాంగ్రెస్ పార్టీ గురించి ఆయన చెప్పింది వాస్తవదూరం కాదు, కానీ ఆయన చెప్పడమే అనౌచిత్యం. కాంగ్రెస్ కష్టాలు అకస్మాత్తుగా వచ్చినవి కావు. అలాగే బిజెపి కాంగ్రెస్‌ముక్త్ భారత్ ప్రతిజ్ఞవల్ల వచ్చినవీ కావు. స్వయంకృతం. దీర్ఘకాలికం. హైకమాండ్ భజనపరుల్ని నమ్మి, బలమైన నేతల్ని వదులుకుని ఊహల్లో బతకడం. రాష్ట్రాల వారీగా బలమైన నేతలుండేవారు. వాళ్లున్నంతవరకూ హస్తినలో పైరవీకారులకు ఊపిరి ఆడేది కాదు. వాళ్లని బలహీనపర్చడమో, వదిలించుకోవడమో ముఖ్యకార్యక్రమంఅయ్యేది. అక్కడే విచక్షణ ఉపయోగించాల్సిన అధ్యక్షులు ఆ పనిమాత్రం చేసేవారు కాదు. అహంకారంతో కొందరిని,నిర్లక్ష్యంతో కొందరిని అలా అలా వదులుకుంటూ వెళ్లారు. ఇప్పుడీ స్థాయికి చేరుకున్నారు. ఇప్పటికైనా మించిపోయింది లేదు.చరిత్ర నుండి అనుభవాల నుండి పాఠాలు నేర్చుకోగలిగితే రానున్న ఉపద్రవం చూడగలిగితే, అందుకు చేయాల్సింది అన్యమనస్కంతో ఉన్నరాహుల్ అధ్యక్ష పగ్గాలు చేపట్టాలని ఒత్తిడి తేరాదు. అధ్యక్ష ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరగాలి.మళ్లీ అభ్యర్థుల్లో కొందరికి గాంధీకుటుంబపు ప్రత్యేక ఆశీస్సులు ఉండరాదు.శశిథరూర్ లాంటివాళ్ల పోటీకి ముందుకు వస్తున్నప్పుడు సరేనని చెప్పగలగాలి. అదే పద్ధతిరాష్ట్రాల్లో కూడా అమలవ్వాలి. కాంగ్రెస్ ముందుగా తాను జాతీయపార్టీని అన్న సంగతి పక్కన పెట్టాలి.ఏరాష్ట్రానికి ఆరాష్ట్రంలో ఎదగానికిప్రయత్నించాలి. అక్కడి నాయకత్వంపై పెత్తనం మాని, సహకారం అందించాలి. స్థానిక సమస్యల్ని నెత్తికెత్తుకుని, కొన్ని ప్రాంతీయ పార్టీల సమాఖ్యంగా ముందుబలపడాలి. అదే సమయంలో జాతీయసమస్యలపై తనదైన భిన్నవైఖరి ప్రదర్శించాలి. ఇప్పటికీ దేశంలో అన్ని ప్రాంతాల్లో కాంగ్రెస్‌అంటే తెలిసిన వారు అంతో ఇంతో ఉన్నారు కాబట్టి అదేపునాదిగా మళ్లీ ఎదిగే ప్రయత్నాలు చేయాలి. బలమైన అధికారపక్షమే కాదు బలమైన ప్రతిపక్షం ఉండడం ప్రజాస్వామ్యానికి ఎంతో అవసరం. ●



# పౌష్టికాహార లోపాన్ని జయించలేమా?

**డా.ముచ్చుకోట సురేష్‌బాబు**

కేంద్ర ప్రభుత్వం పేదరిక నిర్మూలన కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నామని గొప్పగా ప్రచారం చేస్తున్నది. కానీ చిన్నారులు పొత్తి కడుపుల్లోనే చిదిమిపోతున్నారనే నిజం చాలా మందికి తెలియదు. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో దేశాల్లో పోషకాహార లోపం సమస్యగా ఉంది. కానీ ఈ సమస్య తీవ్రత అన్ని దేశాల కంటే మనదేశంలో అధికంగా ఉంది. ఉండవలసిన బరువు కంటే తక్కువ బరువుఉన్న పిల్లలు 40శాతం ఇండియాలోనే ఉన్నట్లు సర్వేలు చెబుతున్నాయి. ప్రతి యేటా మనదేశంలో సగంవరకూ శిశుమరణాలు పౌష్టికాహార లోపంవల్లే సంభవిస్తున్నాయి.మహిళల్లో కూడా పౌష్టికాహార లోపం సమస్య తీవ్రంగాఉంది. 56 శాతం మంది మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నట్లు సర్వేలు తెలియచేశాయి. దీనికి కారణం పేదరికం, నిరక్షరాస్యత, ఎక్కువగా ఉన్న కుటుంబాల పిల్లల్లో పౌష్టికాహారం లోపాలు ఎక్కువగా ఉన్నాయి.పౌష్టికాహార లోపాలను సరిదిద్దడానికి కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తున్నాయి. ఐసిడిఎస్, గర్భిణీల, బాలల ఆరోగ్య కార్యక్రమాలు చేపడుతున్నాయి.మనదేశంలో1982 నుంచి పౌష్టికాహార వారోత్సవాలు జరుపుకుంటున్నాము. ప్రజల్లో పౌష్టికాహారంపై అవగాహన తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రదర్శనలు ఏర్పాటు చేస్తారు. యూనిసెఫ్ 2022 నివేదికను విడుదల చేసింది.ఈ నివేదిక భయానక నిజాలను బయటపెట్టింది.పౌష్టికాహార లోపంతో ఆరు నుంచి 36 నెలల్లోపు పిల్లలు 47శాతం మంది ఉండగా,ఆరు నుంచి ఎనిమిది నెలల్లోపు 52శాతం మంది పిల్లలు చనిపోతున్నారని వెల్లడించింది. 34 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 33.23 లక్షల మంది పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారని పోషక ట్రాక్‌యాప్‌లో పొందుపరచిన సమాచారం.అంతేకాకుండా గర్భస్థ శిశువుతోపాటు తల్లుల మరణాలు కూడా ఎక్కువగా ఉన్నాయి. మూడు పూటలు పిల్లలకు సరిపడ తిండిలేక న్యూమోనియాతో బాధపడుతూ 28.9 శాతం పిల్లలు ప్రతియేటా చనిపోతున్నారు. గర్భిణీ స్త్రీలు పౌష్టికాహార లోపంతో శరీరంలో కాల్షియం, ఐరన్ లోపం వల్ల ప్రసవం కాకుండానే 32శాతం మంది చనిపోతున్నారు.ఇలాంటి పరిస్థితుల్లో నిరుపేదలు పిట్టల్లా రాలిపోతున్నారు. అయినప్పటికీ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు పేదలను పూర్తిస్థాయిలో ఆదుకోవడం లేదని తెలుస్తోంది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహాయంతో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా మన రాష్ట్రంలో రూపాయికే కిలో బియ్యం పంపిణీ చేస్తున్నామని, దీనివల్ల ఆకలి చావులను నివారించవచ్చునని ప్రభుత్వంచెబుతున్నది. కానీ రూపాయి కిలోబియ్యం పంపిణీ చేసినప్పటికీ వాటికితోడు నిత్యావసర వస్తువులు అందుబాటులో లేవు. పైగా రాష్ట్రవ్యాప్తంగా 49 శాతం మంది కుటుంబాలకు మూడుపూటల తిండి దొరకడం లేదని సమాచారం. ఒకవేళ దొరికినా అన్నం కారంపొడి వేసుకొని తింటున్నారని పలు అధ్యయన నివేదికల్లో బయటపడింది.దీంతో ఆయా కుటుంబాలు పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నట్లు తెలిసింది. అంగన్‌వాడీ కేంద్రాల్లో కూడా పిల్లలకు సరైన పోషక విలువలున్న ఆహారం అందించడం లేదని తేలింది. చాలావరకూ అంగన్‌వాడీ కేంద్రాలు పెద్దగా నడవడం లేదని, ఈ కేంద్రాలకు సరఫరా చేసే ఆహారంలో నాణ్యత లేదని పలువురు ఆరోపించారు. ఐసిడిఎస్ ప్రాజెక్టులో మితిమీరిన అవినీతి ఉండడం వల్ల గర్భిణీలు, పిల్లలకు పౌష్టికాహారం అందక మృత్యువాతపడుతున్నారని తెలిసింది. ఇదిలా ఉండగా ఆకలిచావులు, వలసల నివారణకు యూపిఏ ప్రభుత్వం జాతీయ గ్రామీణ



ఉపాధి హామీ పథకాన్ని 2005 సంవత్సరంలో ప్రవేశపెట్టింది.ఈ పథకం వల్ల గ్రామీణ ప్రాంత కూలీల వలసల నివారణ జరిగినప్పటికీ 100 రోజుల పనులతో పేదరిక నిర్మూలనను రూపుమాపడం కష్టమని తెలుస్తుంది. 100రోజులు పని కల్పించినప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో మిగతా 100 రోజులు ఖాళీగా ఉండే పరిస్థితులున్నాయి.వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు పండకపోవడంతో గ్రామీణ కూలీలకు పనులు దొరకడం లేదు. దీంతో మరింత పేదరికంలోకి వెళ్లుతున్నట్లు పలు అధ్యయన సంస్థలు వెల్లడించాయి. దీన్నిబట్టి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న సంక్షేమ పథకాలు పేదరిక నిర్మూలనకు పెద్దగా ఉపయోగకరంగా లేవని అర్థమవుతుంది. దీంతో ప్రభుత్వాలు పేదరిక నిర్మూలనకు మెరుగైన ఉపాధి అవకాశాలతోపాటు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా నాణ్యమైన నిత్యావసర వస్తువులను సరఫరా చేయాలని పలువురు నిపుణులు చెబుతున్నారు.దేశం అభివృద్ధి చెందాలంటే ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనేది అక్షరసత్యం. ఆరోగ్యవంతమైన ప్రజలు ఉన్నప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం. రాష్ట్రం, దేశం బాగుంటుంది. అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారమే ప్రధానపాత్ర పోషిస్తోంది.పోషకాహారం, ఆహారం ఈ రెండూ కవల పిల్లల వంటివి. శరీరం విధులు నిర్వహించేందుకు కావాల్సిన శక్తిని అందిస్తూ ఎదుగుదలకు, ఆరోగ్యంగా ఉండటానికి, రోగాలతో పోరాడటానికి అవసరమైన శక్తిని అందించేదే నిజమైన పోషకాహారం. ఎదిగే వయసులో తగినంత పోషకాహారం లభించకపోతే ఆ ప్రభావం జీవితాంతం ఉంటుంది. పిల్లల్లో శరీర పెరుగుదల చాలా ఎక్కువగా ఉంటుంది. కనుక వారి ఆహారం పట్ల శ్రద్ధ పెట్టాలి. పోషకాహార లోపం గల పిల్లలకు రెట్టింపు ఆహారం ఇవ్వాలి. బడికి వెళ్లే వయసుకంటే ముందున్న దశలోనే పిల్లలు ఎక్కువగా పోషకాహార లోపం, అనారోగ్యానికి గురయ్యే అవకాశాలుంటాయి. వీరిలో పోషకాహారలేమి, అంటువ్యాధులను ఆకర్షిస్తాయి. బియ్యం, గోధుమలు, జొన్నలు, రాగులు, నూనె మొదలగునవి శక్తినిచ్చే ఆహార పదార్థాలైతే, పప్పుధాన్యాలు, సోయాచిక్కుడు, పాలు,మాంసం, గుడ్లు, మొదలగునవి పెరుగుదలకు తోడ్పడే ఆహారపదార్థాలు. ఆకుకూరలు, పండ్లు మొదలగునవి శరీర రక్షణకుతోడ్పడే ఆహార పదార్థాలు.కానీదేశంలో 80శాతం మంది ప్రజలు పోషకాహార లోపంతోబాధపడుతున్నారు. దీనికి కారణాలు అనేకం. ఈ సమస్య తీవ్రతను గుర్తించి భారత ప్రభుత్వం సెప్టెంబరు 1 నుండి 7వరకు పోషకాహార వారోత్సవాలు నిర్వహిస్తోంది. 'మనం తీసుకునే ఆహారమే మన ఆరోగ్యానికి పునాది' వాటిలో ప్రోటీన్స్, కార్బోహైడ్రేట్స్,విటమిన్స్, మినరల్స్ వంటి పోషకాలన్నీ ఉండాలి. మనిషి మానసికంగా శారీరకంగా ఎదిగేందుకు ఎంతోఉపకరిస్తాయి. ఈ రకమైన సమతులఆహారాన్ని తీసుకోలేనిస్థితే పోషకాహార లోపానికి దారితీస్తుంది. పోషకాహార లోపం కేవలం ఆరోగ్యపరమైన సమస్య మాత్రమే కాదు. వ్యక్తి, కుటుంబం, సమాజంపైనా ఇది విస్తృత దుష్ప్రభావాన్ని చూపుతుందని ప్రపంచ ఆరోగ్యసంస్థ పేర్కొంది. ఈ లోపాలు అధికోత్పత్తిని దెబ్బతీసి పేదరికాన్ని పెంచుతుంది. అందుకే ప్రజల్లో పోషకాహారంపై అవగాహన కల్పించేందుకు ఐసిడిఎస్, ఆరోగ్యశాఖలు కీలకంగా కృషి చేస్తున్నాయి. దాదాపు రెండున్నర దశాబ్దాల కాలంలో సరైన పోషకాహారం కరవై రక్తహీనత వల్లఎన్నో అనర్థాలు దాపురించాయని ఇదివరకే కేంద్ర ఆరోగ్య పరిశోధన నివేదిక వెల్లడించింది. తెలుగురాష్ట్రాల్లో గర్భిణీలకు, బాలింతలకు అందించే ఆహార లోపభూయిష్టంగా ఉందనీ, అంగన్‌వాడీ కేంద్రాలకు నాసిరకం గుడ్లు, బియ్యం, సరఫరా అవుతున్నాయని ఆరోపణలున్నాయి. నేటిబాలలే రేపటి పౌరులు. అటువంటి పౌరులు ఉత్పాదక శక్తి కలిగి వుంటే వారిని మించిన పెట్టుబడి మరొకటి లేదు. శాస్త్రీయ ఆహార అలవాట్లు, పౌష్టికాహారం, పరిశుభ్రత, ఆరోగ్యం, ఆహారం పై శ్రద్ధ వహించాలి. ప్రజలను ప్రసార మాధ్యమాల ద్వారా చైతన్యవంతులను చేయాలి. ●

# ప్రజావాక్కు



## మౌలిక వసతులు కల్పించాలి

జగనన్న కాలనీల్లో పక్కా గృహనిర్మాణం వేగం పుంజుకోవడం లేదు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో తొలి విడతలో 68,948 ఇళ్లను మంజూరు చేయగా వీటిల్లో 6894 మంది వివరాలు ఆన్‌లైన్‌లో ఇంకా నమోదు కాలేదు. 600ఇళ్లను ఇంకా మంజూరు చేయలేదు. గుంటూరు నగరంలోని60వేలమంది లబ్ధిదారులకు పేరేచర్ల,కొర్నెపాడు, లాం, దామరపల్లిలో లేఅవుట్‌లు వేసినా ఆశించిన పురోగతి లేదు. ఇసుక ఉచితంగా,సిమెంటు,ఇనుము ఇతర మెటీరియల్ తక్కువధరకు సరఫరాచేస్తామని అధికారులు ప్రకటించినా మెటీరియల్ సకాలంలో అందడం లేదు. కొన్ని కాలనీల్లో ఇప్పటికీ మౌలికసదుపాయాలు కల్పించలేదు.తెనాలి నియోజవర్గంలోని వివిధ కాలనీల్లో ఇళ్ల నిర్మాణం చాలా మందగమనంగా సాగుతోంది. మౌలిక సదుపాయాలు కల్పించేలోగా వర్షాలు రావడం, నీరు నిల్వ ఉండిపోవడం, పనులు ముందుకు సాగకలబ్ధిదారులు కూడా కాలనీల్లో ఇళ్ల నిర్మాణానికి ఆసక్తి కనబర్చడం లేదు. ముందు నీరు సౌకర్యాలు కల్పించండి.

-ఎం.కనకదుర్గ,తెనాలి,గుంటూరుజిల్లా

## దర్యాప్తు సంస్థలపనితీరు మెరుగుపడాలి!

రాష్ట్రంలో అవినీతి కేసుల దర్యాప్తు నత్తనడకన సాగటంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేయడం ఇది తొలిసారి కాదు. కేంద్ర దర్యాప్తు సంస్థ పనితీరు కూడా పేలవంగా ఉంది. సిబ్బంది కొరత,ఆధునికసాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చినా వినియోగించుకునే పరిస్థితి లేదు. సిసి కెమెరాలు అమర్చరు, అమర్చినా అవి పని చేయవు. పాలకులే అవినీతిపరులై చట్టాలలో లొసుగులను ఆసరాగా చేసుకొని వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారు. ఇది ఒక విష వలయం. న్యాయమూర్తులు ఈ కోణంలో పరిశీలించి తగు ఆదేశాలు ఇవ్వాలి. ముఖ్యంగా ఆర్థిక నేరగాళ్లకు సత్వరం శిక్షలు పడేలా వ్యవస్థను బలోపేతం చేయాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## వైఖరి మారాలి

ఇంజినీరింగ్, వైద్యవిద్యలను మాతృభాషలలోనే బోధిస్తామంటున్న ప్రభుత్వాలు, ప్రాథమికస్థాయి బడుల్లో మాతృభాష లో బోధనకు మాత్రం చొరవ తీసుకోకపోవడం విడ్డూరంగా ఉంది. ప్రభుత్వాల వైఖరి మారాలి. కేవలం మాటలకే పరిమితం కాకుండా చేతల్లో చూపాలి. అంటే ప్రభుత్వ పాలన అంతా మాతృభాషలోనే జరిగితేనే ఇంజినీరింగ్, వైద్యవిద్యలు కూడా మాతృభాషలో బోధన జరుగుతుంది.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

## సిపిఎస్ వెంటనే రద్దు చేయాలి

అధికారం చేపట్టిన వారం రోజుల్లోనే సిపిఎస్ రద్దు చేస్తానన్న ముఖ్యమంత్రి నూటడెబ్బై వారాలు గడిచినా అమలు చేయకపోవడంతో సెప్టెంబరు మొదటి తేదీన మిలియన్ మార్చ్‌తో ఆందోళనకు దిగిన ఉద్యోగులకు నోటీసులు, బైండోవర్ కేసులు, అక్రమఅరెస్టులతో వేధింపులకు గురిచేయడంసరికాదు. ఇలాంటి చర్యలతో ఉద్యోగులు మనోభావాలు దెబ్బతిని మానసిక ఆందోళనకు గురై సక్రమంగా విధులు నిర్వర్తించలేరు. ఫలితంగా ప్రజాసమస్యలపై దృష్టి సారించకపోవడంతో కక్షిదారులు దస్త్రాలు పేరుకుపోయి అసమానతలు తలెత్తే ప్రమాదం ఉంది. అసలే సిబ్బంది కొరత ఉన్నా అదనపు సమయం పనిచేసి ప్రభుత్వం చేపడుతున్న కొంగొత్త పథకాలనూ ప్రజలకు చేరువ చేస్తున్న పనితీరు మరువరాదు. కావున ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకుని సిపిఎస్ రద్దు చేయాలి.

-యర్రమోతుధర్మరాజు, ధవళేశ్వరం

## తండ్రికి తగని తనయుడు

జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి పదవికోసం తండ్రి వై.ఎస్సార్ సేవ చేసిన పార్టీకి ద్రోహం చేశారు. వేరు కుంపటి పెట్టుకుని ఓదార్పు యాత్ర చేశారు. కాంగ్రెస్ పార్టీ తనకి అన్యాయం చేసిందని ప్రజల వద్దఏడ్చుకున్నారు. వారు సానుభూతి పొంది ముఖ్యమంత్రి కాగలిగారు. పదవి కోసం అధికారం కోసం తాను ఎంతకైనా తెగిస్తానని నిరూపించుకున్నారు. కొడుకు జగన్‌కి విరుద్ధమైన మనస్తత్వం కలవారు వె.ఎస్సార్. ఆయన తన రాజకీయ జీవితంలో ఏనాడు పదవుల కోసం పాకులాడలేదు. పదవులు ఇచ్చినా ఇవ్వకపోయినా కడవరకు కాంగ్రెస్ పార్టీతోనే ఉన్నారు. నమ్మకానికి, సేవాగుణానికి నిలువెత్తు నిదర్శనం వైఎస్సార్.

-మిథునం, హైదరాబాద్

## పెంచుడేనా! తగ్గింపు లేదా?

దేశంలో నిత్యావసర వస్తువుల సరుకుల ధరలు పెంచుడే గాని తగ్గింపు లేదు.సిలిండర్, పెట్రోల్, డీజిల్, బంగారు, వజ్రాలు, వెండి, కూరగాయలు, వస్తువులు, ఆహార పదార్థాలపై జిఎస్టీ, వస్త్రాలు,వాహనాల ఛార్జీలు, విద్యుత్ ఛార్జీలు, బ్యాంక్ రుణాల వడ్డీ రేట్లు ఒకటేమిటి అన్నీ పెరిగి సామాన్యుడు, మధ్యతరగతి ప్రజలు అవస్థలు పడుతున్నారు. పెరుగుతున్న ధరలతో సామాన్యులు విలవిల్లాడుతున్నారు. ఒకపూట భోజనం కూడా చేయలేకపోతున్నారు. కావున ప్రభుత్వంధరల నియం త్రణ మార్గం వెతకాలి. సామాన్యులకు ఊరట కల్పించాలి.

-డి.చాంద్‌బాషా, కర్నూలు

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com



# జాతీయ స్థాయిలో 'ఏఎన్‌యు'కు 16వ ర్యాంకు



- ఈ ఏడాది రీసెర్చ్ సర్వేలో ద వీక్ హన్స సంస్థ వెల్లడి
- ఏఎన్‌యు కీర్తి నలుదిశలా వ్యాప్తి : వీసి ఆచార్య రాజశేఖర్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబరు1,ప్రభాతవార్త: దినదినాభివృద్ధి చెందుతున్న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి మరొక ఉత్తమ ర్యాంకు వచ్చింది. ప్రముఖ రీసెర్చ్ సర్వే సంస్థ ప్రతీ ఏడాది ప్రకటించే 'ద వీక్ హన్స' -2022కు గాను ఇండియా బెస్ట్ యూనివర్సిటీస్‌పై సర్వే నిర్వహించారు. బోధన, పరిశోధన, మౌలిక సదుపాయాల కల్పన, పరిశ్రమ ఎక్స్‌పోజర్, ఎక్స్‌ట్రా కరికులమ్ యాక్టివిటీస్, ప్రాంగణ ఎంపికలు వంటి కేటగిరిలను ప్రామాణికంగా తీసుకుని ఈ సర్వే నిర్వహించారు. ఇందులో జాతీయ ఉత్తమ విశ్వవిద్యాలయాల కేటగిరిలో 81 విశ్వవిద్యాలయాలు పాల్గొనగా 16వ ర్యాంకు కైవసం చేసుకుంది. వాటితోపాటు సౌత్‌జోన్ మల్టీడిసిప్లినరీ యూనివర్సిటీస్ కేటగిరిలో 7వ ర్యాంకును, ఏపిలో 8వ ర్యాంకును సొంతం చేసుకుంది. ఓవరాల్ కేటగిరిలో రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంకును పొందింది. ఈ సందర్భంగా వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయ కీర్తి రోజురోజుకు పెరుగుతుందని ఇది అభివృద్ధికి సంకేతమన్నారు. వర్సిటీకి ర్యాంకులు రావడానికి కృషి చేసిన, చేస్తున్న ప్రతీ ఒక్క అధ్యాపకున్ని అభినందించారు. సమిష్టికృషితో వర్సిటీ అభివృద్ధిని ఇనుమడింపచేస్తున్న వర్సిటీ కుటుంబానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంలో రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ డాక్టర్ బండి కరుణ ర్యాంకుల పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్, డీన్స్, కోఆర్డినేటర్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 'పేదలకు ఉపాధి కల్పనే లక్ష్యం'



తుళ్లూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్తః పేదలకు ఉపాధి కల్పనే భాష్యం ట్రస్టు లక్ష్యమని నూతలపాటి రామారావు అన్నారు. గురువారం తుళ్లూరు మండలం పెదపరిమి గ్రామంలో భాష్యం ట్రస్టు ఛైర్మన్ భాష్యం ప్రవీణ్ సహకారంతో పేదలకు తోపుడు బండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పుట్టి రామచంద్రరావు మాట్లాడుతూ 20 తోపుడు బండ్లను ఉపాధి నిమిత్తం భాష్యం ఫౌండేషన్ తరుపున అందజేశామన్నారు. విద్య, వైద్య, ఉపాధి కల్పనలో పేదలకు అండగా భాష్యం ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. భాష్యం పెద్ద శ్రీధర్, చిన శ్రీధర్, నూతలపాటి చంద్రం, పోతుకుంట్ల నరసయ్య, అత్తిపట్ల విజయ్, భాష్యం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మద్దుకూరి ఫౌండేషన్ శ్రమదానం



తుళ్లూరు సెప్టెంబర్ 1, ప్రభాతవార్తః మద్దుకూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ఏపీ హైకోర్టు సమీపంలో శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ఆగస్టు 28 నుంచి అమరావతి ప్రాంతంలో మద్దుకూరి ఫౌండేషన్ శ్రమదానం కార్యక్రమాలు నిర్వహిస్తుంది. సెప్టెంబరు1న శ్రమదానం ముగింపు కార్యక్రమం నిర్వహించి పలువురు రైతులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా మద్దుకూరి ఫౌండేషన్ ఛైర్మన్ అశోక్ మాట్లాడుతూ రహదారులకు ఇరువైపులా కంచె మొక్కలను తొలగించేందుకు మద్దుకూరి ఫౌండేషన్ తన వంతు ప్రయత్నం చేస్తుందన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వం, ప్రజల సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని స్పష్టం చేశారు.

## మాతృమరణాలు నివారణకు చర్యలు

గుంటూరు మెడికల్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త ప్రతినిధి: జిల్లాలో మాతృమరణాలు సంభవించకుండా మహిళలు గర్భిణీలుగా ఉన్నప్పటి నుంచే ప్రాథమిక వైద్యశాలలో మెరుగైన వైద్యసేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి వైద్యాధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లాస్థాయి మాతృమరణాలపై సమీక్ష సమావేశం జిల్లాకలెక్టర్ అధ్యక్షతన జరిగింది.. సమావేశంలో తొలుత జిల్లాలో పెదవడ్లపూడి, మున్నంగి ప్రాథమిక వైద్యశాలల పరిధిలో సంభవించిన మాతృమరణాల నివేదికను సంబంధించి వైద్యాధికారులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ, మాతృమరణాలకు కారణమవుతున్న అంశాలపై దృష్టిపెట్టి భవిష్యత్‌లో ఇటువంటి కేసులు వస్తే తీసుకోవాల్సిన చర్యలపై వైద్యులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ఇటువంటి కేసులు పునరావృతం కాకుండా గతంలో సంభవించిన మరణాలను విశ్లేశించి డాక్యుమెంటేషన్ చేయాలన్నారు.. సమావేశంలో జిల్లా వైద్యశాఖ అధికారిణి డాక్టర్ సుమయా ఖాన్, డిసిహెచ్ఎస్ డాక్టర్ రత్నకర్, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి, డిసిఎం డాక్టర్ రత్న మన్మోహన్, డిప్యూటీ డిఎంహెచ్ఓ అన్నపూర్ణ, పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్లు, గైనకాలజిస్టు వైద్యులు పాల్గొన్నారు.



## యార్డుకు 27వేలకు పైగా మిర్చిబస్తాల రాక

గుంటూరు, సెప్టెంబర్ 1,ప్రభాతవార్త : గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 27,238బస్తాల మిర్చి గురువారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి.వీటిలో 25,934 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.ఇంకా 3,653 బస్తాల మిర్చి నిల్వఉంది.కామన్ వెరైటీ 334 రకం రూ.8,500నుంచి 25,000వరకు,ఐదవ నంబర్ రకం రూ.17,500నుంచి 24,500 వరకు, 273 నంబర్ రకం రూ.14,000 నుంచి రూ.25,000 వరకు, 341 నంబర్ రకం రూ.11,000 నుంచి 25,500 వరకు, తేజ రకం రూ.8,500నుంచి రూ.22,500వరకు, బాడిగి రూ.12,000 నుంచి 27,200వరకు,తాలురకం రూ.8,500 నుంచి రూ.12,500 వరకు ధరపలికింది.

## ఆర్కిటెక్చర్ కళాశాల భవనానికి భూమిపూజ

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబరు1,ప్రభాతవార్త: వర్సిటీలో నూతనంగా ఆర్కిటెక్చర్ కళాశాల నిర్మాణానికి వీసి ఆచార్య పి.రాజశేఖర్ గురువారం భూమిపూజ చేశారు. సుమారు రూ.8కోట్లతో నిర్మించనున్న ఈ భవనాన్ని జి ప్లస్1గా నిర్మించనున్నారు. అకడమిక్ అండ్ అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్‌గా దీనిని నిర్మిస్తున్నారు. ఇంజనీరింగ్ కళాశాల క్రీడా ప్రాంగణం కూడలి వద్ద ఉన్న ప్రాంతంలో ఈ నిర్మాణం జరుగనుంది. ఏడాదిలోగా ఈ నిర్మాణం పూర్తిచేసి అందుబాటులోకి తీసుకువచ్చేందుకు అధికారులు ప్రణాళికలు వేశారు. ఏపి పోలీస్ హౌసింగ్ సంస్థ ఈ భవనాన్ని నిర్మించనుంది. ఈ భూమిపూజ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ డాక్టర్ బండి కరుణ, ఓఎస్‌డి డాక్టర్ సునీత, ప్రిన్సిపాల్స్ సిద్దయ్య, శ్రీనివాసరెడ్డి, ప్రమీళారాణి, గంగాధర్, సిఇడి డైరెక్టర్ డాక్టర్ నాగరాజు, బాలికల వసతిగృహాల ఛీఫ్ వార్డెన్ డాక్టర్ సంధ్యాకోల్, ఇంజనీర్ కుమార్‌రాజా, సిఇ నర్సారెడ్డి, ఏసిఇ రెడ్డి ప్రకాశరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.



# గుంటూరు వార్త



## కలెక్టర్‌కు మర్యాదపూర్వకంగా కలిసిన ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్



గుంటూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త ప్రతినిధి: గుంటూరుజిల్లాకు నూతన అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ)గా నియమితులైన 2021 బ్యాచ్‌కు చెందిన ప్రొబేషనర్ ఐఎస్ శివనారాయణ శర్మ గురువారం ఉదయం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధి సిఎం జగన్‌కే సాధ్యం

## -మంత్రి 'ధర్మాన'



రేపల్లె, సెప్టెంబర్ 1,ప్రభాతవార్త: రాష్ట్రాభివృద్ధి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమని రెవెన్యూశాఖామంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. గురువారం పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న రెవెన్యూ డివిజనల్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రూ.కోటి నిధులతో నిర్మించనున్న ఇండోర్ స్టేడియంలో దేవదాయశాఖామంత్రి కొట్టు సత్యనారాయణ భూమిపూజ చేశారు. అనంతరం పండ్ల మార్కెట్ వద్ద రూ.రెండు కోట్లతో నిర్మించనున్న రైతు భరోసా కేంద్రానికి, సాంఘిక సంక్షేమశాఖామంత్రి మేరుగ నాగార్జున భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రెవెన్యూశాఖామంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుంటే ప్రతిపక్ష నాయకులు వక్రీకరించి మాట్లాడడం సరికాదన్నారు. విద్యాభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా విద్యార్థులకు విద్యను బోధిస్తున్నారన్నారు. పేదవాడు అనారోగ్యంతో మృతి చెందకూడదని కార్పోరేట్ వైద్యం అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికే దక్కుతుందన్నారు. పరిపాలనను వికేంద్రీకరణ చేస్తూ గ్రామ, వార్డు సచివాలయాలను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారాన్నరు. రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు,ఎరువులు అందించడం జరుగుతుందన్నారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజలకు ప్రభుత్వ పథకాలను అందించడం జరుగుతుందన్నారు. కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి వారికి ప్రభుత్వ పథకాలను అందించడం జరుగుతుందన్నారు. ఇది అభివృద్ధి కాదా? అని ప్రశ్నించారు. రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావు మాట్లాడుతూ బాపట్ల జిల్లా ఏర్పాటు అయ్యాక బాపట్ల, చీరాల రెవెన్యూ డివిజన్లను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఇవ్వడం అభినందనీయమన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం సీఎం జగన్మోహనరెడ్డి కోట్లాది రూపాయలను మంజూరు చేశారన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, మాజీ ఎమ్మెల్యే దేవినేని మల్లికార్జునరావు, చీరాల, బాపట్ల ఆర్డీవోలు, వైసీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భవన నిర్మాణాలకై ప్రత్యేక శ్రద్ధ

### పెండింగ్‌లో ఉన్న సిమెంట్ కంపెనీల బిల్లులను ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలి

- సమీక్షా సమావేశంలో పంచాతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ శశిధర్ సూచన

గుంటూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త ప్రతినిధి: ప్రభుత్వం ప్రాధాన్యత భవనాల నిర్మాణాలు నిర్దేశిత సమయంలో పూర్తయ్యేలా ప్రత్యేక శ్రద్ధతో చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి శాఖ కమిషనర్ కోన శశిధర్ జిల్లా కలెక్టర్లకు సూచించారు.. గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యాలయం నుంచి జగనన్న స్వచ్ఛ సంకల్పం, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణం, జల జీవన్ మిషన్ తదితర అంశాలపై కమిషనర్ శశిధర్ జిల్లా కలెక్టర్లతో వీడియె కాన్ఫరెన్స ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా శశిధర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సిమెంట్ కంపెనీల బిల్లులను వెంటనే ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలన్నారు.. గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న సిమెంట్ కంపెనీల బిల్లులు సోమవారం నాటికి అన్‌లైన్‌లో కచ్చితంగా అప్లోడ్ చేయాలన్నారు. ప్రతి వారం నిర్దేశించిన విధంగా భవనాల నిర్మాణ స్టేజ్ అప్ డేషన్ లక్ష్యాలను అధిగమించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టరేట్‌లోని విసి హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్‌రెడ్డి, తెనాలి సబ్ కలెక్టరన నిధి మీనా, అసిస్టెంట్ కలెక్టరన (అండర్ ట్రైనీ) శివ నారాయణ శర్మ, డిఆర్వో కె. చంద్రశేఖరరావు, డిపిఒ కేశవరెడ్డి, పంచాయతీరాజన ఇంజనీరింగ్ ఎస్ఇ బ్రహ్మయ్య, డ్వామా పీడీ యుగంధర్ కుమార్ పాల్గొన్నారు.



## జనసైనికులపై దుష్ప్రచారం నమ్మొద్దు'



గుంటూరు అర్బన్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త : సిటీలోని ఓ షాపింగ్ మాల్‌పై జనసైనికులు దాడిచేసి సరుకులు లూటీ చేశారని సోషల్ మీడియాలో కొందరు గిట్టనివాళ్ళు చేస్తున్న దుష్ప్రచారాల్ని ప్రజలు నమ్మవద్దని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి వడ్రాణమ్ మార్కండేయబాబు పేర్కొన్నారు.గురువారం స్థానిక కొత్తపేటలోని షాపింగ్‌మాల్‌ను జనసేన నేతలు సందర్శించి ఆ సంస్థ యాజమాన్యంతో మాట్లాడారు.డిమార్ట్ యాజమాన్యం తమ సంస్థపై ఎవురు ఎటువంటి దాడులు,లూటీ చేయలేదని అది కేవలం అసత్య ప్రచారమని వారు పేర్కొన్నారు.పవన్ కల్యాణ్ అభిమానులు బెనిఫిట్ షో చూసి ఆనందంతో కేరింతలు కొట్టిన సందర్భమే తప్ప తమ సంస్థకు ఎటువంటి నష్టం కలిగించలేదని యాజమాన్యం స్పష్టంచేశారు.పార్టీ నగర అధ్యక్షుడు నేరెళ్ళ సురేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకటరత్తయ్య,నగర జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు చింతా రేణుకారాజు, నగర ప్రధాన కార్యదర్శి యడ్ల మల్లేశ్వరరావు,కారుమంచి కోటేశ్వరరావు, వినయ్,తదితరులు పాల్గొన్నారు.

## 'క్యాన్సర్‌పై మహిళలు అవగాహన పెంచుకోవాలి'

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబర్ 1,ప్రభాతవార్త: ప్రస్తుత తరుణంలో క్యాన్సర్‌పై ప్రతీ మహిళా అవగాహన పెంచుకోవాలని ప్రముఖ గైనకాలజిస్ట్, శారదా ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ శారద సూచించారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విభాగం డైరెక్టర్ డాక్టర్ కె.వి.శాంతిశ్రీ అధ్యక్షత వహించారు. ముఖ్యవక్తగా పాల్గొన్న శారద మాట్లాడుతూ సర్వైకల్ క్యాన్సర్ వలన ప్రతీ 8నిమిషాలకు ఒక మహిళ మరణిస్తుందని సర్వేలు చెప్తున్నాయన్నారు. అలాగే ఆరోగ్య పరంగా తీసుకోవల్సిన జాగ్రత్తలు, కొన్ని సూచనలు చేశారు. శాంతిశ్రీ మాట్లాడుతూ క్యాన్సర్ అనేది ప్రపంచంలో 2వ ప్రాణాంతక వ్యాధి అని పేర్కొన్నారు. 40 సంవత్సరాలు పైబడిన వారు ఆరోగ్యపరంగా పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బయోకెమిస్ట్రీ కోఆర్డినేటర్ డాక్టర్ జె. రాజేశ్వరి ఆహారపు అలవాట్లను వివరించారు. విబాగం సిబ్బంది షరీఫ్, బ్రహ్మారెడ్డి, బయోకెమిస్ట్రీ, ఫుడ్ అండ్ న్యూట్రీషనల్ సైన్స్, బయోటెక్నాలజీ, నానో బయోటెక్నాలజీ విభాగం విద్యార్థులు పాల్గొన్నారు.



## గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

గుంటూరు రూరల్, సెప్టెంబరు 1, ప్రభాతవార్తః క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని గుంటూరు నగర మేయర్ కావటి శివనాగమనోహర్‌నాయుడు కోరారు.



నగర శివారు నల్లపాడు లయోలా పాఠశాల్లో గురువారం ఆంధ్రా, తెలంగాణ రీజియన్ ఐసీఎస్ఈ, ఐఎస్‌సీ పాఠశాలల బాలుర వాలీబాల్ పోటీలు ప్రారంభ మైనాయి. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. మేయర్ మాట్లాడుతూ లయోలా పాఠశాలలు విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో ముందంజలో ఉన్నాయన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యను అందిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం పావురాళ్లను, బెలూన్లను గాల్లోకి వదిలి క్రీడాపోటీలను ప్రారంభించారు. అలాగే విద్యార్థులను పరిచయం చేసుకున్నారు. ప్రిన్సిపాల్ ఫాదర్ సురేష్ మాట్లాడుతూ పోటీల్లో పాల్గొనడానికి వచ్చిన విద్యార్థులకు అన్నిరకాల సౌకర్యాలను ఏర్పాటుచేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్ పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ అమలావతి, కరస్పాండెంట్ ఫాదర్ ఆంటోని, ఫాదర్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా,సాంస్కృతిక నైపుణ్యాలు వెలికితీయాలి



గుంటూరు విద్య, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త : ఫార్మసీ విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగి ఉన్న క్రీడా,సాంస్కృతిక నైపుణ్యాలు వెలికితీయ డానికి చిప్సోరి వంటి కార్యక్రమాలు దోహదపడతాయని ఇండియన్ ఫార్మాస్యూటికల్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ టివి నారాయణ ఉద్ఘాటించారు. చౌడవరంలోని చేబ్రోలు హనుమయ్య ఫార్మాస్యూటికల్ సైన్సెస్‌లో నిర్వహించిన క్రీడా,సాంస్కృతిక ఉత్సవాలు ముగింపు సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.కార్యక్రమానికి కళాశాల అధ్యక్షులు డాక్టర్ సిఎస్ శ్రీనివాస్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ నారాయణ మాట్లాడుతూ ఫార్మసీ విద్యార్థులకు,శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక ఆరోగ్యం ఎంతో ముఖ్యమని చెప్పారు.ప్రిన్సిపాల్ డాక్టర్ సూర్యదేవర విద్యాధర ప్రసంగిస్తూ రెండురోజుల పాటు షటిల్,క్యారమ్స్,టేబుల్‌టెన్నిస్ పోటీలతోపాటు డ్యాన్స్,మ్యూజిక్,పాటల పోటీలు నిర్వహించినట్లు తెలిపారు.పోటీలకు రాష్ట్రంలోని వివిధ ఫార్మసీ కళాశాలలనుంచ 600మందికి పైగా విద్యారులు హజరై క్రీడా,సాంస్కృతిక ఉత్సవాల్లో పాల్గొనాన్నరు.పోటీల్లో విజయవాడ సిద్ధార్థ ఫార్మసీ కళాశాల ఓవరాల్‌గా మొదటి స్థానం,రాజమండ్రి వికాస్ ఫార్మసీ కళాశాల విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు.

ప్రభాత వార్త

స్టాఫ్ రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పల్నాడు, గుంటూరు జిల్లాల్లో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తి గలవారికి స్టాఫ్‌రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

స్టాఫ్ రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు

మాచర్ల, మాచర్ల మునిసిపాలిటీ, పిడుగురాళ్ల టౌన్, పిడుగురాళ్ల రూరల్, సత్తెనపల్లి, సత్తెనపల్లి టౌన్, సత్తెనపల్లి రూరల్, పత్తిపాడు, పత్తిపాడు టౌన్, పెదకూరపాడు

దుగ్గిరాల, నిజాంపట్నం, మేడికొండూరు,చేబ్రోలు

ఆసక్తిగల అభ్యర్థులు తమ బయోడేటాతో సంప్రదించగలరు

'వార్త' యూనిట్ కార్యాలయము

NH-5, చిలకలూరిపేట రోడ్, అంకిరెడ్డిపాలెం, గుంటూరు

ఫోన్ : 98481 71767

# సంక్షేమ పథకాలను అందించటమే ప్రభుత్వ లక్ష్యం

**కొల్లూరు, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** గడప గడపకు మన ప్రభుత్వంలో ప్రజల ఆదరణ మెండుగా ఉందని సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. గురువారం కొల్లూరు పంచాయితీలో గడప గడపకు కార్యక్రమంలో మంత్రి ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రజలకు



మహిళలతో మాట్లాడుతున్న మంత్రి మేరుగ నాగార్జున

ప్రభుత్వం అందించే పథకాలు అందుతున్నాయా లేక లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఇండ్ల స్థలాలు వచ్చినవారు త్వరగా ఇళ్ళు నిర్మించుకోవాలని, ఇండ్ల స్థలాలరానివారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. అర్హులైన పథకాలురానివారు అధికారులను కలిసి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలకన్వీనర్ ఎస్ రామకృష్ణ, వైస్ఎంపిపి మురాల రాంబాబు, ఘంటా శివరంగారావు, సనకా వెంకట్రావు, కోగంటి లవకుమార్, జిల్లా నాయకులు కూచిపూడి మోషే, చిలకా ప్రకాష్, ఆళ్ళమూడి మధుబాబు, వైసిపి నాయకులు నరసింహారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభోధన మార్పుకు ప్రభుత్వం కృషి

**కొల్లిపర, సెప్టెంబరు 1 ప్రభాతవార్త:** విద్యాభోధనలో మార్పు తీసుకొచ్చే విధంగా ప్రభుత్వ దృష్టి సారించిదని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని అత్తోట, కొల్లిపర, అన్నవవరం లంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో నాడు-నేడు పేజ్-2 పథకం ద్వారా రూ.78 లక్షలతో నిర్మించనున్న అదనపు తరగతుల భవన నిర్మాణాలకు ఎమ్మెల్యే



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న శివకుమార్

శివకుమార్, జెడ్‌పి చైర్ పర్సన్ హెనీక్రిస్టినా, ఎంపిపి భీమవరపు పద్మావతి, స్థానిక నాయకులతో కలసి శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ దేశచరిత్రలో ఎక్కడా చేయని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి విద్య కోసం కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించినట్లు తెలిపారు. జెడ్‌పిచైర్ పర్సన్ హెనీక్రిస్టినా మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో సరైన వసతులు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేలా విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించటం కోసం ప్రభుత్వం నాడు-నేడు ద్వారా కోట్లాధి కూపాయలు కర్చు చేస్తునట్లు తెలియజేసారు. నాడు-నేడు ద్వారా పాఠశాలలు రూపురేఖలు మారుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు పిల్లి రాధిక, నాగపుణ్యేశ్వరరావు, ఎంపిడిఓ శ్రీనివాసులు, వైసీపీ మండల కన్వినర్ ఆరిగ చంద్రశేఖర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు బొల్లిముంత పోతురాజు, ప్రధానోపాధ్యాయులు గణేష్, శివనాగేశ్వరరావు, నరసింహస్వామి, సొసైటీ అద్యక్షుడు కొఠారు వర ప్రసాద్, నాయకులు అవుతు కృష్ణారెడ్డి, భీమవరపు సంజీవరెడ్డి, బొమ్మారెడ్డి ప్రభాకరరెడ్డి, వివిధ గ్రామాల ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గ్గొన్నారు.

# సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి

**కొల్లిపర, సెప్టెంబరు 1 ప్రభాతవార్త:**

సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరుతూ గురువారం యూటిఎఫ్ నాయకులు మండల కేంద్రం కొల్లిపర తహశీల్ధార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసారు. అనంతరం తహశీల్ధార్ కార్యాలయంలో యూటిఎఫ్ నాయకులు వినతి పత్రం అందజేసారు. కార్యక్రమంలో యూటిఎఫ్ నాయకులు మృత్యంజయరావు, కాలేషావళి, రాము వహాబ్, సత్తార్ సాయి, సూర్యకుమారి, భూపతినాయుడు, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎస్ రద్దు చేయాలి

## -ఉద్యమాలపై నిర్భంధం విడనాడాలి -ఉపాధ్యాయ సంఘాల డిమాండ్

**పొన్నూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** 2004 సెప్టెంబరు ఒకటో తేదీ నుంచి అమలులోకి వచ్చిన సీపీఎస్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని కోరుతూ రాష్ట్రంలో జరుగుతున్న ఆందోళనలను ప్రభుత్వం అణచివేసేందుకు చూడడం దుర్మార్గమని ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు చేస్తున్న ఆందోళనలపై ప్రభుత్వ నిర్భాంధాలకు వ్యతిరేకంగా గురువారం పట్టణంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. యుటిఎఫ్



తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు

కార్యాలయం నుంచి ప్రారంభమైన నిరసన ప్రదర్శన తహశీల్దార్ కార్యాలయం వరకు సాగింది. తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఆనందరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరుతున్నామన్నారు. జగన్మోహనరెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చమని అడగడం తప్పా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం సీపీఎస్ రద్దు చేసి మాట తప్పని, మడమ తిప్పని నాయకుడిగా సచ్ఛీలతను చాటుకోవాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ రద్దు చేయాలని ప్రజాస్వామ్య యుతంగా జరుగుతున్న పోరాటంలో ఉపాధ్యాయులను పాఠశాల్లోనే అరెస్టు చేసి విద్యార్థుల దృష్టిలో నేరస్తులుగా చిత్రీకరిచడం ద్వారా సమాజంలో ఉపాధ్యాయుల గౌరవాన్ని తగ్గించే ప్రయత్నం చేయడాన్ని ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. సీపీఎస్ రద్దు చేసే వరకు తమ ఉద్యమాన్ని కొనసాగిస్తామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డి.సాయికృష్ణ, పొన్నూరుశాఖ అధ్యక్షుడు ఎస్.శ్రీనివాసరావు, పట్టణాధ్యక్షుడు ఎస్.శివప్రసాద్, యన్.హరిప్రసన్న, షేక్ మౌలాలి, వి.సుబ్బారావు, జి.భాస్కరరావు, టి.రాజశేఖర్, జి.యేసోబు తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ ముక్తయర్ బాష పొన్నూరు సందర్శన

**పొన్నూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** ఇటికంపాడు రోడ్డులోని నూర్ మజీద్ సర్వే నెంబరు పొరపాటును తప్పుగా నమోదైందని, ఆ సమస్యను పరిష్కరించాలని కోరుతూ అంజుమన్-ఎ-ఇస్లామియా కమిటి ఛైర్మన్ షేక్ మహమ్మద్(మాము) వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అందుకు స్పందించిన వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ ముక్తయర్ బాషా గురువారం నూర్ మజీద్‌ను సందర్శించి అక్కడి పరిస్థితులను పెద్దలను అడిగి తెలుసుకొన్నారు. మజీద్‌లో పెద్దలో మాట్లాడారు. సర్వే నెంబర్లను పరిశీలించారు. అందుకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. త్వరలో సమస్యకు పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ కమిటి సభ్యులు, నూర్ మజీద్ కమిటి సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

# భక్తిశ్రద్ధలతో వినాయకచవితి వేడుకలు

**పొన్నూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** పట్టణ, మండల పరిధిలో వినాయక చవితి ఉత్సవాలను భక్తులు పెద్ద ఎత్తున ఆనందోత్సాహాలు, భక్తిశ్రద్ధల నడుమ నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గణపతి మండపాలలో గణనాధులను వేంచేపు చేసి సాంప్రదాయ, శాస్త్రోక్తంగా ఉత్సవాలను నిర్వహించారు. గణనాధునికి అత్యంత ప్రీతిపాత్రమైన వడపప్పు, పానకం, ఉండ్రాళ్ళు, గారెలు, కుడుములు తదితర





నైవేద్యాలను సమర్పించి భక్తి ప్రపత్తులు చాటుకొన్నారు. షరాబ్ బజారులో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద అంజుమన్-ఎ-ఇస్లామియా కమిటి ఛైర్మన్ షేక్ మహమ్మద్(మాము) స్వామివారిని దర్శించుకొని ఆశీస్సులు అందుకొన్నారు. తెలగపాలెం చిన రామమందిరం వద్ద ఏర్పాటు చేసిన వినాయక చవితి ఉత్సవాలలో మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ పాల్గొని స్వామివారి ఆశీస్సులు అందుకొన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ పోలుబోయిన ఏడుకొండలు, ఆరె వరప్రసాద్, పఠాన్ అహ్మద్‌ఖాన్, అనిశెట్టి వీరబాబు తదితర నాయకులు పాల్గొన్నారు. సాంబశివనగర్ కాలనీలో న్యాయవాది, మాజీ వార్డు కౌన్సిలర్ సిద్దాబత్తుని శ్రీనివాస చక్రవర్తి తదితరుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక చవితి ఉత్సవాలలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కులు తీర్చుకొన్నారు. గణనాధున్ని కన్నులు మిరుమిట్లు గొలిపే విధంగా అలంకరించారు. వినాయకుణ్ణి దర్శించుకొనేందుకు భక్తులు పోటీ పడ్డారు. ఈ కార్యక్రమంలో శివనాగేశ్వరరావు(చిరంజీవి), భాను, హనుమంతరావు, ఆంజనేయులు తదితరులు నాయకత్వం వహించారు.

# భవిష్యత్ మెకానికల్ రంగానిదే!

**పొన్నూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** రాబోవు కాలంలో ఆటోమేషన్ రంగంలోని మెకానికల్, ఎలక్ట్రికల్ రంగాల విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని టీసీఎస్ గ్లోబల్ ఆర్ఎంజీ హెడ్, వైస్ ప్రసిడెంట్ ఈఎస్ చక్రవర్తి అన్నారు. చేబ్రోలు మండల పరిధిలోని వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్టుమెంట్ ఆఫ్ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఇండస్ట్రీ-ఇనిస్టిట్యూట్ ఇంటరాక్షన్ ఆన్ కొలాబరేషన్ ఆఫ్ మెకానికల్ అండ్ ఎలక్ట్రికల్ టోమేషన్ అనే




అవగాహనా సదస్సులో పాల్గొన్న విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, విజ్ఞాన్స్ అధితులు, విద్యార్థులు తదితరులు

అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీసీఎస్ గ్లోబల్ ఆర్ఎంజీ హెడ్, వైస్ ప్రసిడెంట్ ఈఎస్ చక్రవర్తి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్కిల్ ఇండియా, మేకిన్ ఇండియా పథకాలు సఫలీకృతం కావాలంటే మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజనీర్ల కృషితోనే సాధ్యమవుతుందన్నారు. తయారీ రంగంలో మిగిలిన ప్రపంచ దేశాలు ప్రస్తుతం వెనుకంజలో ఉన్నాయయి, మన దేశం తయారీ రంగంలో అగ్రగామిగా నిలవడానికి ఇదే సరైన సమయమన్నారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన టీసీఎస్ సీనియర్ కన్సల్టంట్ జయంత్ రత్నాకర్ మాట్లాడుతూ ప్రస్తుతం టీసీఎస్ కంపెనీ మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజనీర్ల కోసమే చేపడుతున్న ప్రాజెక్టుల గురించి విద్యార్థులకు తెలియజేశారు. రాబోవు రెండు సంవత్సరాల్లో ఎలక్ట్రికల్ వెహికల్స్ వినియోగం, డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్, రోబోటిక్స్, ప్రొడక్ట్ డిజైన్ అండ్ డెవలప్‌మెంట్, మెడికల్ ఇనుస్ట్రుమెంటేషన్ కీలకంగా మారనున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, విజ్ఞాన్స్ లారా, విజ్ఞాన్స్ నిరుల ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్స్, వర్సిటీలోని ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాల సేకరణను విస్తృత పరుస్తాం

## - సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ వెల్లడి

**పొన్నూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** పాల సేకరణను విస్తృత పరిచేందుకు సంగం డెయిరి పాలకవర్గం నిర్ణయం తీసుకుందని సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ వివరించారు. చేబ్రోలు మండల పరిధి వడ్లమూడి సంగం డెయిరీలో గురువారం డెయిరీ పాలక మండలి సర్వసభ్య సమావేశం జరిగింది. ఛైర్మన్ నరేంద్రకుమార్ మాట్లాడుతూ పాల సేకరణను పెంచేందుకు చిత్తూరు జిల్లాలో రెండు బల్క్ కూలర్లను నెలకొల్పుతున్నట్లు చెప్పారు. అనంతపురం, తూర్పుగోదావరి జిల్లా జగ్గంపేట ప్రాంతంలో పాలసేకరణ చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. పాలసేకరణలో భాగంగా తక్షణమే 50వేల లీటర్ల అదనపు పాలసేకరణకు ప్రణాళికలను రూపొందించినట్లు చెప్పారు. రైతాంగానికి



సంబంధించి డెయిరీకి గత ఏడాదిలో రూ.13.70కోట్ల అధికారిక లాభం చేకూరిందన్నారు. ఇప్పటికే చాలా చోట్ల బోనస్ పంపిణీ ప్రారంభమైందన్నారు. గుంటూరు జిల్లాలో అత్యధికంగా రూ.36కోట్లు బోనస్ పంపినీ చేస్తున్నామని వివరించారు. సుమారు రూ.50కోట్లకు పైగా వివిధ జిల్లాల్లో ధరల వ్యత్యాసం కింద చెల్లించాలని నిర్ణయం తీసుకొన్నామన్నారు. డెయిరీ ప్లాంట్‌లో గతంలో ఉన్న విద్యుత్ సరఫరా వ్యవస్థను ఆధునీకరించి, విద్యుత్ సరఫరా నష్టాలను నివారించేందుకు రూ.6.60కోట్లు అధునాతన పరికరాలతో విద్యుత్ వ్యవస్థలో మార్పులు చేస్తున్నామని తెలియజేశారు. సంగం డెయిరీ కొత్త ఉత్పత్తులను మార్కెట్లోకి తీసుకురావాలని పాలకవర్గం నిర్ణయించిందని చెప్పారు. బేకరీ ఉత్పత్తులను విస్తరించాలని నిర్ణయించినట్లు తెలిపారు. వినాయకచవితి పర్వదినం సందర్భంగా3 ఐదు లక్షల లీటర్ల పాల అమ్మకాలను పూర్తి చేసి రికార్డు నెలకొల్పామన్నారు. పాలకవర్గ సమావేశంలో యండి గోపాలకృష్ణన్, పలువురు పాలకవర్గ సభ్యులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నరేంద్రకు ఘన స్వాగతం

**పొన్నూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** నాలుగు వారాలపాటు అమెరికా పర్యటనను ద్విగ్విజయంగా పూర్తి చేసుకొని సంగం డెయిరీలో అడుగుపెట్టిన ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌కు సంగం డెయిరీ సిబ్బంది, కార్మికులు ఘన స్వాగతం పలికారు. సంగం డెయిరీ అభివృద్ధికి క్రమశిక్షణ అంకిత భావంతో పనిచేస్తున్న 210మంది తాత్కాలిక ఉద్యోగులను ఇటీవల సంస్థ పెరోల్‌లోకి తీసుకొన్న సందర్భంగా నరేంద్రకుమార్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంజనీరింగ్ విభాగంలో-46మంది, ఫైనాన్స్, అడ్మినిస్ట్రేషన్-11, హెచ్ఆర్-6, ఐటీ-1, మెటీరియల్స్-6, మార్కెటింగ్-13, పిఅండ్ ఐ-46, ప్రొడక్షన్-70, క్వాలిటీ ఎస్యూరెన్స్-11మందిని సంస్థ పెరోల్‌లోకి తీసుకున్నారు. సంస్థ ఏర్పాటైన తర్వాత ఇంతమందిని ఒకేసారి పెరోల్‌లోకి తీసుకోవడంప్రపథమని, సంస్థ ఉద్యోగులు అంకితభావంతో పనిచేసి సంస్థ అభివృద్ధికి పాటుపడాలని నరేంద్రకుమార్ ఆకాంక్షించారు.

# లోన్‌యాప్‌ల మాయలో పడొద్దు

## - జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

**బాపట్ల, సెప్టెంబర్1, ప్రభాతవార్త:** చట్టబద్ధత లేని యాప్స్ నుంచి రుణాలు తీసుకుంటే ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తుందని, ప్రజలు కేవలం రిజర్వ్ బ్యాంకు అఫ్ ఇండియా నుంచి గుర్తింపు పొందిన బ్యాంకుల నుంచి మాత్రమే రుణాలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లోన్‌యాప్ ల మాయలో పడోద్దు... వేదింపులకు గురికావద్దన్నారు. సులువుగా రుణాలు ఇస్తున్నారనే కారణంతో వ్యక్తులు, వ్యాపారస్తులు రుణయాప్‌లకు అకర్షితులవుతున్నారన్నా. రుణాలు తీసుకున్న తరువాత అధిక వడ్డి, వివిధ అనుభందమైన చార్జీల పేరితో యాప్ నిర్వాహాకులురుణ గ్రహితల నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్నారన్నారు. ప్రజలు రుణాలు చెల్లించే విషయంలో యాప్ నిర్వాహకులు దారుణంగా వ్యవహరిస్తున్నారని, రుణ గ్రహితల ఫోన్లు నుంచి వారి వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి దానిని దుర్వినియోగం చేయడంజరుగుతోందన్నారు. అదే విధంగా ఫోన్ల నుంచి సేకరించి ఫోటోలను మార్ఫింగ్ చేసి అశ్లీలమైన ఫోటోలు ,వీడియోలను వారి ఫోన్లోని కాంటాక్ట్ నంబర్లకు పంపించి వేదించటం జరుగుతుందన్నారు. నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీల వ్ద మాత్రమే రుణాలు తీసుకోవాన్నారు. ప్రజలు చెప్పుడు మాటలు వినితమ వ్యక్తిగత సమాచారం, బ్యాంకు అధార్ సమాచారాన్ని ఎట్టిపరిస్థితుల్లో ఎవరికి తెలియజేయవద్దన్నారు. ఇటువంటి నకిలియాప్స్ నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా రుణాల యాప్ రుణాల విషయంలోవేదింపులకు గురిచేస్తుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని లేదా హెల్ప్ లైన్ నెంబర్ 1930కు కాల్ చేయ్యాలని లేదా నేషనల్ సైబర్ క్రమై రిపోర్టింగ్ పోర్టల్‌లో పిర్యాదు చేయాలని ఆయన ప్రజలకు తెలియజేసారు.



మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

# బడ్జెట్ పాఠశాలల అభ్యున్నతికి కృషి చేస్తా

**బాపట్లరూరల్, సెప్టెంబర్1, ప్రభాతవార్త:**

నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో ఉన్న బడ్జెట్ పాఠశాలల అభ్యున్నతికి కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ ప్రవేటు స్కూల్ అసోసియేషన్ రాష్ట్ర అద్యక్షులు సుందరరావు తెలిపారు. స్థానిక విజయలక్ష్మి పురంలోని లిటిల్ ఎంజెల్స్ పాఠశాలల్లో గురువారం అప్సా అద్వర్యంలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న సుందరరావు





మాట్లాడుతూ బడ్జెట్ పాఠశాలలు ప్రభుత్వ నియమ నిభందనలకుఅనుగుణంగా పనిచేస్తూ పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వంనుంచి వస్తున్న ఎటువంటి జీవోలకు భయపడకుండా సానుకూలంగా అందరూ కలిసి పరిష్కరించే విధంగాముందుకు వెళ్లాలన్నారు. ప్రతిపాఠశాలలోఉన్న ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి వారికి సర్టిఫికెట్‌లను జారీ చేసే విధంగా కృషి చేస్తామన్నారు. ప్రతి పాఠశాల కూడా తప్పని సరిగా ప్రభుత్వ నిబంధలకు అనుగుణంగా రికార్డులు పక్కాగా ఉంచాలన్నారు. దీనికి సంబందించి ఎవ్వరికి ఏ విదమైన ఇబ్బందులు ఉన్నా త్వరలో ఒక సమావేశాన్నినిర్వహించి రికార్డులు పక్కాగా ఉండే విదంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. బాపట్ల జిల్లాలోఉన్నమూడు డివిజన్లు సమిష్టిగా ఉండి వచ్చే ప్రతిసమస్యను ఎదుర్కోనే విధంగా కృషి చేయాలన్నారు. దీనికి సంబందించిన నాపూర్తి సహాయ సహకారాలు బాపట్ల జిల్లా కమిటికి అందిస్తానన్నారు. జిల్లాలో అప్సా అద్వర్యంలో నిర్వహించే ప్రతి సమావేశానికి పాఠశాల యజమానులు తప్పని సరిగా హాజరు కావాలన్నారు. ఏవరైనాసమావేశానికి రాలేని పక్షంలో అపాఠశాల తరుపున మరోకరిని పంపాలన్నారు. అందరూ ఎకతాటిపై ఉంటే ఎటువంటిసమస్యనైనా పరిష్కరించుకోవచ్చునన్నారు. అనంతరం బాపట్ల జిల్లా కమిటిల్లో నూతనంగా బార్గవి సురేష్, పోతురాజు రెడ్డిలను నియమిస్తూ నియామక పత్రాలను అందించారు. ఈకార్యక్రమంలో ప్రకాశంజిల్లా అధ్యక్షులు హరిబాబు, సెక్రటరీ కరిముల్లా, బాపట్ల జిల్లాఅధ్యక్షులు అదేళ్ళ విజయ్‌కుమార్, సెక్రటరీ రాజు, ట్రెజరర్ అభినవ్, వైస్‌ప్రసిడెంట్ యేమినేని తిరుమలరావు, వివిధ పాఠశాలల డైరెక్టర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

# పేదలను అదుకునెందుకు తమ వంతు సహాయాన్ని అందిస్తాం

**బాపట్లరూరల్, సెప్టెంబర్1, ప్రభాతవార్త:**

పేదలకు అదుకునెందుకు తమ వంతు సహాయ సహకారాలనుఅందిస్తామని పేదరిక నిర్మూలనకై యువత సమైఖ్య సభ్యులు బండ్రెడ్డి గోపి తెలిపారు. క్యాన్సర్ వ్యాదితో బాదపడుతున్న పట్టణానికి చెందిన యెండూరిమీనాక్షి కి పేదరిక నిర్మూలనకై యువత సమాఖ్య అధ్వర్యంలో గురువారం



క్యాన్సర్ వ్యాదిలో బాదపడుతున్న బాధితురాలికి ఆర్ధిక సహాయాన్ని అందిస్తున్న పేదరిక నిర్మూలనకై యువత సమైఖ్య సభ్యులు

ఆర్ధిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా బండ్రెడ్డి గోపి మాట్లాడుతూ యెండూరి మీనాక్షి కాన్సర్‌వ్యాదితో బాదపడుతూ స్థానిక ఏరియా వైద్యశాలలో చికిత్స పోందుతుందన్నారు. ఈ నెపద్యంలో సమైఖ్య అద్వర్యంలో తమ వంతు సహాయాన్ని అందించటం జరిగిందన్నారు. స్నేహితుల సహాయ సహాకారాలతో గతంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. మరళా స్నేహితుల పిలుపు మేరకు యువత సమైఖ్య అధ్వర్యంలో అపదలో ఉన్న పేదలను అదుకునెందుకు తాము ఎప్పుడూ ముందుంటామన్నారు. త్వరలో యువత సమైఖ్య నూతన కమిటిని ఏర్పాటు చేసి మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన సభ్యులు వేజెండ్ల శ్రీనివాసరావు, బత్తులసురేష్, నర్రా గోపి, నల్లపాటి కిషోర్, విన్నకోట శ్రీనివాసరావు, రమేష్, సువర్ణ శ్రీకాంత్, దీపక్, నల్లపు రాబి, సందీప్, పాల్గొన్నారు.

# జై గణేషా..జైజై గణేషా....భారీగా తరలివచ్చిన భక్తులు

**కొల్లిపర, సెప్టెంబరు 1 ప్రభాతవార్త:** జై గణేషా..జైజై గణేషా...గణపతిపప్పా మోరియా..అంటూ భక్తులు గ్రామాల్లో మారుమ్రోగించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో గత రెండు రోజుల నుంచి ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. కుడుములు, ఉండ్రాళ్ళు, పొంగళ్ళు, పానకం వంటివి గణేష్ మహరాజ్‌కు ప్రతిరోజూ నైవేద్యం పెట్టి, ప్రతి పూట ఒక దంపతులు పూజలలో పాల్గొంటూ అత్యంత ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. బుధ, గురువారాలు గణేష్ మహరాజ్‌కు పూజలు జరిపి వాహనంపైకి ఎక్కించి ఊరేగింపు నిర్వహించారు. డప్పులు, వాయిద్యాలు, మేళతాళాలు, బాణాసంచాలతో గ్రామ పురవీధులలో మారుమ్రోగించారు. దీనిలో భాగంగా గురువారం రోజున కొల్లిపరలో వివిధ బజార్లలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాలు ఊరేగింపుగా బయలుదేరి గ్రామ పురవీధుల్లో నృత్యకళాకారులు పాటలు పాడుకుంటూ అర్ధరాత్రికి కృష్ణానదికి చేరుకున్నారు. కృష్ణానదిలో గణేష్‌ను పొద్దుపోయాక నిమజ్జనం చేసారు. ఇదేవిధంగా వల్లభాపురంలో ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవాలలో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పాల్గొని గణేష్ మహరాజ్‌కు ప్రత్యేక పూజలు జరిపి ఊరేగింపులో పాల్గొన్నారు. ఉత్సవాల్లో భక్తులు అధికసంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు చేస్తున్నారు. కొల్లిపరలో రామాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భీమవరపు సంజీవరెడ్డి, అవుతు కృష్ణారెడ్డి, మండలపార్టీ కన్వినర్ ఆరిగ చంద్రశేఖర్‌రెడ్డి, భీమవరపు శివకోటిరెడ్డి, లంకిరెడ్డి సుధాకరరెడ్డి, తూములూరు పిఏసిఎస్ అద్యక్షుడు ఈమని హరికోటిరెడ్డి, కళ్ళం వీరారెడ్డి, బొమ్మారెడ్డి ప్రభాకరరెడ్డి, నెర్ల కుటుంబరెడ్డి, జొన్నల శివారెడ్డి, నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.



# వైకాపా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నీ అమలు చేస్తున్నాం

## - ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

**నూజెండ్ల, సెప్టెంబర్1, ప్రభాతవార్త:** గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మండలకేంద్రమైన నూజెండ్ల గ్రామంలో గురువారం పర్యటించారు. గ్రామంలోని ప్రతి గడప గడపకు వెళ్లి ప్రజలను పలకరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ మూడేళ్ళ పాలనలో ప్రజలకు వైకాపా ఇచ్చిన హామీలన్నీ నూటికి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

నూరు శాతం అమలు చేయడం జరిగిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. గత టీడీపీ హయాంలో అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందాలంటే జన్మభూమి కమిటీల సిఫార్సులు ఉంటేనే అందే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రస్తుతం వైకాపా పాలనలో ఎటువంటి మధ్యవర్తి సిఫార్సులు లేకుండా అర్హులైన ప్రతి కుటుంబానికి పథకాలు అందిస్తునట్లు పేర్కొన్నారు. వైకాపా పాలనకు ప్రజలు నీరాజనం పడుతున్నారని దీన్ని ఓర్వలేని ప్రతిపక్షాలు అసత్య ప్రచారం చేయడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. వినుకొండ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు టీడీపీ నాయకులు అడుగడుగునా అడ్డుపడుతునా న్నరని ప్రజలే బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నక్కా నాగిరెడ్డి, ఎంపిపి మేడం జయరామిరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ గంధం బాలిరెడ్డి, సొసైటీ ఛైర్‌పర్సన్ పొట్లపల్లి పిచ్చిరెడ్డి, మండల వైకాపా సీనియర్ నాయకులు బత్తుల చిన్నబ్బాయి, ఒంగూరి ప్రసాద్, ముప్పరాజు వెంకటేశ్వర్లు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# థ్యాంకూ సిఎం సారూ..

**వినుకొండ, సెప్టెంబర్1, ప్రభాతవార్త:** రాష్ట్ర ఋఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఇంటి వద్దకే సామాజిక పింఛన్లు పంపిణీ కార్యక్రమం లబ్ధిదారుల జీవితాల్లో వెలుగులు నింపుతోంది. వైకాపా అధికారంలోకి రాకముందు పింఛను పొందేందుకు పింఛన్‌దారులు నానా అవస్థలు పడాల్సి ఉండేది. రూ. 200 పింఛన్ కోసం రోజులు తరబడి వేసి ఉండేవారు. పింఛనుపై మాత్రమే ఆధారపడి జీవించే వృద్ధులు, దివ్యాంగు లు పింఛన్ పంపిణీ ఆలస్యంతో మరింత ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు ఉండేవి. అయితే వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పింఛన్లు పెంచడంతో



పింఛన్ పంపిణీ చేస్తున్న వాలంటీర్

పాటు గత మూడేళ్ళుగా గ్రామ, వార్డు సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ఇంటి వద్దకే నేరుగా పింఛన్లు పంపిణీ చేయడం పట్ల లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి నెల 1వ తారీఖున పేపర్‌బాయ్ కంటే ముందే గ్రామ, వార్డు వాలంటీర్లు తమకు కేటాయించిన 50 ఇళ్ళ పరిధిలోని పింఛన్‌దారుల ఇళ్ళకు వెళ్లి పింఛన్లు అందజేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. అంతేకాకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు తెలియపరచడంలోనూ వాలంటీర్లు కీలకంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చుతున్నారు. గురువారం పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఓబయ్యకాలనీ యాదవ బజారు నందు వార్డు వాలంటీర్ గాలం వీరాంజనేయులు పింఛన్‌దారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పింఛన్లు అందుకున్న పాశం కుమారి, జెట్టి అంజమ్మ, మస్తాన్, అన్నంగి రేణుకు, నాసరమ్మ, స్థానిక ప్రజలు స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడును, సీఎం వై.ఎస్ జగన్‌ను, ప్రభుత్వ పనితీరును అభినందించి ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

# పెట్రోల్ బంకులు తనిఖీ చేసిన అధికారులు

**వినుకొండ, సెప్టెంబర్1, ప్రభాతవార్త:** శావల్యాపురం మండలంలో ఉన్న మూడు పెట్రోల్ బంకులను తూనికలు, కొలతల శాఖాధికారులు గురువారం ఆకస్మిక తనిఖీలు గురువారం చేపట్టారు. తనిఖీల్లో జాయింట్ కంట్రోలర్ మంగళంపల్లి మాధురి, అసిస్టెంట్ కంట్రోలర్ భాను ప్రసాద్, ఇన్స్‌పెక్టర్ ప్రశాంత్‌కుమార్‌లు పాల్గొన్నారు. పెట్రోల్ బంకు



నిర్వాహకులు ఎటువంటి అక్రమాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# వినుకొండ నుండి నర్సరావుపేటకు ఎక్స్‌ప్రెస్ సర్వీసు ప్రారంభం

**వినుకొండ, సెప్టెంబర్1, ప్రభాతవార్త:** వినకొండ ఆర్టిసి బస్టాండ్ నుండి నర్సరావుపేట బస్టాండ్‌కు నూతనంగా ఏర్పాటు చేసిన ఎక్స్‌ప్రెస్ బస్సును స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ ప్రయాణీకుల సౌకర్యార్థం ప్రారంభించిన నర్సరావుపేటకు



ప్రారంభించిన ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసును ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన బాలుడిని కుటుంబసభ్యులకు అప్పగించిన పోలీసులు

**వినుకొండ, సెప్టెంబర్1, ప్రభాతవార్త:** తప్పిపోయిన బాలుడిని కుటుంబసభ్యులకు పట్టణ పోలీసులు అప్పగించిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. మండలంలోని ఉప్పరపాలెం గ్రామానికి చెందిన గుమ్మడి వెంకటేష్ పట్టణంలోని బాయ్స్ హై స్కూల్ ప్రాంగణంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నాడు. ఈ క్రమంలో స్కూల్ బయటకు రావడంతో మిస్ అయ్యాడు. ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా కుటుంబసభ్యులు తెలుసుకొని పట్టణ పోలీస్‌స్టేషన్‌కు రావడంతో సీఐ అశోక్‌కుమార్ వివరాలు తెలుసుకొని బాలుడిని వారికి అప్పగించారు.

# వృద్ధాశ్రమంలో అన్నదానం

**రాజుపాలెం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** రాజుపాలెం మండలం నెమలిపురి గ్రామానికి చెందిన ముడుంబై నరసింహాచార్యుల వర్ధంతి సందర్భంగా దీనమ్మ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అనాథ పిల్లల, వృద్ధుల ఆశ్రమంలో గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నరసింహాచార్యుల కుమారుడు చంద్రకుమార్ చేతుల మీదుగా దేవరంపాడు గుడి పూజారి ముడుంబై లక్ష్మణాచార్యులు - విజయలక్ష్మి దంపతులు, కుటుంబసభ్యులు నవీన్‌కుమార్‌లు పాల్గొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.




# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# పట్టణంలో వైభవంగా గణేష్ ఉత్సవాలు

**నరసరావుపేట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** పట్టణంలోని పలు ప్రాంతాల్లో గణపతి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. గురువారం ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. స్థానిక టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ వద్ద యంగ్‌స్టార్ హెల్పింగ్ సర్వీసెస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లక్ష్మినారాయణ, సహిత, విశేష అభయహస్త, గణపతి నవరాత్రులు 1వ రోజున 1108 ఉండ్రాళ్ళతో సహస్ర అష్టోత్తర గణపతి పూజను నిర్వహించారు. అదే విధంగా 1108 వెలగపండ్లతో ఈ పూజా కార్యక్రమం చేసినట్లు కన్వీనర్ వనమా పవన్‌కుమార్ తెలిపారు.



# తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం

**నరసరావుపేట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :**

నరసరావుపేట తహశీల్దార్ కార్యాలయంలో గురువారం టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆధ్వర్యంలో నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్



తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

అరవింద్‌బాబు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశామన్నారు. పేదలకు సంబంధించిన రేషన్ బియ్యాన్ని ఉచితంగా ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత బియ్యాన్ని లబ్దిదారులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఆహారభద్రత హక్కులను కాలరాయవద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తప్పనిసరిగా ప్రతి పేదవారికి రేషన్ షాపు ద్వారా అందే నిత్యావసర సరుకులు వారికి అందించే బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. రేషన్ బియ్యం పేదలకు అందించకుండా పక్కదారి పడుతుందన్నారు. బ్లాక్ మార్కెట్‌కు తరలించి పెద్ద ఎత్తున సొమ్ము చేసుకుంటున్నారని తెలిపారు. ఉచిత రేషన్ ఎగొట్టవద్దని, పేదల కడుపు కొట్టవద్దని ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పులిమి రామిరెడ్డి, బడేబాబు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ రద్దు చేయాలని నిరసన

**నరసరావుపేట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** సిపిఎస్ రద్దు చేయాలని ఏపి జేఏసి నాయకులు గురువారం పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్న




నిరసన కార్యక్రమంలో నాయకులు

భోజన విరామ సమయంలో జేఏసి ఛైర్మన్ ఎం.రామకృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాత పెన్షన్ స్కీమ్‌ను పునరుద్ధరించాలని ప్రభుత్వానికి వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ రామకృష్ణతో పాటు కన్వీనర్ ఆనంద్, నాయకులు సంపత్, అనూరాధ, జానీబాషా, శ్యామలా, రామాంజనేయరెడ్డి, నాగేశ్వరరావు, కృష్ణకాంత్, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి ఆరోపణలు పూర్తిగా అవాస్తవం

**నరసరావుపేట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ నాయకులు నల్లపాటి రాము వంటి వారు స్థానిక ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిపై చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవాలని, ఉద్యమ సంఘంగా ఆ వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు కాల్వ రవి గురువారం అన్నారు. స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడారు. నరసరావుపేటలో 2014 నుండి 2019 వరకు జరిగిన అభివృద్ధి తెలియదా అని ప్రశ్నించారు. టిడిపి నాయకులు నల్లపాటి రాముపై అనేక కేసులు పెట్టారని గుర్తు చేశారు. రామును కాపాడేందుకు ఎమ్మెల్యే గోపిరెడ్డి ఎన్నో దీక్షలు చేశారని గుర్తు చేశారు. అప్పటి అవినీతిని తెలియజేసే ధైర్యం మీకు ఉందా అని ప్రశ్నించారు. చివరకు ఇంటిపై, కేబుల్ కార్యాలయంలో దాడి జరిగితే కాపాడింది వైకాపా నాయకులేనని గుర్తు చేశారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం సిఎం వై.ఎస్.జగన్‌పై ఆరోపణలు చేయడం తగదన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఎవరో, ఎన్ని కార్యాలయాలు టిడిపికి పెడతారో స్పష్టంగా ప్రజలకు తెలపాలని కాల్వ రవి ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# గోపిరెడ్డి ఛారిటీస్ ఆధ్వర్యంలో ట్రై సైకిల్ అందజేత

**నరసరావుపేట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :**

గోపిరెడ్డి ఛారిటీస్ ఆధ్వర్యంలో గురువారం దివ్యాంగునికి ట్రై సైకిల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా గోపిరెడ్డి ఛారిటీస్ ఆధ్వర్యంలో అనేక మందికి ట్రై సైకిల్‌ను అందజేస్తున్నామని తెలిపారు. బత్తుల నాగేశ్వరి అచ్చమాంబ జ్ఞాపకార్థం బత్తుల విష్ణు ట్రై సైకిల్‌ను అందించేందుకు సహకారం అందించారని తెలిపారు. తమ ఛారిటీస్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు ఆర్థిక చేయూతను అందిస్తున్న దాతలకు, స్నేహితులకు ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అభినందనలు తెలిపారు.



# వినాయకచవితి పందిళ్ళ వద్ద అనధికార విద్యుత్ వాడకం చట్టరీత్యా నేరం

**రొంపిచర్ల, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :**

వినాయకచవితి పందిళ్ళ వద్ద అనధికార విద్యుత్ వాడకం చట్టరీత్యా నేరమని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక చవితి పందిళ్ల వద్ద ఎటువంటి అనధికార విద్యుత్‌ను వాడవద్దన్నారు. పది రోజుల వరకు తాత్కాలిక విద్యుత్ సరఫరా కనెక్షన్లు ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామ సచివాలయంలో, మీసేవ కేంద్రాలలో తగిన నగదు చెల్లించి రశీదులు పొందాలన్నారు. విద్యుత్ ప్రమాదాలను అరికట్టేందుకు, షార్ట్‌సర్క్యూట్‌ను నివారించేందుకు తప్పనిసరిగా విద్యుత్‌శాఖ అధికారుల సూచనలు పాటించాలని ఏఈ శ్రీనివాసరావు సూచించారు.

# క్రోసూరు పోలీస్ స్టేషన్‌లో ఆకస్మిక తనిఖీ

**క్రోసూరు సెప్టెంబర్ 1 ప్రభాత వార్త :** మండల కేంద్రమైన క్రోసూరులోని పోలీస్ స్టేషన్ ను గురువారం పల్నాడు జిల్లా రవి శంకర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ సాధారణ విజిట్‌లో భాగంగానే క్రోసూరు పోలీస్ స్టేషన్‌ను సందర్శించినట్లు తెలిపారు. అదేవిధంగా వినాయక చవితి నిమజ్జనం సందర్భంగా కృష్ణా నది పుష్కర ఘాటు వద్ద ఏర్పాట్లు, సిబ్బంది పర్యవేక్షణ, స్థానిక పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేసినట్లు తెలిపారు. అనంతరం అమరావతి, అచ్చంపేట, పోలీస్ స్టేషన్‌లను సందర్శించినట్లు తెలిపారు. ఈ



మాట్లాడుతున్న పల్నాడు జిల్లా ఎస్పి రవి శంకర్ రెడ్డి

కార్యక్రమంలో ఆయా స్టేషన్‌ల ఎస్‌ఐలు, సత్తెనపల్లి డిఎస్పి విజయభాస్కర్ రెడ్డి, పెదకూరపాడు సి.ఐ వీరస్వామి, అమరావతి సి.ఐ వెంకట శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అంచులవారిపాలెంలో పెన్షన్ల పంపిణీ విజయవంతం

**రాజుపాలెం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** మండలంలోని అంచులవారిపాలెం గ్రామంలో గురువారం వైఎస్సార్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమం విజయవంతమైంది. నీటిపారుదలశాఖామంత్రి అంబటి రాంబాబు ఆదేశాలతో మండలంలో ప్రతి నెల ఒక పంచాయితీని ఎంచుకొని అన్నిశాఖల అధికారులు సమిష్టిగా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు ఎంపిపి తేలుకుట్ల రాజేశ్వరి చంద్రమౌళి, జెడ్పీటీసీ దొంతిరెడ్డి సునీత శ్రీనివాసరెడ్డిలు తెలిపారు. అర్హులై ఉండి పెన్షన్ రాని వారు దరఖాస్తు చేసుకోవాలని



సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ ఛైర్మన్ మర్రి సుబ్బారెడ్డి, అంచులవారిపాలెం గ్రామ సర్పంచ్ అంచుల రామాంజనేయులు, అన్నిశాఖల అధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రత్తిలో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలి

**క్రోసూరు సెప్టెంబర్ 1 ప్రభాత వార్త :**

క్రోసూరు వ్యవసాయ శాఖ డివిజన్ పరిధిలో ప్రస్తుతం సాగులో ఉన్న ప్రత్తి పంట 50-60 రోజుల దశలో ఉందని మండలంలో 5700 హెక్టార్‌లలో పత్తి సాగు చేసారని మండల వ్యవసాయాధికారి వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ పత్తి పంటలో ప్రస్తుతం గులాబి రంగు పురుగు ఉధృతి ఎక్కువ ఉందని కావున మండలంలో రైతులందరూ గులాబి రంగు పురుగు యాజమాన్యం గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. రైతులకు పలు సూచనలు చేస్తూ గులాబి రంగు పురుగు జీవిత చక్రాన్ని వివరించారు. తల్లి పురుగు, గుడ్డు, లార్వా, ప్యూపా దశలలో పంటకు ఎక్కువగా నష్టం కల్గించేది గొంగళిపురుగు దశ మాత్రమే అని ఈ దశలో పూలు, కాయల లోపలే ఉంటూ బయటకు కనిపించని నష్టం కలుగజేస్తుందని అన్నారు. పురుగు ఉధృతి, ఉనికిని గమనించాలని, గుడ్డిపూలు, కాయపై భాగంలో పురుగు బయటకు వచ్చే గుండ్రటి చిన్న రంధ్రం, కాయ తొసల మధ్య గోడలపై గుండ్రటి రంధ్రం, గుడి పత్తి, రంగు మారిన పత్తి ఇటువంటి లక్షణాల ద్వారా గులాబి రంగు పురుగు ఉనికిని కనుక్కొనవచ్చని తెలిపారు. అదేవిధంగా రైతులందరూ యాజమాన్య పద్ధతులు అనుసరించాలని ప్రధానంగా పంట తీసిన తర్వాత పంటలేని సమయాన విత్తడానికి ముందు మరియు పంట కాలంలో వివిధ చర్యలు చేపట్టాలని సూచించారు. ఒక ప్రాంతంలో ప్రత్తిని దఫదఫాలుగా కాకుండా ఒకే సమయంలో విత్తడం వలన పురుగు ఉధృతిని తగ్గించుకోవచ్చని రైతులకు వివరించారు.

# గురజాడ కళా మందిరంలో పౌరాణిక ప్రదర్శనలు

**నరసరావుపేట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** పల్నాడురోడ్డులోని మున్సిపల్ హై స్కూల్‌లో ఉన్న గురజాడ కళా మందిరంలో శుక్రవారం రాత్రి 7 గంటలకు పౌరాణిక ప్రదర్శనలు ఉన్నట్లు నిర్వాహకులు గురువారం తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి 13వ వర్ధంతి సందర్భంగా నిర్వహించే ప్రదర్శనల ప్రారంభోత్సవానికి ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డిలు హాజరౌతారని పేర్కొన్నారు. సభకు వంకాయల అంజిరెడ్డి అధ్యక్షత వహించనున్నారు. ఇందిరాశాస్త్రీ, కనకా పుల్లారెడ్డి, పొన్నపాటి ఈశ్వరరెడ్డి సభను నిర్వహిస్తారని తెలిపారు. శ్రీనివాస్, రాంబాబులు గయోపాఖ్యానం, శివశంకరాచారి, రత్నకుమారి, బాలనాగమ్మ (పకీర్ సీను) శ్రీకృష్ణ రాయభారాన్ని (పడక సీను), వంకాయల అంజిరెడ్డి, వి.హనుమంతరావు, ఈవూరి వెంకటరెడ్డి, సత్యహరిశ్చంద్ర (వారనాసి నుండి కాటి సీను వరకు), ఆర్.బ్రహ్మరెడ్డి, పి.శ్రీనివాసరెడ్డి, రత్నకుమారి, గొట్టిపాటి నాగేశ్వరరావు, త్యాగరాజు, మాస్టర్ ఫరీద్, చిరంజీవి ప్రదర్శిస్తారని తెలిపారు. ప్రముఖ రంగస్థల నటులు ఉప్పలపాటి సైదులు న్యాయ నిర్ణేతగా వ్యవహరిస్తారని ఈ సందర్భంగా తెలిపారు.

# పాఠశాలకు రూ.10 వేలు అందజేత

**నరసరావుపేట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** భారతీయ జనతాపార్టీ పట్టణ అధ్యక్షులు రంగిశెట్టి రామకృష్ణ గురువారం బరంపేటలోని సరస్వతీ శిశుమందిర్ పాఠశాలకు రూ.10 వేలను అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ తన జన్మదినం



సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఏడాది పుట్టినరోజు సందర్భంగా సమాజానికి మేలు చేసే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు దాతలు అందించే సహాయ సహకారాలను అందుకొని భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు అమ్మ జిలానీ, అనీల్, ప్రభుదాస్, సుబ్బరాయగుప్తా పాల్గొన్నారు.

# ఎన్ఇసిలో కొత్త కొత్తగా చిత్రబృందం సందడి

**నరసరావుపేట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం కొత్త కొత్తగా సినిమా చిత్ర బృందం సందడి చేసింది. హీరో, హీరోయిన్స్ అజయ్, వీర్తివధానిలు విద్యార్థులతో ఆడి పాడి సందడి చేశారు. ఈ సందర్భంగా హీరో అజయ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో ఎదురయ్యే సంఘటనలను ఆధారం చేసుకొని ఈ కథ



నడుస్తుందన్నారు. హీరోయిన్ వీర్తివధాని మాట్లాడుతూ ఈ సినిమా కథ ప్రతి ఆడ పిల్ల మనస్సు తాకే విధంగా ఉంటుందని తెలియజేశారు. ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసకుమార్ మాట్లాడుతూ హనుమాన్ దర్శకత్వం వహించిన సినిమా విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

# పంటను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**రొంపిచర్ల, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :**

మండలంలోని వీరవట్నం గ్రామంలో రెండు ఎకరాల 50 సెంట్ల భూమిలో కంది, దోస పంటలను ధ్వంసం చేసిన నిందితులను తక్షణమే అరెస్ట్ చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఎంఐఎం, అమరావతి రజక ఐక్యవేదిక నాయకులు మస్తాన్‌వలి, వెంకటేశ్వర్లు, ఉదయగిరి వెంకటస్వామి, సత్యం, ఖాశింపీరా, పెద్దఫరీద్, వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు మాట్లాడారు. గత నెల 30వతేదీన వడ్లమూడి వెంకట్రావు కు చెందిన భూమిని కాకాని వెంగయ్య అనే వ్యక్తి కౌలుకు తీసుకొని కంది, దోస పంటలను సాగు చేస్తున్నారు. పంట చేతికి వస్తున్న తరుణంలో నారాయణస్వామి, అతని అనుచరులు ఆ పంటను నాశనం చేయడం జరిగిందన్నారు. రొంపిచర్ల స్టేషన్‌లో కేసు పెట్టడం జరిగిందని, అయితే నిందితులపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

**పట్టాదారు పాసుపుస్తకం పోయినది**

పెదకూరపాడు మండలం కంభంపాడు గ్రామానికి చెందిన అర్తిమళ్ల తిరుపతిరావు , తండ్రి లింగయ్య@ నాగేశ్వరరావు పట్టాదారు పాస్ పుస్తకం అమరావతిలో జిరాక్స్ పాయింట్ వద్ద జిరాక్స్ తీసుకుని బైక్‌జిప్‌లో పెట్టుకున్న పాస్‌పుస్తకములు పట్టా నెంబర్ 769 గల పుస్తకములు పోయినవి. దొరికినవారు ఈ క్రింది నెంబర్ 96768 17761కు తెలియజేయగలరు.

# మెగా ఫ్యాన్స్‌కు థాంక్స్: వైష్ణవ్‌తేజ్



యంగ్ హీరో పంజా వైష్ణవ్‌తేజన హీరోగా ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఎల్ఎల్‌పి బ్యానర్‌పైబాపినీడు.బి సమర్పణలో గిరీశాయ దర్శకత్వంలో వస్తున్న చిత్రం రంగ రంగ వైభవంగా... ప్రముఖ సీనియర్ నిర్మాత బివిఎస్ఎన్‌ప్రసాద్ నిర్మిస్తు న్నారు.. కేతికశర్మ హీరోయిన్‌గా నటించింది. ఈచిత్రం ఈనెల 2న విడుదల కాబోతోంది. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు..కార్యక్రమంలో సుప్రీమ్ హీరో సాయిధరమ్‌తేజ్, వరుణ్‌తేజ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వైష్ణవ్‌తేజ్ మాట్లాడుతూ, అమ్మకు, ఇక్కడకు వచ్చిన మెగా ఫ్యాన్స్‌కు అందరికీ థాంక్స్ అన్నారు. మా ఇద్దరు అన్నయ్యలకు థాంక్స్ అంటూ పేర్కొన్నారు.. మా దర్శకుడు గిరి గారికి ఎన్ని సార్లు ఛేంజస్ చెప్పినా కూడ చేశారన్నారు. మిమ్మల్ని బాగా ఇబ్బంది పెట్టాను సారీ అన్నారు. నటనలో నాకు ఎంతో సాయం చేశారు అని అన్నారు. గిరి డైరెక్షన్ టీం నాకు ఎంతో సాయంగా నిలిచిందన్నారు. ఉప్పెన తర్వాత డిఎస్పీగారు మళ్లీ ఈసినిమాకు సంగీతం అందించటం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో చిత్ర దర్శకుడు గిరీశాయ, హీరోయిన్‌కేతిక శర్మ, తదితరులు మాట్లాడారు.

# 'ప్రాజెక్టు కే..' క్రేజీ హింట్



హీరో ప్రభాస్, బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పడుకొనే జంటగా నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్న చిత్రం ప్రాజెక్టు కె.. ప్రముఖ నిర్మాత అశ్వినీదత్ పాన్‌ఇండియా నుంచి పాన్ వరల్డ్‌మూవీగా తెరకెక్కిస్తున్నారు. ఈచిత్రం విషయంలో నిర్మాత చూపుతున్న ఆసక్తి ఆశ్చర్యపరుస్తోందని అంటున్నారు. సినిమాకు సంబంధించి ఏ చిన్న విజువల్‌బయటకు రాకున్నా,, కచ్చితంగా ప్రపంచ స్థాయిలో ఈసినిమా ప్రభావం చూపు తుందని అంటున్నారు. ఒక సైన్స్‌ఫిక్షన్ కం ఫాంటసీ డ్రామాగా ప్లాన్ చేస్తున్నారు.. ఈసినిమాలో ఇండియ న్ హిస్టరీకి సంబంధించి కూడ కథ ఉంటుందని తెలిసింది. వినాయక చవితి సందర్భంగా చేసిన పోస్ట్‌లో ఒకపుడు భారతానికి సాయం చేసావు ..ఈసారి మా భారతానికి కూడ ఆశీర్వాదం కావాలని పోస్ట్ చేశారు..దీంతో సినిమా స్టోరీ లైన్‌పై అందరికీ ఓ హింట్ ఇచ్చినట్టు తెలుస్తోంది.. ఈ ప్రాజెక్టుకే లో..కే అంటే కర్ణ అని కూడ టాక్ విన్పిస్తోంది.. పూర్తి అధికారిక సమాచారం కోసం వెయిట్ చేయాల్సిందే మరి.

# 'మంచు' హీరోకు గాయాలు



మంచు కుటుంబం యంగ్ హీరో, 'మా' అధ్యక్షుడు మంచు విష్ణు తాజాగా పలు చిత్రాల్లో నటిస్తు న్నారు. ఈచిత్రాల్లో సూర్యతో చేస్తున్న సాలిడ్ ఎంటర్‌టైనర్ జిన్నా. ఈచిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. కాగా తాజాగా విష్ణు తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ సినిమా షూట్‌లో గాయపడినట్టు ఒక షాకింగ్ పిక్‌ను షేర్‌చేశారు. డాన్స్ సెషన్‌లో ఉన్నపుడు ఈ గాయం అయినట్టు తెలిపారు. అయితే దీన్ని కూడ ఎంజాయ్ చేస్తున్నట్టు తెలిపారు. రెండు వారాలు విశ్రాంతి తీసుకోనున్నారని తెలిసింది.

# యుఎస్‌లో మరో రేర్ ఫీట్




హీరో నిఖిల్ సిద్ధార్ధ్ హీరోగా నటించిన తాజా చిత్రం కార్తికేయ2. ఈచిత్రంలో అనుపరమా పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటించింది.. ఈచిత్రానికి చందు మొండేటి దర్శకత్వం వహించారు.. అడ్వెంచరస్ థ్రిల్లర్ మూవీగా తెరకెక్కి ప్రేక్షకుల ఆదరణ చూరగొంటోంది.. ఈచిత్రాన్ని హిందీ సహా తెలుగు రాష్ట్రాలతోపాటు యుఎస్‌లో కూడ మంచి స్పందన వస్తోంది.. ఇదిలా ఉంటే యుఎస్ బాక్సాఫీసు వద్ద మొదటి రెండు వారాల్లో కూడ అత్యధిక వసూళ్ల నమోదు చేసుకున్న సినిమా నిలిచింది. విడుదలై నాలుగోవారంలోకి వచ్చినా కూడ 90కి పైగా లొకేషన్స్‌లో కంటిన్యూ కావటం ఒక ఇండియన్ సినిమాగా మొదటిసారిగా, అలాగే హిందీలో అయితే మరిన్ని స్క్రీన్స్ దక్కుతుండటం విశేషం.. 1.5 మిలియన్ డాలర్ మార్క్ దిశగా ఈచిత్రం దూసుకుపోతోంది.. ఈ నేపథ్యంలో హీరో నిఖిల్ తన ఆనందం వ్యక్తం చేస్తూ ట్వీట్ పోస్ట్‌చేశారు.



# దూసుకొస్తుంది వీరమల్లు విజయరథం...

పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా, సృజనాత్మక దర్శకుడు క్రిష్ జాగర్లమూడి రూపొంది స్తున్న చిత్రం 'హరిహర వీరమల్లు'.. నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది.. సూర్యా ప్రొడక్షన్ బ్యానర్‌పై ఎఎం రత్నం సమర్పణలో నిర్మాత దయాకర్‌రావు ఈచిత్రాన్ని నిర్మిస్తు న్నారు.. కాగా సెప్టెంబర్ 2వ తేదీ పవన్‌కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఈచిత్రం ప్రచార చిత్రాన్ని విడుదల చేశారు.. ఈ ప్రచార చిత్రంలో స్వాగతిస్తుంది సమరపథం.. దూసుకొస్తుం ది.. వీరమల్లు విజయరథం.. అన్నట్టుగా కన్పిస్తున్నారు పవన్‌కల్యాణ్.. కాగా ఈనెల2వ తేదీ సాయంత్రం 5.45 గంటలకు పవర్ గ్లాన్స్ పేరుతో ఓ పవర్‌ఫుల్ వీడియోను విడుదల చేయనున్నట్టు ఇప్పటికే ప్రకటిం చటంతో అభిమానుల ఆనంద సంబరాలు ఉవ్వెత్తున ఎగిసి పడుతున్నాయి.. వారి ఆనం దాన్ని మరింత ఉచ్చస్థితికి వెళ్లేలా .. ఆ వీడియో ఉండబో తోందని తెలుస్తోంది.. 17వ శతాబ్దం నాటి మొఘలాయిలు, కుతుబ్‌షాల శకం నేపథ్యంలో జరిగే కథతో , అత్యద్భు తమైన విజువల్ ఫీస్ట్‌గా ఈ హరిహరవీరమల్లు సినిమా రూపొందు తోంది.. ఇది ఒక లెజండరీ బందిపోటు వీరోచిత్ర గాథ... ఇది భారతీయ సినిమాలో ఇప్పటిదాకా చెప్పని కథ.. కచ్చితంగా ఈ చిత్రం ప్రేక్షకులకు ఒక మరపురాని అనుభవాన్ని ఇస్తుంది.. ఏ విషయంలోనూ రాజీపడని ఉన్నతస్థాయి నిర్మాణ విలువలతో భారీ వ్యయంతో ఈచిత్రాన్ని రూపొందిస్తు న్నారు. త్వరలో నూతన షెడ్యూల్ ప్రారంభం అవుతుందని నిర్మాత ఎ.దయాకర్‌రావు తెలి పారు.. అంతర్జాతీయస్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకునేలా హరిహర వీరమల్లు చిత్ర రూపుదిద్దుకుంటోంది.. ఎంఎం.కీరవాణి సంగీతం అందిస్తున్నారు..

# 'బుట్టబొమ్మ' రిలీజ్ డేట్



వరుస చిత్రాల నిర్మాణంలోనే కాకుండా, వైవిధ్యమైన చిత్రాల నిర్మాణ సంస్థగా బాలీవుడ్‌లో ప్రఖ్యాతిగాంచిన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోన్ సినిమాస్‌తో కలిసి నిర్మిస్తున్న చిత్రం బుట్టబొమ్మ. అనిక సురేంద్రన్, అర్జున్ దాస్, సూర్య వశిష్ట నాయిక, నాయికలుగా నటిసు న్నారు.. వినాయక చవివి సందర్భంగా టైటిల్ ప్రచార చిత్రాన్ని విడుదల చేశారు.. నాగవంశీఎస్, సాయిసౌజన్య ఈచిత్రానికి నిర్మాతలు.. శౌరి చంద్రశేఖర్ రమేష్ దర్శకు డిగా పరిచయం అవుతున్నారు. విడుదలైన ప్రచార చిత్రంలో నాయిక అనిక సురేంద్రన్ బుట్ట బొమ్మగా ఎంతో అందంగా ఒదిగిపోయిన వైనం చూడముచ్చటగా ఉంది.. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ, గ్రామీణ నేపథ్యంలో సాగే ప్రేమకథా చిత్రమన్నారు. సహజంగా ఉంటుందన్నారు. ప్రేమలోని పలు సున్నితమైన పార్శ్వాలను స్పృశిస్తూ చిత్ర కథ ఉంటుందన్నారు సెప్టెంబర్‌లో జరిగే షూటింగ్‌తో చిత్ర నిర్మాణం పూర్తవుతుందన్నారు. నవంబర్‌లో ఈచిత్రం విడుదల అవుతుందని, మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామని తెలిపారు.




# 'నేచర్' నుంచి సాంగ్ రిలీజ్

ప్రకృతిని ఇష్టపడే కుర్రాడు ప్రేమలో పడితే ఎలా ఉంటుంది. ఆ ప్రేమ వల్ల తన ఎన్నికష్టాలు పడ్డాడు.. చివరకు ప్రేమించిన అమ్మాయిని ఎలా దక్కించుకున్నాడు.. అనేదే నేచర్. చిత్ర కథాంశం.. శ్రీ సప్తమ్ క్రియేటివ్ ప్రొడక్షన్స్ పతాకంపై కృష్ణ, ముస్కాన్ రాజేందర్ జంటగా అశ్విన్ కామరాజు కొప్పల దర్శకత్వంలో పి.యశోదమ్మ, టి.చేతన్‌లు సంయుక్తంగా నిర్మిస్తు న్నారు.. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది.. వినాయకచవితి సందర్భంగా ప్రసాద్ ల్యాబ్స్‌లో ఈచిత్రం నుంచి నిన్నేచూడందే.. అనే లిరికల్



సాంగ్‌న విడుదల చేశారు. ముఖ్యఅతిథిగా ప్రముఖ నటుడు ఆలీ, నటుడు కృష్ణుడు, దర్శకుల సంఘం అధ్యక్షుడు కాశీ విశ్వనాధ్, కమెడియన్ గౌతమ్ రాజు యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. ఆలీ మాట్లాడుతూ టైటిల్ చాలా వెరైటీగా ఉందన్నారు.. హీరోహీరోయిన్లుగా సాంగ్‌లో చాలా బాగా నటించారని అభినందించారు.. యూనిట్‌కు ఆల్‌ది బెస్ట్ తెలిపారు. కథా రచయితలు సుధా కర్ తుపాలకు, రవి చల్ల, చిత్ర దర్శకుడు అశ్విన్ రాజు, సంగీత దర్శకుడు ఎంఎల్ రాజా, హీరో కృష్ణ, హీరోయిన్ ముస్కాన్‌రాజేందర్ మాట్లాడారు.

# వైజాగ్ నుంచి 'అల్లూరి' యాత్ర



హీరో శ్రీవిష్ణు నటిస్తునన పోలీసు ఆఫీసర్ ఫిక్ష్ బయోపిక్ అల్లూరి.. ప్రదీప్ వర్మ దర్శకత్వంలో లక్కీమీడియా బ్యానర్‌పై బెక్కెం వేణుగోపాల్ ఈచిత్రా న్ని నిర్మిస్తున్నారు.. బెక్కెం బబిత సమర్పిస్తున్నారు. ఇందులో శ్రీవిష్ణు నిజాయితీగల పోలీస్ అధికారి అల్లూరి సీతారామరాజుగా కన్పించనున్నారు.. సెప్టెం బర్ 23న ఈచిత్రం విడుదలకాబోతోంది.. కాగా ఈనెల 3న నుంచి అల్లూరి టీం యాత్ర ప్రారం భించనున్నట్టు నిర్మాత తెలిపారు. సంస్థ స్థాపించి 15ఏళ్లు అయ్యిందని, అందరి సహకారంతో విజయా లు సాధిస్తూ వస్తున్నామని తెలిపారు. ఫ్యామిలీ చిత్రాలకు ప్రాధాన్యత ఇచ్చామన్నారు. అల్లూరి చిత్రం షూటింగ్ పూర్తయిందని, సెప్టెంబర్ 23న విడుదల చేయనున్నట్టు తెలిపారు. అలాగే ఈనెల 3వ తేదీ నుంచి యూనిట్‌యాత్ర సాగుతుందన్నారు. తొలిరోజు వైజాగ్‌లో అల్లూరి సమాధి వద్దనుంచి యూనిట్ అంతా కలిసి యాత్రను ప్రారంభిస్తారని అన్నారు.. శ్రీవిష్ణు కెరీర్‌లో ఇది బెస్ట్‌మూవీ అవుతుందన్నారు.

# 'తమ్ముడు'కు 'అన్నయ్య' బర్త్‌డే విషెస్



పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ ఈనెల 2వ తేదీన తన పుట్టిన రోజును జరుపుకోనున్నారు.. ఇదిలా ఉండగా ఇప్పటికే సోషల్‌మీడియా, ఆఫ్‌లైన్‌లో కూడ భారీఎత్తున హంగామా నడుస్తోంది. అంతేకాదు పవన్ నటించినపలు సినిమాలుకూడ రికార్డుస్థాయిలో షోలు కూడ ప్లాన్ చేస్తున్నారు. కాగా మెగాస్టార్ చిరంజీవి ఇపుడు తమ్ముడు పవన్‌కల్యాణ్‌కు ముందుగానే బర్త్‌డే విషెస్ తెలిపారు. తాజాగా ఆయన ఫస్ట్‌డే ఫస్ట్‌షో సినిమా ప్రీరిలీజ్ వేడుకకు కూడ హాజరయ్యారు. ఈసందర్భంగా పవన్‌కు బర్త్‌డేరోజునే ఈసినిమా రిలీజ్ అవుతుందని గుర్తుచేస్తూ పవన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.. మెగాస్టార్ ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు చెప్పటం వైరల్ అయ్యింది.

# కంటెంట్ బాగుంటే ప్రేక్షకులు థియేటర్లకు వస్తారు: చిరంజీవి

పూర్ణోదయ క్రియేషన్స్ అధినేత ఏడిద నాగేశ్వరరావు మనుమరాలు శ్రీజ నిర్మాతగా శ్రీజ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో నిర్మిస్తున్న కొత్త చిత్రం 'ఫస్ట్‌డే ఫస్ట్‌షో'.. యూత్‌ఫుల్ కామెడీ, ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం రాబోతోంది..అనుదీప్ కెవి ఈచిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. శ్రీకాంత్‌రెడ్డి, సంచిత బషు జంటగా నటిస్తున్నారు.. ఏడిది శ్రీరామ్ సమర్పిస్తున్నారు. ఈచిత్రానికి వంశీధర్ గౌడ్, లక్ష్మీనారాయణ పుట్టంశెట్టి ద్వయం దర్శకత్వం వహిస్తున్నారు. ఈనెల 2న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న సందర్భంగా తాజాగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.



కార్యక్రమానికి మెగాస్టార్ చిరంజీవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఏడిద నాగేశ్వరరావు గారి ఆశీస్సులు మనందరిపై ఉంటాయన్నారు.. వారితో కుటుంబపరమైన అనుబంధం ఉందన్నారు. సినిమా అనేది గొప్ప పరిశ్రమ అన్నారు..ప్రతిభ ఉండి కష్టపడితే ప్రతిఒక్కరినీ అక్కున చేర్చుకునే పరిశ్రమ ఇది అన్నారు..పరిశ్రమలో ఉన్నందుకు నా జన్మసార్ధకమైందని భావిస్తానని అన్నారు. ఈ పరిశ్రమలో బాగమవ్వటం ఆ భగవంతుడు నాకు ఇచ్చిన వరం అన్నారు.. కష్టపడి పనిచేస్తూ ఒక దీక్ష పట్టుదల ఉంటే ప్రతి ఒక్కరూ ఇక్కడ సక్సెస్ అవుతారని అన్నారు.. కొత్తవారిని ప్రోత్సహించటానికి నేను ఎపుడూ ముందుటాను అన్నారు. కొత్తవారిని ప్రోత్సహించటం తనకు ఎనలేని ఎనర్జీ ఇస్తుందన్నారు. కంటెంట్ బాగుంటే ప్రేక్షకులు తప్పకుండా థియేటర్లకు వస్తారని అన్నారు. మంచి కథలు, కంటెంట్‌పై దృష్టి పెట్టాల్సిన బాధ్యత దర్శకులపై ఉందనాన్రు. కార్యక్రమంలో అనుదీప్, శ్రీకాంత్, సంచిత , శ్రీజ, ఏడిద శ్రీరామ్, రథన్, లక్ష్మీనారాయణ, వంశీధర్‌గౌడన, శ్రీకాంత్, ఆలీ పలువురు మాట్లాడారు.

# గ్రేట్‌గా ఫీల్ అవుతున్నా:



**కోవి దివ్య ఎంటర్‌టైన్‌మెంట్స్‌పతాకంపై యంగ్ హీరో కిరణ్ అబ్బవరం, సంజన ఆనంద్, సిద్ధార్ధ్ మీనన్, ఎస్వీకృష్ణారెడ్డి, బాబా బాస్కర్ సోను ఠాగూర్,భరత్ నటీనటులుగా శ్రీధర్ గాదె దర్శకత్వంలో రాబోతున్నచిత్రం నేను మీకు బాగా కావాల్సిన వాడిని.. కోడి దివ్య దీప్తి నిర్మిస్తున్నారు. ఈనెల 9న ఈచిత్రం విడుదల కాబోతోంది.. ఈసందర్భంగా హీరోయిన్ సోను ఠాగూర్ మీడియాతో మాట్లాడింది. వివరాలు ఆమె మాటల్లోనే..**


చిన్నప్పటి నుంచి నాకు సినిమా అంటే ఎంతో ఇంట్రెస్ట్.. ఆ తర్వాత నేను మోడల్‌గా కెరీర్ ప్రారంభించా.. మోడలింగ్ చేస్తున్న సమయంలోనే జోరుగా హుషారుగా సిఇమాలో ఒక మంచి సాంగ్ చేసే అవకాశం వచ్చింది.. అందులో పాటకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది.. మొదట మంచి బ్యానర్‌గానీ, లేక మంచి కాస్ట్‌గానీ, మంచి స్క్రిప్ట్ ఉండే సినిమాల్లో నటించాలనే కోరిక ఉండేది.. అనుకున్నట్టే ఎన్నో హిట్స్ ఇచ్చిన దర్శకుడు కోడి రామకృష్ణగారి బ్యానర్‌లో అందులో తన కూతురు కోడి దివ్య దీప్తి నిర్మాతగా చేస్తున్న సినిమాలో హీరో కిరణ్‌తో యాక్ట్ చేయాలి అనగానే చాలా సంతోషం వేసింది.. మోడల్‌గా ఎక్స్‌పీరియన్స్ ఉండటం వలన సినిమాలో నటించటం చాలా ఈజీగా అయింది.. ఇందులో డ్యాన్స్‌కు ఎక్కువ స్కోప్ ఉండటంతో ఈసినిమాలో లాయర్ పాప సాంగ్ చేశాను. ఈపాటకు మంచి స్పందన వచ్చింది.. ఈసినిమాలకు నాకు రన్‌టైమ్ తక్కువ ఉన్నా ఫుల్ ఫన్ ఉంటుంది. బాబా భాస్కర్‌తో నాకు సీన్స్ ఉన్నా తనతో వర్క్ చేయటం చాలా హ్యాపీగా ఉంది. తను ఆన్‌స్క్రీన్‌పై ఎలా ఉంటాడో. ఆఫ్ స్క్రీన్‌లో కూడ అలాగే ఉంటాడు.. చిత్ర దర్శకుడు శ్రీధర్‌గారు ఈసినిమా కోసం చాలా హార్డ్‌వర్క్‌చేశారు..తనతో వర్క్‌చేయటం చాలా సంతోషంగా ఉంది.. నిర్మాతదీప్తిగారు మమ్మల్ని బాగా చూసుకున్నారు. కోస్టార్ కిరణ్ చాలా కూల్ పర్సన్ తనతో కలిసి డ్యాన్స్ చేయటం హ్యాపీగా ఉంది.. మెలొడీ బ్రహ్మ మణిశర్మగారి పాటలు ఈసినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి.. ఈనెల 9న వస్తున్న ఈచిత్రాన్ని అందరూ ఆశీర్వదించి హిట్ చేయాలని కోరుకుంటున్నా.

# సైబర్ క్రైమ్ థ్రిల్లర్ 'ఓటిపి'



జెఆర్ పిక్చర్స్, మిధున ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై నందిత శ్వేత, రామ్ జంటగా సూర్యతేజ్, డిజె టిల్లు ఫేం లడ్డు, సోనాక్షి వర్మ, సదన్ నటీనటులుగా రూపొందుతున్న చిత్రం ఓటిపి.. కల్యాణ్‌కుమార్ దర్శకత్వం వహిస్తు న్నారు. ఎన్.గురుప్రసాద్‌రెడ్డి నిర్మిస్తున్నారు. సైబర్ క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందనుంది.. ఈచిత్రం పూజా కార్యక్రమాలు హైదరాబాద్‌లోఘనంగా జరిగాయి.. స్టార్ కమెడియన్ ఆలీ ముఖ్యఅతిథిగా పాల్గొని స్క్రిప్టును అందించారు. ఇండియన్‌ఐడిల్ విన్నర్ శ్రీరామచంద్ర చిత్ర హీరోహీరోయిన్లపై తొలి సన్నివేశానికి క్లాప్‌న ఇచ్చారు.. చిత్ర నిర్మాత కూతురు బేబీ జీవాన్సీ రెడ్డి కెమెరా స్విచ్చాన్‌చేశారు..

# 'ఆకాశ వీధుల్లో' ప్రీరిలీజ్ వేడుక



గౌతమ్‌కృష్ణ, పూజిత పొన్నాడ జంటగా జికె ఫిలిం ఫ్యాక్టరీ మనోజ్ ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్లపై గౌతమ్‌కృష్ణను దర్శకుడిగా తెరకెక్కిన చిత్రం ఆకాశ వీధుల్లో.. మనోజ్ డి.జె, డాక్టర్ మణికంఠ చిత్రాన్ని నిర్మించారు.. సెప్టెంబర్ 2న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ప్రీరిలీజ్ ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించారు.. ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్, నిర్మాత సతీష్, గోపి ఆచంట, రామసత్యనారాయణ , ప్రసన్నకుమార్, దామోదర్ ప్రసాద్, దర్శకుడు నరేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.. గౌతమ్ కృష్ణ మాట్లాడుతూ, పక్కా యూత్‌ఫుల్ డ్రామా మూవీ అన్నారు. కేవలం యువత కోసం తీసిన సినిమా అన్నారు యూత్ ఈచిత్రానికి కనెక్ట్ అవుతుందన్నారు.ఈసినిమాపై చాలా నమ్మకం ఉందన్నారు. నిజజీవితం నుంచి పుట్టిన కథ అన్నారు.. లైఫ్‌లో కోల్పోయిన ఆనందాన్ని ఈసినిమా కచ్చితంగా మీకు తిరిగి ఇస్తుందని నమ్ముతున్నానని అన్నారు..

## పన్నులతో బాదుతున్న వైకాపా సర్కార్

**పొన్నూరు, సెప్టెంబర్ 1,ప్రభాతవార్త:** వివిధ రకాల పన్నుల పేరుతో పేద ప్రజలను దోచుకొంటున్న వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు రాబోయే రోజుల్లో తగిన రీతిలో బుద్ధి చెప్పాలని తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షుడు బండ్లమూడి బాబూరావు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని దొప్పలపూడి గ్రామంలో గురువారం బాదుడే బాదుడు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వ్యతిరేక




విధానాలను సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయన్నారు. దీంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు జీవనం దుర్భరంగా మారిందన్నారు.ఎక్కడా లేని విధంగా చెత్తపైన పన్ను వేసే ముఖ్యమంత్రిని జగన్‌నే చూస్తున్నామన్నారు. ధరల నియంత్రణలో, సుపరిపాలన అందించడంలో ముఖ్యమంత్రిగా జగన్మోహనరెడ్డి పూర్తిగా విఫలమయ్యారన్నారు. రానున్న రోజుల్లో ఈ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే వారిపై కేసులు నమోదు చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. పాలన పూర్తిగా పడకేసిందన్నారు. రాష్ట్ర విభజన అయ్యాక రాజధానిలో భవనాల నిర్మాణంలో పూర్తిగా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. కార్యక్రమంలో బొర్రు రామారావు, చలమశెట్టి సీతారామయ్య,మండవ గౌతమ్, మాదల వెంకటేశ్వర్లు, ఫైరోజ్‌ఖాన్, పఠాన్ అహ్మద్‌ఖాన్, గరిగంటి సాయిబాబు, మొవ్వా వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాల సిబ్బంది అంకితభావంతో పనిచేయాలి

**పొన్నూరు, సెప్టెంబర్ 1,ప్రభాతవార్త:** సచివాలయాల సిబ్బంది అంకితభావంతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే విధంగానూ, ప్రజలకు చేరువ అయ్యే విధంగా పని చేయాలని నియోజకవర్గ ప్రత్యేకాధికారి పివి నారాయణ ఆదేశించారు. పట్టణంలోని 12,17సచివాలయాలను గురువారం ఆయన సందర్శించి అక్కడి రికార్డులను పరిశీలించారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారా..? లేదా? ప్రజల నుంచి వచ్చే అర్జీల పరిష్కారం, సచివాలయాల్లో ప్రతి రోజు జరిగే స్పందన కార్యక్రమం, పురపాలక సంఘంలో వసూలు చేసే వివిధ పన్నులు, తదితర అంశాలను ఆయన పరిశీలించారు. సచివాలయాల సిబ్బందిని పర్మినెంట్ చేసిన నేపథ్యంలో ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో మెలగాలని, సమయపాల పాటించాలని, బాధ్యతగా వ్యహరించాలని, వివిధ సమస్యలపై సచివాలయాలకు వచ్చే వారి పట్ల సామరస్యంగా మెలగాలని సూచించారు. ప్రతి ఒక్కరూ విధిగా యూనిఫాం ధరించాలన్నారు. విధుల్లో అలసత్వం వహిస్తే సహించబోమని హెచ్చరించారు. మునిసిపల్ మేనేజర్ వెంకట్రావు, మునిసిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ యక్కటి హనుమాన్ ప్రసాద్, మెప్మా సిటి మిషన్ మేనేజర్ ఎంఎం జ్యోత్స్న తదితరులున్నారు.



సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ పి.వెంకటనారాయణ

## ఖాళీ స్థలాలపై మునిసిపల్ అధికారులు శ్రద్ధ పెట్టాలి

**పొన్నూరు, సెప్టెంబర్ 1,ప్రభాతవార్త:** ఖాళీ స్థలాలపై మునిసిపల్ అధికారులు శ్రద్ధ కొరవడిందని పట్టణ పౌరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖాళీ స్థలాలలో పిచ్చిమొక్కలు, ముళ్ళపొదులు పెరిగి పక్కనున్న గృహాల వారికి ఇబ్బందులు కలుగజేస్తున్నాయని పలు గృహ



యజమానులు చెప్తున్నారు. ఇటీవల జోరుగా వర్షాలు కురుస్తుండడంతో పట్టణంలోని ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు బాగా పరిగిపోయాయి. వీటి ద్వారా దోమలు, గాజుపురుగులు, బొచ్చు పురుగులు పక్కనున్న తమ ఇండ్లలోకి వచ్చి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయని ప్రజానీకం వాపోతున్నారు. పట్టణంలోని 26వ వార్డు హెచ్‌టి కాన్వెంట్ పక్క సందులోని ఖాళీ స్థలాలు అడవులను తలపిస్తున్నాయి. ఇదే తరహాలో పట్టణంలోని విద్యానగర్, నేతాజీనగర్, భావనగర్ కాలనీ, నిడుబ్రోలులో పలు ప్రాంతాల్లోని ఖాళీ స్థలాలు ఈ విధంగా అడవులను తలపిస్తున్నాయని ప్రజానీకం చెప్తున్నారు. ఇప్పటికైనా మునిసిపల్ అధికారులు స్పందించి ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేసి శుభ్రపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా పూజలు అందుకుంటున్న గణనాధులు

**యడ్లపాడు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వివిధ గ్రామాలలో గణపతి నవరాత్రులను ఘనంగా బుధవారం ప్రారంభించారు. రోజువారీ పూజలను గణనాధులు అందుకుంటున్నారు. భక్తులు తమకు తోచిన విధంగా వివిధ రకాల ప్రసాదములను సమర్పించి స్వామివారిని భక్తిశ్రద్దలతో కొలుస్తున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వాటర్ ప్రూఫ్ మ ండపాలను ఏర్పాటుచేసి వాటిల్లో వివిధ రకాల రంగులతో మరియు విద్యుత్ దీపాలతో అకర్షణీయంగా వాటినితీర్చిదిద్దారు. ఉదయం సాయంత్రం భక్తులువిచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మండపాల వద్ద భారీగా విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తులకు ప్రసాదాల పంపిణీ నిర్వహించుతున్నారు. ప్రతి గ్రామంలోను భారీగా చలువ పందిర్లు వేసి గణనాధులకు ప్రత్యేక పూజలు, కార్యక్రమాలను నిర వ్రహిస్తున్నారు.



## తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన ఉపాధ్యాయులు

**యడ్లపాడు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** స్థానిక తహశీల్దార్ నాగమల్లేశ్వరరావుకు మండల యూటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు గురువారం సాయంత్రం కార్యాలయం వద్ద నల్లబ్యాడ్జీలు ధరించి నిరసనలు తెలిపి అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేసారు. ఈ స ందర్భంగా వారు వివరిస్తూ సిపిఎస్ విధానం రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానం పునరుద్దరించాలని గడిచిన కొన్ని సంవత్స రాలుగా రాష్ట్రంలో అనేక అందోళనలు జరుగుతున్నాయని, సిపిఎస్ విధానం అమలులోకి వచ్చిన సెప్టెంబర్ ఒకటవ తేదీన సిపిఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు విద్రోహ దినంగా పరిగణిస్తున్నారని, అనేక రూపాలలో తమ అందోళన అవేదన తెలియజేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూటిఎఫ్ అధ్ యక్షుడు ఎస్ఎమ్ ఈసా, జిల్లా కౌన్సిల్ సభ్యుడు చింతయ్య, మండల ప్రదాన కార్యదర్శి చాన్‌బాషా, నాయకులు పి రాజు, ప్రకాష్, గుఫ్‌తా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవిద్య మిత్రమండలి ఆధ్వర్యంలో ఇద్దరు విద్యార్థులకు ఆర్థిక సహాయం

**చిలకలూరిపేట, సెప్టెంబరు1, ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన శ్రీ విద్యమిత్రమండలి ఆధ్వర్యంలో ఇద్దరు విద్యార్దులకు ఆర్దిక సహాయం అందించారు. పట్టణానికి చెందిన తాడిమళ్ల విజయ్‌కుమార్‌గారి కుమారుడు మహేష్‌బాబుకు రూ 10వేలు, అదేవిధంగా ఉన్నవ గ్రామానికి చెందిన కాకుమాను పార్ధసారధి, శైలజగార్ల కుమార్తె గాయత్రికి బిటెక్ చివరి సంవత్సరం చదువు నిమిత్తం రూ 10వేలు ఆర్థిక సహాయం అధ్యక్షురాలు శ్రీమతి మర్రిలలిత అందించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బి నాగలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా వినాయకచవితి వేడుకలు

**చిలకలూరిపేట, సెప్టెంబరు1, ప్రభాతవార్త:** పట్టణంలో, మండంలో ఘనంగా, వైభవంగా వినాయకచవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మెయిన్‌బజార్, చలివేంద్రం బజార్, మార్కెట్ సెంటర్, పొట్టి శ్రీరాములు వీధి, చౌత్రాసెంటర్, సుబ్బయ్యతోట, గుండయ్యతోట, గాంధీపేట, పెద్దరథం సెంటర్, కళామందిర్ సెంటర్, పండరీపురం, పురుషోత్తమపట్నం , పద్మశాలిపేట, పాటిమీద, బ్రహ్మంగారి గుడి వీధి, హనుమాయమ్మ సత్రంలో, మండలంలోని 15 గ్రామాలలో వినాయకుని విగ్రహాలు పెట్టి ప్రజలు భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు. ముఖ్యంగా పట్టణంలోని షరాబ్ బజారులో ప్రతి సంవత్స రం వినూత్నంగా వినాయకుడిని తయారుచేయుట గోల్డెన్ యూత్, గణేష్ ఉత్స వకమిటీ ఆధ్వర్యంలో జరుగుతుంది. గత 27 సంవత ్స రాలుగా రకరకాలుగా గణేషుని ప్రత్యేకంగా తయారుచేయించడం వారికి ఆనవాయితి దీనిలో భాగంగా ఈ సంవత్స రం లక్ష లక్ష్మీకాలసులతో సువర్ణ లక్ష్మీ గణపతిని వారు తయారుచేయించారు. సువర్ణ లక్ష్మీగణపతిని దర్శించుకోవటానికి పట్టణం, చుట్టుప్రక్కల గ్రామాలనుంచి ప్రజలు వేలసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్ధప్రసాదాలను గైకొన్నారు. అదే విధంగా పట్టణంలోని అన్ని వీధులలో వినాయకుని మండపాలముందు, విద్యుత్ దీపాలతో రంగ రంగ వైభవంగా పందిళ్లువేసారు. ఒకరిని మించి ఒకరు గణేష్ విగ్రహాల ఎర్పాటులో పోటీపడ్డారు. రాత్రి సమయాలలో ప్రజలంతా పట్టణంలోని ప్రధాన వీధులలో ఉన్న అన్ని పందిళ్లలోని విఘ్నేశ్వర స్వాములను దర్శించుకుంటున్నారు. మండలంలో కూడా అన్ని గ్రామలలో గ్రామకమిటీల ఆధ్వర్యంలో వినాయకచవితి వేడుకలను భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు.



## ఆరాఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి క్రికెట్‌పోటీలు

**చిలకలూరిపేట, సెప్టెంబరు1, ప్రభాతవార్త:** మండలంలోని మద్దిరాల గ్రామంలో ఆరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఛైర్మన్ షేక్ మస్తాన్ సారధ్యంలో రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలకు గురువారం బహుమతులను నరసరావుపేట యంపి లావు శ్రీకృష్ణదేవరాయలు, కృష్ణా, యన్‌టీఆర్ జిల్లాల రీజినల్ కోఆర్ి ్డనేటర్, చిలకలూరిపేట మాజీ శాసనసభ్యుడు మర్రి రాజశేఖర్‌లు పాల్గొని అందచేశారు. మొదటి బహుమతిగా ట్రోఫీతో పాటు రూ లక్ష నగదు అందచేశారు. రెండవబహుమతిగా రూ 75వేలు, 3వ బహుమతిగా రూ 50వేలు, నాలుగవ బహుమతిగా రూ25వేలు అందచేశారు.



## మిట్టపాలెంలో గణేషుని లడ్డు వేలంపాట

**చిలకలూరిపేట, సెప్టెంబరు1, ప్రభాతవార్త:** మండలంలోని మిట్టపాలెం గ్రామంలో గ్రామ యువత ఆధ్వర్యంలో గణేష్ ఉత ్స వాలని అతి వైభవంగా నిర్వహించారు. కాగా గురువారం గణేష్ లడ్డును వేలంపాట నిర్వహించగా యువకులు లడ్డు దక్కించుకోవటానికి పోటీపడ్డారు. చివరకు బండికట్ల నాని రూ36వేలకు స్వామి వారిని వేలంపాటలో దక్కించుకొని మేళతాళాలతో ఇంటివద్దకు తీసుకుని వెళ్లారు. అనంతరం ఆ లడ్డు ప్రసాదాన్ని గ్రామ ప్రజలందరికి పంచిపెట్టారు.

## సందెపూడిలో తెదెపా ఆధ్వర్యంలో బాదుడే బాదుడు కార్యక్రమం

**యడ్లపాడు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** మండల పరిధిలోని సందెపూడి గ్రామంలో గురువారం సాయంత్రం తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అధ్వర్యంలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించుతూ ఇంటింటికి కరపత్రాలను




ఇస్తూ, ప్రజలపై ప్రభుత్వం వేసిన భారాన్ని, పెంచిన ధరలను, ప్రజలకు వివరిస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ప్రసంగిస్తూ నేడు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై పెనుభారాన్ని మోపుతుందని, సామాన్య మానవుడు ప్రస్తుత పరిస్తితులలో జీవనం సాగించే పరిసి ్తతులు లేవని, దీనిని ప్రజలు గుర్తించి రానున్న రోజులలో ప్రభుత్వానికి గట్టి బుద్దిచెప్పాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముద్దన నాగేశ్వరరావు, గ్రామ సర్పంచ్ మద్దినీడు శివరామకృష్ణ, కందిమల్ల రఘురామారావు, మద్దూరి వీరారెడ్డి, మద్దినీడు సుబ్బారావు, పోపూరి వెంకయ్య తదితర గ్రామ మండల స్దాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిపియస్ రద్దుకొరకు రాష్ట్ర వ్యాప్త నిరసన

**చిలకలూరిపేట, సెప్టెంబరు1, ప్రభాతవార్త:** సిపియస్ రద్దుకై రాష్ట్ర వ్యాప్త నిరసనలో భాగంగా చిలకలూరిపేట పట్టణంలో ప్రాంతీయ శాఖల ఆధ్వర్యంలో నరసరావుపేట సెంటర్ వద్దనున్న అంబేద్కర్ విగ్రహం వద్ద యస్‌టియు నాయకులు నల్లబ్యాడ్జిలు దరించి నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్బంగా రాష్ట్ర కార్యదర్శి పోటు శ్రీనివాసారావు మాట్లాడుతూ ఎన్నికల హమీలో భాగంగా ప్రభుత్వం వారంలో సిపియస్ రద్దుచేస్తానని హమి ఇచ్చి 3 సంవత్స రాలు దాటినా కమిటీలతో కాలయాపన చేయడం దారుణమనిఅన్నారు. హమీ ఇవ్వకుండానే చత్తీస్‌ఘడ్, రాజస్దాన్ ప్రభుత్వాలు సిపియస్ రద్దుచేసాయని ఈ సందర్బంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్‌టియు రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు కె కోటేశ్వరరావు, ప్రాంతీయ సంఘాల నాయకులు వినుకొండ అక్కయ్య, మేకల కోటేశ్వరరావు, షేక్ జమీర్‌భాష, యన్ కాలేష, పి సాగర్‌బాబు, వెంకటస్వామి, అట్లూరి శ్రీనివాసరావు, సోమ్లానాయక్, జయప్రకాష్, హనుమంత నాయక్, రజియాబేగం, అనీస్, జహీరాబేగం, టి రాజేష్, అనంతలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.



## శంకరభారతీపురం స్కూల్‌కు రూ.3 కోట్ల 50 లక్షలతో మౌలిక వసతులు

**నరసరావుపేట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** లింగంగుంట్ల శంకరభారతీపురం స్కూల్‌ను రూ.3 కోట్ల 50 లక్షలతో నాడు – నేడు పథకంలో భాగంగా మౌలిక వసతులు, అదనపు తరగతి గదులు, ఓవర్‌హెడ్ ట్యాంక్, మరుగుదొడ్లు, బ్లాక్ బోర్డ్స్ వంటివి ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి తెలియజేశారు. గురువారం నాడు – నేడు సెకండ్ ఫేజ్‌లో భాగంగా నిర్మించే అదనపు తరగతి గదులకు ఎమ్మెల్యే గోపిరెడ్డి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. 1200 మంది విద్యార్థులతో ఉమ్మడి గుంటూరు జిల్లాలో బెస్ట్ స్కూల్‌గా శంకరభారతీపురం హైస్కూల్ కొనసాగుతుందన్నారు. ఉన్నత విద్యా ప్రమాణాలను మరింత మెరుగ్గా విద్యార్థులకు ఉపాధ్యాయులు అందించాలని ఆయన సూచించారు. నియోజకవర్గంలో మొట్టమొదటిసారిగా జూనియర్ కళాశాలను శంకరభారతీపురం హైస్కూల్‌కు మంజూరు చేస్తామన్నారు. అదే విధంగా అంతర్జాతీయంగానూ మంచి ఉపాధి అవకాశాలను అందించే సిబిఎస్ఇ సిలబస్‌ను శంకరభారతీపురం స్కూల్ నుండే ప్రారంభించేందుకు ప్రభుత ్వం నిర్ణయించిందన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రూ.3 కోట్ల 50 లక్షలను ఒక్క శంకరభారతీపురం పాఠశాలకు కేటాయించడం నిజంగా ఒక రికార్డు అని, ముఖ్యమంత్రికి విద్య పట్ల ఎంత శ్రద్ధ ఉందో దీనిని బట్టి అర్థమవుతుందన్నారు. ప్రభుత్వం విప్లవాత్మక మార్పులను విద్యలో తీసుకువస్తుందన్నారు. ఉపాధ్యాయులు అందుకు తగిన విధంగా స్పందించి తమవంతుగా మంచి ఫలితాలను పదవ తరగతిలో తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం బివిఎల్ వరప్రసాద్, పార్టీ నాయకులు పొన్నపాటి విజయ్, ఎంపిపి మూరబోయిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## దుర్గిలో 4న ఉచిత కంటి వైద్యశిబిరం

**దుర్గి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** దుర్గి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 4వ తేదీ ఆదివారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ చాట్ల శాంత రమేష్ తెలిపారు. నర్స రావుపేటకు చెందిన డాక్టర్ రామలింగారెడ్డి మ్యాథ్స్ విజన్ కంటి ఆస్పత్రి ఆధ ్వర్యంలో జరిగే వైద్యశిబిరంలో దుర్గి మండలంలోని కంటి సమస్యలున్నవారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిబిరానికి వచ్చే రోగులు ఆధార్‌కార్డులు, ఫోన్ నెంబరు, ఆరోగ్యశ్రీ కార్డు వెంట తెచ్చుకోవాలన్నారు. అవసరమున్న రోగులకు ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహిస్తానన్నారు.

## నల్లబ్యాడ్జిలతో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

**దుర్గి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** సిపియస్ రద్దు కోరుతూ యఫ్ఏయఫ్‌టిఇ ఉపాధా ్యయ సంఘం పిలుపుమేరకు దుర్గి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధా ్యయులు తమ సంఘీభావం తెలుపుతూ నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు.

## అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య

**విజయపురిసౌత్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** అప్పుల బాధ తాళలేక ఉరి వేసుకొని రైతు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మాచర్ల మండలం కొప్పునూరు గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. వివరాలలోకి వెళ్తే. కొప్పునూరు గ్రామానికి చెందిన కౌలు రైతు మేకల నాగరాజు (32) ఏడు ఎకరాలను కౌలుకు తీసుకొని మిర్చి పంట వేశాడు. పంట పండాక సుమారు రూ.15 లక్షల నష్టం వాటిళ్ళడంతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. సమాచారం తెలుసుకున్న విజయపురిసౌత్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## వాడవాడలా గణేష్ మహోత్సవాలు

**కారంపూడి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** మండలంలో వాడవాడలా గణేష్ మహోత్స వాలు బుధవారం ఘనంగా జరిగాయి. కారంపూడిలోని ఇందిరానగర్ కాలని, సిపిఐ ఆదినారాయణ కాలనీ, ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో 45వ సంవత్స రం గణేష్ ఉత్స వాలు అంగరంగ వైభవంగా జరిగాయి. పేట సన్నిగండ్ల, చింతపల్లి, పెద్దకొదమగుండ్ల, నరమాలపాడు, ఒప్పిచర్ల గ్రామాలలో గణేష్ మహోత్స వవేడుకలు జరిగాయి. భక్తులు గణేష్ మహరాజుకు పత్రితో అలంకరణ చేసి పూజలు చేశారు. వినాయక స్వామి పలువురు దంపతులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న వారికి కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఇందిరా నగర్ కాలనీలో జరిగిన వేడుకలలో శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి ట్రస్టుబోర్డు ఛైర్మన్ చల్లా ప్రసాదరావు, వైసిపి యువజన విభాగం అధ్యక్షులు చిలుకూరి చంద్రశేఖర్‌రెడ్డి, చల్లా శ్రీనివాసరావులు పాల్గొనగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ మహోత్స వ వేడుకలలో కజ్జం చిన ఆంజనేయులు, రామకృష్ణ, సూరె కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## అధ్వాన్నంగా తారరోడ్డు పట్టించుకోని అధికారులు

### కుంటను తలపిస్తున్న గుంతలు

**కారంపూడి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** మండలంలో రహదారులు అధ్వాన్నంగా మారాయి. కారంపూడి నుంచి నరమాల గ్రామం వరకు నర్స రావుపేట రహదారిలో పేట సన్నిగండ్ల వరకు సిపిఐ ఆదినారాయాణ కాలనీలో తార రోడ్డు గుంతలుగా ఏర్పడ్డాయి. స్టేట్‌బ్యాంక్ సమీపంలో గుంతలు కుంటలను తలపిస్తున్నాయి. దీంతో వాహనదారులకు, పాదాచారులకు తీవ్ర ఇబ్బందిగా మారింది. ఆర్ అండ్‌బి అధికారులు గతంలో తాత్కాలిక మరమత్తులు చేపట్టినా ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లు అధ్వాన్నంగా మారాయి. అధికారులు రోడ్ల నిర్మాణం చేపట్టటంలో పూర్తిగా విఫలమయ్యాయని పేర్కొంటున్నారు. వాహనదారులకు ఇబ్బందికరంగా ఉంది. ఎదురుగా వస్తున్న వాహనాలతో ప్రమాదాలు సంబవిస్తున్నాయని వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకొని నూతన తారరోడ్డు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

**రూ. 3కోట్లతో ప్రతిపాదనలు.. ఆర్ అండ్ బి జెఇ రామారావు**

నూతన తారరోడ్డు నిర్మాణానికి రూ. 3కోట్లతో ప్రతిపాదనలు పంపినట్లు ఆర్ అండ్ బి జెఈ రామారావు ప్రభాతవార్తకు తెలిపారు. నిధులు మంజూరైన వెంటనే మండలంలో తారరోడ్డు నిర్మాణ పనులు ప్రారంబిస్తామన్నారు.

## గణేష్‌రెడ్డి మృతి బాదాకరం.. పిఆర్కే

**మాచర్ల టౌన్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** వినాయకుని నిమజ్జన కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం నిమజ్జనం చేసి తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో యాక్సి డెంట్ అయి మున్సి పల్ వైస్ ఛైర్మన్ కుమారుడు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారంగా పట్టణంలోని మున్సి పల్ వైస్ ఛైర్మన్ బోయ రఘురామిరెడ్డి కుమారుడు గణేష్‌రెడ్డి (18) బుధవారం జరిగిన వినాయక చవితి సందర్భంగా పట్టణంలోని 25వ వార్డులో ఘనంగా వినాయకుని పూజలు నిర్వహించారు. గురువారం ఉదయం పలువురు కలిసి నాగార్జున సాగర్ కుడికాలువలో వినాయకుని నిమజ్జనం చేసిన అనంతరం తిరిగి వస్తుండగా జరిగిన బైకు యాక్సి డెంట్‌లో గణేష్‌రెడ్డి కింద పడటంతో తీవ్రంగా దెబ్బలు తగిలాయి. దీంతో స్థానికులు గణేష్‌రెడ్డిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించటంతో వైద్యులు పరిశీలించి అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. పోస్టుమార్టం అనంతరం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైసిపి రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలు హుటాహుటిన బోయ రఘురామిరెడ్డి ఇంటికి వెళ్ళి మృతదేహాన్ని సందర్శించి వివరాలడిగి తెలుసుకుని కుటంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. గణేష్‌మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ ఛైర్మన్ తురక కిషోర్, వైస్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు,కౌన్సి లర్లు, యార్డు ఛైర్మన్, మాజీ ఛైర్మన్‌లు, కమీషనర్ రమణబాబు, పలువురు అధికారులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సాయంత్రం అంతిమ యాత్రలో పెద్ద ఎత్తున ప్రజలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



గణేష్‌రెడ్డి అంతిమ యాత్రలో పాల్గొన్న పిఆర్కే, పివిఆర్‌లు

## టిప్పర్ ఢీకొని ఒకరికి గాయాలు

**దుర్గి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** టిప్పర్ ఢీకొని ఒకరికి గాయాలైన సంఘటన ధర్మవరం ఆర్చీ సమీపంలో గురువారం జరిగింది. దుర్గి వనముకు చెందిన మోతుకూరి శ్రీనివాసరావు ఆర్చీ సమీపంలో తోపుడు బండిపై పండ్ల వ్యాపారం చేసుకొని జీవిస్తున్నాడు. త్రాగునీటి కోసం ఎదురుగా ఉన్న పంపు వద్దకు వెళ్లాడు. ఆ సమయంలో శ్రీనివాసరావును టిప్పర్ ఢీకొట్టింది. తీవ్ర గాయాలవ్వటంతో స్థానిక ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కు నర్స రావుపేటకు తరలించారు.



## పురావస్తుశాఖ సిబ్బందికి యూనిఫాం లేదా ...?

### - ఏళ్ళ తరబడి ఇక్కడే సుదీర్ఘకాలంగా పని చేస్తున్న సిబ్బంది

**విజయపురిసౌత్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** పురావస్తుశాఖ సిబ్బంది కి వారి వృత్తి రీత్యా యూనిఫామ్ కింద కేంద్ర పురావస్తు శాఖ ప్రతి సంవత్స రం జూలై నెలలో రూ.5వేలు చెల్లిస్తుంది. కానీ ఇక్కడ పని చేసే పురావస్తు శాఖ సిబ్బంది కొందరు వారికి నచ్చిన విధంగా జీన్స్, టీ షర్ట్ ధరించి ఎప్పుడు పడితే అప్పుడు రావటం వారి వంతు అయ్యింది. ఏదో ఎప్పుడో ఉన్నతాధికారులు వస్తే కాని యూనిఫామ్ వెయ్యరు, వేస్తున్నారో కూడా ఖచ్చితంగా చెప్పలేని పరిస్థితి. నాగార్జునకొండ గార్డెన్ ఫోర్మన్ కార్యాలయంలో గడ్డి పూర్తిగా ఎండిపోయింది. సరైన మొక్కలు లేవు. అసలు పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. మచ్చుకు చూద్దామన్న పచ్చదనమే కరువైంది. ఏదో వచ్చాము కూర్చున్నాం...వెళ్తున్నాం అన్నట్టు వ్యవహరిస్తున్నారు ఇక్కడి సిబ్బంది. ఏళ్ళ తరబడి ఒకే చోట కొలువు చేయటంపై పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ ఎవరు అధికారి...ఎవరు ఏంటి...సిబ్బంది తెలియక చర్చించుకోవటం పర్యాటకుల వంతైంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని పర్యాటకులు కోరుతున్నారు.




# హాంకాంగ్‌పై గెలుపుతో సూపర్‌ఫోర్‌లోకి భారత్

## 40 పరుగుల తేడాతో హాంకాంగ్ జట్టు ఓటమి

## మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్‌గా సూర్యకుమార్ యాదవ్

**దుబాయి:** ఆసియాకప్ 2022 సూపర్‌ఫోర్‌లోకి భారత్ ఎంట్రీ ఇచ్చింది. హాంకాంగ్‌తో దుబాయ్‌వేదికగా ముందు రోజు రాత్రిజరిగిన మ్యాచ్‌లో 40 పరుగుల తేడాతో విజయం సాధించిన భారత్ జట్టు గ్రూప్‌ఎలో టాప్‌లో నిలిచింది. తద్వారా సూపర్‌ఫోర్‌లోకి ప్రవేశించింది. ఈ గ్రూప్‌లోనే ఉన్న పాకిస్థాన్, హాంకాంగ్ టీమ్స్ ఇక మిగిలిన ఒక్క సూపర్‌ఫోర్ బెర్త్‌కోసంశుక్రవారం పోటీపడుతున్నాయి. గ్రూప్‌బినుంచి ఆఫ్ఘనిస్తాన్ ఇప్పటికే సూపర్‌ఫోర్‌లో అడుగుపెట్టగా ఆ గ్రూప్‌లో మిగిలిన ఒక బెర్త్‌కోసం శ్రీలంక, బంగ్లాదేశ్‌లు గురువారం ఢీకొడుతున్నాయి. ఈమ్యాచ్‌లో సూర్యకుమార్ యాదవ్ 68 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. 26 బంతుల్లో ఆరుఫోర్లు, ఆరుసిక్స్‌లు సాధించాడు. విరాట్‌కోహ్లీ 59 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. 44 బంతుల్లో ఒకఫోర్, మూడుసిక్స్‌లు కూడా సాధించి మెరుపు అర్ధసెంచరీలు సాధించారు. దీనితో సూర్యకుమార్‌యాదవ్ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. తొలుత టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌చేసిన టీమిండియా రెండు వికెట్ల నష్టానికి 192 పరుగులు భారీ స్కోరుచేసింది. కోహ్లీ, సూర్య జోడి మూడో వికెట్‌కి అజేయంగా 42 బంతుల్లోనే 98 పసరుగులు భాగస్వామ్యం చేసారు. చివరి ఓవర్‌వేసిన హాంకాంగ్ బౌలర్ హరూన్ బౌలింగ్‌లో సూర్యకుమార్‌యాదవ్ వరుసగా ఆరు, ఆరు, ఆరు, జీరో, ఆరు రెండు బాది 26 పరుగులు సాధించాడు. 193 పరుగుల లక్ష్యఛేదనలో హాంకాంగ్ ఓపెనర్లు నిజాఖత్‌ఖాన్ పది, యాసిమ్ తొమ్మిది, తక్కువ స్కోరుకే ఔట్ అయ్యారు. మూడో నెంబరులో వచ్చిన బాబర్ హయత్ 41పరుగులుచేసాడు.

రవీంద్రజడేజా ఔట్‌చేయడంతో హాంకాంగ్ ఒత్తిడికి లోనయింది. కాసేపు క్రీజులో నిలిచినకించిత్షఆ 30 పరుగులు, జీషన్ 26 పరుగులతో నిలిచారు. స్కాట్ నాటౌట్‌గా ఎనిమిది బంతుల్లో రెండుఫోర్లు, ఒక సిక్స్ సాధించాడు. జట్టుస్కోరును అనూహ్యంగా 150 దాటించారు. చివరకు హాంకాంగ్ టీమ్ 152,/5కేపరిమితం అయింది. భారత బౌలర్లలో భువనేశ్వర్, అర్షదీప్‌సింగ్, జడేజా, ఆవేశ్‌ఖాన్‌చొరో వికెట్‌తీసారు. నిజాఖత్‌ని రవీంద్రజడేజా ఫస్ట్‌లోనే రనౌట్‌చేసాడు.




# హిట్‌మ్యాన్ ప్రపంచరికార్డ్

**దుబాయి:** భారత కెప్టెన్ రోహిత్‌శర్మ అంతర్జాతీయ టి20ల్లో అరుదైన రికార్డుసాధించాడు. ఆసియాకప్‌లోభాగంగా హాంకాంగ్‌తోజరిగిన మ్యాచ్‌లో 13 బంతుల్లోనే 21 పరుగులుచేసిన రోహిత్‌శర్మ అంతర్జాతీయ టి20ల్లో 3500 పరుగుల మార్క్‌ని అందుకున్న తొలిక్రికెటర్‌గా నిలిచాడు. 2007నుంచి అంతర్జాతీయ టి20లకు ప్రాచుర్యం లభించగా ఇప్పటివరకూ ఏక్రికెటర్ ఈమార్కు అందుకోలేదు. ఇంటర్నేషనల్ టి20ల్లో ఇప్పటికే అత్యధిక పరుగులుచేసిన బ్యాటర్‌గా రోహిత్‌శర్మ 3520 పరుగులతో టాప్‌లో ఉన్నాడు. 2007నుంచి బుధవారం వరకూ 134 మ్యాచ్‌లు ఆడిన హిట్‌మ్యాన్ 139.84 స్ట్రైక్‌రేట్‌తో 32.00 సగటుతో ఈ రికార్డుసాధించాడు. ఇందులో నాలుగు సెంచరీలు, 27 అర్ధశతకాలున్నాయి. రోహిత్‌శర్మ తర్వాత అత్యధికపరుగులుచేసిన బ్యాటర్లుగా మార్టిన్ గప్టిల్ 3497, విరాట్‌కోహ్లీ 3402 టాప్ మూడుస్థానాల్లో ఉన్నారు. 2007లో అంతర్జాతీయ క్రికెట్‌లో ఎంట్రీ ఇచ్చిన రోహిత్‌శర్మ 45 టెస్టుల్లో 3137 పరుగులు, 233 వన్డేల్లో 9376 పరుగులుచేసాడు. ఇందులో నాలుగు డబుల్‌సెంచరీలు ఉండగా 37 సెంచరీలు, 59 అర్ధశతకాలున్నాయి.




# కిశోర్‌కుమార్ బంగ్లాలో కోహ్లీ రెస్టారెంట్

**ముంబయి:** ఆసియాకప్ 2022లో బిజీగా ఉన్న టీమిండియా స్టార్ విరాట్‌కోహ్లీ త్వరలోనే రెస్టారెంట్ ఒకటి ప్రారంభిస్తున్నాడు. ముంబై ప్రాంతంలో బాలివుడ్ లెజెండరీ సింగర్‌కిషోర్‌కుమార్‌కు చెందిన భవనంలో ఈరెస్టారెంట్ ఏర్పాటుచేస్తున్నాడు. కిశోర్‌కుమార్‌కు చెందిన బంగ్లాలోని గౌరీకుంజ్‌పోర్షన్‌ను విరుష్క దంపతులు ఐదేళ్లపాటు లీజుకు తీసుకుంటున్నారు. విరాట్‌కోహ్లీ తన జెర్సీ నెంబర్18ను వన్8 కమ్యూన్‌పేరిట తన స్వస్థలం ఢిల్లీతోపాటు కోల్‌కత్తా, పూణెల్లో రెస్టోబార్స్ ఏర్పాటుచేసాడు. తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్‌లో జుహు, ముంబై, కమింగ్‌సూన్ అంటూ హ్యాష్‌ట్యాగ్‌జతచేసాడు. రెస్టారెంట్ ఏర్పాటుకు సంబంధించి లీజు, ఇతర పనులను కోహ్లీ లీగల్ అతారిటీ సెల్ దగ్గరుండి పర్యవేక్షిస్తోంది. కోహ్లీప్రారంభించే రెస్టారెంట్‌పై మరింత అప్‌డేట్ ఇస్తామని చెపుతున్నాడు. వన్8 బ్రాండ్‌పేరిట ఇప్పటికే క్లాత్‌షూస్ ఆతిథ్యరంగాల్లో పెట్టుబడులు పెట్టి మంచి లాభాలు తీస్తున్నాడు. ఇటీవలే వ్రాంగ్ బ్రాండెడ్‌కంపెనీ క్లోతింగ్ యాక్సెసరీలపలు బ్రాండ్లలోకోహ్లీ పెట్టుబడులుపెట్టాడు. కిశోర్‌కుమార్ బంగ్లాలో రెస్టారెంట్‌ప్రారంభించాలన్న కోహ్లీ ఆలోచనను కొందరుప్రశంసించారు. ఇప్పటికే ఈ బంగ్లాకు ఐకానిక్ బంగ్లా అనిపేరుంది.

కిశోర్‌కుమార్ ఇక్కడి చెట్లకు పలుపేర్లుకూడా పెట్టానని ఆయనే స్వయంగా ఒక ఇంటర్వ్యూలో చెప్పాడు. ఆయన వాడిన వింటేజ్ కార్లు, వస్తువులు ఇక్కడిమ్యూజియంలో ఉన్నాయి. ఆయన కుమారుడు అమిత్‌కుమార్ తన కుటుంబంతో ఇక్కడే ఉంటున్నాడు.



# మళ్లీ బెంచ్‌కే రిషబ్‌పంత్ పరిమితం!

**న్యూఢిల్లీ:** టీమిండియాయువకిశోరం రిషబ్‌పంత్ ఆసియాకప్ 2022 టోర్నీకి రెగ్యులర్ వికెట్‌కీపర్‌గా వచ్చినా జట్టు సమతూకంకోసం ఫినిషర్‌కోటాలో వెటరన్ వికెట్‌కీపర్ దినేశ్‌కార్తీక్‌కు మేనేజ్‌మెంట్ వరుస ఛాన్స్‌లు ఇస్తోంది. ఈకారణంతోనే పాక్‌తో మ్యాచ్‌కు పంత్‌ను పక్కనపెట్టినట్లు తేలింది. తర్వాత హాంకాంగ్‌మ్యాచ్‌కు ఛాన్స్ ఇచ్చినా ఆతడికి బ్యాటింగ్ అవకాశం రాలేదు. సూపర్‌ఫోర్‌దశ మ్యాచ్‌లకు ముందు హార్ధిక్ పాండ్యా గాయాలబారిన పడకూడదనే లక్ష్యంతో హాంకాంగ్‌పై పంత్‌కు అవకాశం ఇచ్చిటన్లు జట్టుకెప్టెన్ రోహిత్‌వర్మ చెప్పాడు. ఈతరుణంలో సూపర్‌ఫోర్ మ్యాచ్‌లకు ముఖ్యంగా పాక్‌లాంటి జట్టుతో మళ్లీ తలపడాల్సి వేస్తే పంత్‌కు ఛాన్స్ ఇస్తారా లేక హార్ధిక్ ఎంట్రీతో ఆతడిని మళ్లీ బెంచ్‌కేపరిమితంచేస్తారా అన్న చర్చ ప్రస్తుతం దుబాయిక్రికెట్‌వర్గాల్లో ఎడతెగనిచర్చగా కొనసాగుతోంది. పంత్‌కు తప్పక ఛాన్స్ ఇవ్వాల్సిందేనని కొందరు వాదిస్తుంటే లేదు డికెను కొనసాగించడమే మంచిదని నెట్‌లో ఇలా పోస్టులు వెల్లువెత్తుతున్నాయి. సూపర్‌ఫోర్‌లో టీమిండియా దెబ్బతిన్న దాయాది పాక్‌ను మరోసారి ఢీకొట్టాల్సి ఉంటుంది. బంగ్లాదేశ్, శ్రీలంకలాంటిజట్లకు షాకిచ్చిన ఆఫ్ఘనిస్తాన్‌తోకూడా తలపడాలి. ఈపరిస్థితుల్లో డీకెను పక్కనపెట్టి పంత్‌కకు ఛాన్స్ ఇచ్చే సాహసం టీమిండియా మేనేజ్‌మెంట్ చేయబోదని అంచనా. ఇద్దరినీ జట్టులోకి తీసుకుంటే బౌలింగ్‌పై ప్రభావం ఉంటుంది. దీనితో మరోసారి పంత్ బెంచ్‌కే పరిమితం కావాల్సి ఉంటుంది.

# ఇర్ఫాన్‌పఠాన్ రికార్డు బ్రేక్‌చేసిన జడేజా

దుబాయి: భారత్ జట్టులో స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్రజడేజా అరుదైన ఘనత సాధించాడు. మాజీ పేసర్ ఇర్ఫాన్‌పఠాన్‌రికార్డుబ్రేక్‌చేసాడు. ఆసియాకప్ టోర్నీ చరిత్రలో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్‌గా నిలిచాడు. ప్రస్తుతం ఆసియాకప్ దుబాయ్‌లో హాంకాంగ్‌తో జరిగిన గ్రూప్ ఎ మ్యాచ్‌లో జడేజా ఈ రికార్డుసాధించాడు.



ఇర్ఫాన్‌పఠాన్ ఆసియాకప్ టోర్నీలో 22 వికెట్లు తీయగా జడేజా 23 వికెట్లు తీసి ఆతడిని దాటేశాడు. ఇకూపోతే జడేజా 2010లో తన తొలి ఆసియాకప్‌టోర్నీ ఆడాడు. ఆ ఎడిషన్‌లో నాలుగు వికెట్లు తీసాడు. 2012లో ఒక వికెట్, 2014 ఎడిషన్‌టోర్నమెంట్‌లో ఏడు వికెట్లుతీసాడు. ఆ తర్వాత 2016 ఎడిషన్‌లో టి20 ఫార్మాట్‌లోజరిగితే అక్కడ కూడా మూడు వికెట్లుతీసాడు. తర్వాత 2018 లో ఏడు వికెట్లుతీసాడు. ప్రస్తుతంజరుగుతున్న ఆసియాకప్‌లో ఆతను ఇప్పటివరకూ ఒక్క వికెట్‌తీసాడు. ఇక వన్డేఫార్మాట్‌లోపఠాన్ వికెట్లు ఎక్కువ ఉంటే జడేజా, వన్డే, టి20 ఫార్మాట్లలో ఆసియాకప్‌టోర్నీలో అత్యధిక వికెట్లు తీయడం గమనార్హం. శ్రీలంకకకు చెందినమత్తయ్య మురధరన్ 30వికెట్లతో ఫస్ట్‌ప్లేస్‌లో ఉన్నాడు. అదేదేశానికి చెందిన లసిత్ మలింగ 29, రెండోస్థానంలోను, అజంతా మెండిస్ 26 వికెట్లతో మూడోస్థానంలో ఉన్నారు. ఇక పాకిస్థాన్‌కు చెందిన సయీద్ అజ్మల్ 25వికెట్లతో నాలుగోస్థానంలో ఉన్నాడు. 2010నుంచి 2022వరకూ జరిగిన ఆరు ఆసియాకప్ టోర్నీల్లో జడేజా 23 వికెట్లు తీసి ఐదో స్థానంలో ఉన్నాడు. ఆసియాకప్‌లో టీమిండియా రెండోమ్యాచ్‌లోకూడా గెలిచిన సంగతి తెలిసిందే.

# సూర్యకుమార్‌కు కోహ్లీ వంగి వంగి సలామ్!

**దుబాయి:** ఆసియాకప్‌లో హాంకాంగ్ భారత్ జట్లమధ్య జరిగిన మ్యాచ్‌లో సూర్యకుమార్ యాదవ్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. సూర్యక్రీజులోకవచ్చే సమయానికి 13 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 94 పరుగులుచేసిన భారత్ 20 ఓవర్లు ముగిసేసమయానికి 192/2గా నిలిచింది. వస్తూనే రెండుఫోర్లతో తన లక్ష్యం చాటిన సూర్య 22 బంతుల్లోనే అర్ధసెంచరీ బాదాడు. చివరి ఓవర్లలో నాలుగుసిక్స్‌లు బాదాడు. దీనితోభారత్ భారీ స్కోరుసాధించింది డెత్ ఓవర్లలో కోహ్లీ, యాదవ్‌లుకలిసి 78 పరుగులు రాబట్టారు. సూర్యబ్యాటింగ్‌ను నాన్‌స్ట్రైకర్ ఎండ్‌నుంచి చూసిన కోహ్లీ ఆతడి ఆటతీరుకు ఫిదా అయ్యాడు. దీనితో ఆతడికి వంగి సలాంచేసాడు. ఇపుడు ఈఫోటోలు నెట్టింట వైరల్ అయ్యాయి. ఐపిఎల్ 2021లో మాత్రమే ఇలాంటి సంఘటన ఎదురయింది. ఆ తర్వాత మళ్లీ హాంకాంగ్‌జట్టుతో ఆసియాకప్‌లోనే జరిగింది. హాంకాంగ్‌పై కోహ్లీతోకలిసి 98 పరుగుల అజేయ భాగస్వామ్యం చేసాడు. 44 బంతుల్లో 55 పరగులుచేసిన కోహ్లీని డామినేట్‌చేసి సూర్య ఆడాడు. మంచి ఆట తీరుచూపిన క్రికెటర్లను అభినందించడంలోముందుండే కోహ్లీ సూర్యకు వంగి నమస్కరించాడు. అబ్బా ఏం ఆడాడూ అన్నట్లుగా కోహ్లీ అభినందించాడు మ్యాచ్ తర్వాత కోహ్లీ బౌడాన్‌పై సూర్యకుమార్ స్పందించాడు.కోహ్లీతోకలిసి బ్యాటింగ్‌చేయడం ఎంతో ఆస్వాదించానని, ఇన్నింగ్స్ ముగిసాక అదే మాటకూడా చెప్పానన్నాడు. ఇద్దరం ఎప్పటికప్పుడు మాట్లాడుకుంటూ గేమ్‌ప్లాన్‌క్లియర్‌గా అమలుచేసామని, నావరకూ అనుభవం ఎంతోముఖ్యమని, కోహ్లీలా నేను ఎక్కువ టి20 మ్యాచ్‌లు కూడా ఆడలేదని, దీనితో ఆతడితో కలిసి ఆడటం ఎంతో సంతోషంగా ఉందన్నాడు.

# భారత్ ఆర్థిక వృద్ధి 13.5%

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** భారత్ కొత్త ఆర్థిక సంవత్సరం ఆరంభంలోనే 13.5 శాతం వృద్ధిని నమోదు చేసింది. గత సంవత్సరం ఇదే సమయానికి జిడిపి 20.1గా నమోదైంది. అయితే గడచిన జనవరి నుంచి మార్చి త్రైమాసికంతో పోలిస్తే 4.1 శాతం మేర వృద్ధి చెందింది. అయితే ఆర్థికవేత్తలు, విశ్లేషకులు, భారతీయ రిజర్వ్ బ్యాంకు విస్తృతంగా అంచనా వేసిన దానికంటే వాస్తవ గణాంకాలు తక్కువగా నమోదయ్యాయి. దేశ జిడిపిపై అనేక సంస్థలు అందించిన అంచనాల గణాంకాలు ఇలా ఉన్నాయి. రేటింగ్ సంస్థ ఇక్రా వృద్ధిరేటును 13శాతంగా అంచనా వేసింది. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా 15.7 శాతం, రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా 16.2శాతం, రాయిటర్స్ వార్తా సంస్థ 15.2శాతం, బ్లూమ్‌బెర్గ్ 15.3శాతంగా వృద్ధి ఉండవచ్చని గతంలో అంచనా వేశాయి. ఇదే క్రమంలో పొరుగున ఉన్న చైనా దేశం వృద్ధి కేవలం 0.4శాతంగా ఉంది. కరోనాతో అనేక రంగాలు కొంత నెమ్మదించాయి. అయితే మొదటి త్రైమాసికంలో




ముఖ్యంగా సేవల రంగంలో డిమాండ్ పుంజుకున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. వినియోగం పెరుగుతున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. ప్రజలు ఖర్చు చేసేందుకు బయటకు రావడం, దీనికి తోడు రానున్న మాసాల్లో పండుగులు ఉండడం కారణంగా డిమాండ్ మరింతగా ఊపందుకుంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం దేశంలోని తయారీ రంగంలో వృద్ధి 4.8శాతానికి దిగజారడం ఆందోళన కలిగిస్తోంది. అంతేకాకుండా ఎగుమతుల కంటే దిగుమతులు కూడా ఆందోళన కలిగిస్తున్నాయి. మరోపక్క రూపాయి విలువ పడిపోవడం డాలర్ పుంజుకోవడం దిగుమతులకు మరింత ఖరీదుగా మారుస్తోంది. ఈ క్రమంలో రిజర్వ్ బ్యాంకు వద్ద విదేశీ నిల్వలు క్రమంగా తగ్గుతున్నాయి. జిడిపి మెరుగుపడడంతో రిజర్వ్ బ్యాంకు ద్రవ్యోల్బణ నియంత్రణపై దృష్టిపెట్టగలదు. ప్రస్తుతం దేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం ఆర్‌బిఐ సంతృప్తి కరమైన స్థాయి ఆరు శాతానికి ఎగువన కొనసాగుతోంది.

# యూపిఐ పేమెంట్స్ రూ.10.73 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** ఆధునిక యుగంలో సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందుతోంది. ఈ టెక్నాలజీని ఉపయోగించి ప్రజల జీవన స్థితి గతుల్లో మార్పులు తీసుకురావడానికి ప్రభుత్వాలు ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నాయి. దీనిలో భాగంగా ప్రజాధనం వృధాకాకుండా ఉండడానికి డిజిటల్ ఇండియా పేరిట ఓ క్యాంపెయిన్‌కు శ్రీకాం చుట్టింది. దీని ద్వారా దేశంలో ప్రభుత్వ పథకాలకు సంబంధించి లబ్దిని నేరుగా లబ్ధిదారుడి ఖాతాలో జమ చేస్తుంది. ఈ పథకం విజయవంతం అవ్వడంతో పాటు, దీని ద్వారా ప్రతి రూపాయి పక్కదారి పట్టకుండా నేరుగా లబ్ధిదారుడికి చేరుతుంది. అయితే పక్కా ప్రణాళిక ప్రకారం చేయడం ద్వారానే ఈ డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ విజయవంతమైంది. ముందుగా దేశంలో ప్రతి ఒక్కరికి ప్రధాన మంత్రి జన్‌ధనన యోజన పేరుతో ఒక రూపాయి కూడా లేకుండా ఆధార్ కార్డుతో బ్యాంకు ఖాతా తెరిచే పథకానికి శ్రీకారం చుట్టింది. దీంతో దేశంలో బ్యాంకు ఖాతాలేని గ్రామీణ ప్రాంత ప్రజలు కూడా బ్యాంకింగ్ రంగం సేవలకు దగ్గరయ్యారు. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ పథకం విజయవంతమవ్వడానికి ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన ఒక కారణంగా చెప్పుకోవచ్చు. తర్వాత కీలకపాత్ర పోషించింది యునిఫైడ్ పేమెంట్స్ సర్వీసెస్ (యుపిఐ). 130 కోట్ల జనాభా ఉన్న భారత్‌లో ప్రభుత్వ పథకాల లబ్ధిని లబ్ధిదారుల ఖాతాల్లో క్షణాల్లో జమచేస్తుంటే 8 కోట్ల మంది జనాభా ఉన్న జర్మనీలో ఏదైనా ఒక పథకానికి సంబంధించిన లబ్ధిని డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా బదిలీ చేయడానికి 18 నెలల సమయం పడుతుంది. రోజుకు కేవలం లక్ష మందికి మాత్రమే ఈ పథకాన్ని చేరవేయగలుగుతున్నారు. లబ్ధిదారుల అకౌంట్ నంబర్‌ను గుర్తించి దీనిని వెరిఫై చేసుకోవడం వల్ల ఎంతో సమయం వృధా అవుతుంది. కానీ 130 కోట్ల మంది జనాభా ఉన్న భారత్‌లో విజయవంతమైన ఈ డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ పథకాన్ని ఎన్నో దేశాలు ఎడాప్ట్ చేసుకుంటున్నాయి. నగదు రహిత లావాదేవీల వైపు దేశం పయనిస్తోంది. ఈ విధానాన్ని భారత్ నుంచి ఇతర దేశాలు అలవాటుచేసుకుంటున్నాయి. డిజిటల్‌ఇండియా ద్వారా దేశ బ్యాంకింగ్ వ్యవస్థలో సమూలమార్పు రాగలిగాయి.

# వడ్డీరేట్లు పెంచిన ఐసిఐసిఐ బ్యాంకు

**ముంబై, సెప్టెంబరు 1:** ప్రైవేట్ రంగ బ్యాంకు ఐసిఐసిఐ బ్యాంకు మరోసారి తన ఖాతాదారులకు షాకిచ్చింది. రుణలపై వసూలు చేసే మార్జినల్ కాస్ట్ బేస్ట్ లెండింగ్ రేటు (ఎంసిఎల్ఆర్)ను 10 బేసిస్ పాయింట్లు పెంచింది. ఈ పెంపు వాహన, గృహఅన్ని రకాల రుణాలపై వర్తిస్తుంది. ఈ రేట్లు సెప్టెంబర్ 1 నుంచే అమల్లోకి వచ్చాయని బ్యాంకు తెలిపింది. తాజా వడ్డీరేట్ల సవరణలో రుణ గ్రహీతలపై ఇఎంఐపై భారం మరింత పెరగనుంది. తాజాగా పెంచిన పెంపుతో ఓవర్‌నైట్, ఒక నెల ఎంసిఎల్ఆర్ రేటును 7.65 శాతం నుంచి 7.75శాతానికి పెంచినట్లు బ్యాంకు వెబ్‌సైట్ తెలిపింది. దీని ప్రకారం మూడు నెలల కాల పరిమితి రుణాలపై 7.80శాతం గానూ, ఆరు నెలలకు 7.95 శాతంగా ఉండనుంది. ఇక వార్షికరుణాలపై ఎంసిఎల్ఆర్ రేటు 8.00 శాతంగా ఉంటుంది. ధరలు పెంచడం నాలుగు నెలల్లో వడ్డీరేట్లను పెంచడం ఇది నాలుగోసారి. ఇంతకుముందు జూన్, జులై, ఆగస్టులలో ధరలను సవరించింది. ఆగస్టులో బ్యాంకు తన రేట్లను 15బేసిస్ పాయింట్ల మేర పెంచింది. గతయేడాదిలో ఐసిఐసిఐబ్యాంకు వడ్డీరేట్లను రెండుసార్లు సవరించింది.



# కోకాకోలాకు కాంపాకోలా పోటీ

**ముంబై, సెప్టెంబరు 1:** వ్యాపార విస్తరణలో ముఖేష్ అంబానీ రోజురోజుకు దూసుకుపోతున్నారు. ఎందుకంటే రానున్న రోజుల్లో కోలా మార్కెట్లో ప్రవేశించేందుకు ముఖేష్ సిద్ధమవుతున్నారు. శీతాల పానీయాల బ్రాండ్ కాంపా ఒకప్పుడు దాని కాంపా కోలాతో మార్కెట్లో అగ్రస్థానంలో ఉంది. ఈ యేడాది అక్టోబర్‌లో ఇది మార్కెట్లోకి మళ్లీ తిరిగి రానుంది. ఎందుకంటే ఢిల్లీకి చెందిన ప్యూర్ డ్రింక్ గ్రూప్‌తో సుమారు రూ.22 కోట్లకు రిలయన్స్ ఈ బ్రాండ్‌నలు కొనుగోలు చేసింది. దీంతో 1977లో కోకాకోలా ఇండియా నుంచి వెళ్లిపోవడంతో ఆ కొరతను తీర్చిన కాంపా కోలా ఇప్పుడు మళ్లీ మార్కెట్లోకి వచ్చేందుకు సిద్ధమైంది. 1949లో కోకాకోలాను భారత శీతల పానీయాల మార్కెట్‌కు తీసుకొచ్చిన ప్యూర్ డ్రింక్స్ గ్రూప్, 1970లో కాంపా కోలాను ప్రారంభించింది. దీపావళికి దీన్ని భారత మార్కెట్లో తిరిగి లాంచ్ చేసేందుకు రిలయన్స్ సన్నాహాలు చేస్తోంది. రిలయన్స్ ఇండస్ట్రీస్ తన ఎఫ్ఎంసిజి వ్యాపారాన్ని మరింతగా పెంచేందుకు ప్లాన్ చేస్తోంది. ఇందుకోసం రిలయన్స్ ఇండస్ట్రీస్ శీతల పానీయాల బ్రాండ్ కాంపా కోలాను కొనుగోలు చేసింది. బ్రాండ్ ఒకప్పుడు దాని కోతా వేరియంట్ కాంపా కోలాతో మార్కెట్ లీడర్‌గా ఉండేది. ఇప్పుడు రిలయన్స్ దానిని తిరిగి మార్కెట్లోకి తీసుకురావడం ద్వారా మళ్లీ మార్కెట్లో వాటాను హస్తగతం చేసుకోవాలని నిర్ణయించుకుంది. కాంపా కోలా రాకతో మార్కెట్లో పెద్ద మార్పులు రానున్నాయి. రిలయన్స్ ఇప్పుడు ఈ డీల్‌తో కోలా మార్కెట్లోని కోకా-కోలా, పెప్సీకోలకు పోటీ ఇవ్వనుంది. లెమన్, ఆరెంజ్, కోలా అనే మూడు ఫ్లేవర్లలో కాంపా కోలాను విడుదల చేసేందుకు రిలయన్స్ సన్నాహాలు చేస్తోంది.

# జిఎస్‌టి వసూళ్లు రూ.1.40 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** దేశంలో వస్తు సేవల పన్ను వసూళ్లు జిఎస్‌టి మరోసారి రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. ఆగస్టు నెలకుగానూ రూ.1,42,612 కోట్లు వసూలైనట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ గురువారం తెలిపింది. గతేడాదితో పోలిస్తే 28శాతం వృద్ధి నమోదు కాగా, జులై నెలతో పోలిస్తే 4శాతం వృద్ధి కనిపించింది. గతేడాది ఆగస్టులో జిఎస్‌టి వసూళ్లు రూ.1,12,020 కోట్లుగా నమోదయ్యాయి. జిఎస్‌టి వసూళ్లు రూ.1.40లక్షల కోట్లపైన నమోదు అవ్వడం వరుసగా ఇది ఆరోసారి కావడం విశేషం. ఆగస్టు నెల జిఎస్‌టి వసూళ్లలో రూ.24,710 కోట్లు సిజిఎస్‌టి కాగా, రూ.30,951 కోట్లు ఎస్‌జిఎస్‌టి రూపంలో వచ్చాయి. రూ.77,782 కోట్లు ఐజిఎస్‌టి రూపంలో వసూలు కాగా, సెస్సుల రూపంలో మరో రూ.10,168 కోట్లు సమకూరినట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. కాగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తొలి ఐదు నెలల్లో రూ.7.46 లక్షల కోట్ల జిఎస్‌టి వసూలైంది. గతేడాది తొలి ఐదు నెలలతో పోలిస్తే ఈ మొత్తం 33శాతం అధికం. ఆర్థిక వ్యవస్థ తిరిగి పుంజుకుందని చెప్పడానికి ఈ అంకెలు నిదర్శనంగా కనిపిస్తున్నాయి. జిఎస్‌టి కౌన్సిల్ తీసుకున్న పలు చర్యలు, ఆర్థికవ్యవస్థ పుంజుకోవడం, భారీస్థాయిలో జిఎస్‌టి వసూళ్లకు దోహదం చేసినట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది.




# డీజిల్, ఎటిఎఫ్ ఎగుమతులపై పెరిగిన టాక్స్


**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** ఇంధన ఎగుమతులపై విధిస్తున్న 'విండ్‌ఫాల్ ప్రాఫిట్ టాక్స్'ను ప్రభుత్వం వరుసగా నాలుగోసారి సవరించింది. లీటరు డీజిల్‌పై ఎగుమతి పన్నును రూ.7 నుంచి రూ.13.5కు పెంచింది. విమాన ఇంధనం ఎటిఎఫ్ ఎగుమతిపై రూ.2 నుంచి రూ.9కి సవరించింది. దేశీయంగా ఉత్పత్తి చేస్తున్న ముడి చమురుపై విధిస్తున్న ప్రత్యేక పన్నును టన్నుపై రూ.13వేల నుంచి రూ.13,300కు పెంచింది. ఎగుమతులపై లాభాలు పెరిగిన కారణంగానే పన్నును సవరించామని ప్రభుత్వం తెలిపింది. అలాగే ఒపెక్ చమురు ఉత్పత్తి తగ్గించే అవకాశం ఉందన్న సంకేతాల నేపథ్యంలో అంతర్జాతీయంగా ధరలు పెరిగే అవకాశం ఉందని, అందుకే దేశీయ చమురు ఉత్పత్తిపై కూడా పన్నును పెంచామని తెలిపింది. అంతర్జాతీయంగా పెరిగిన ధరల కారణంగా చమురు శుద్ధి కంపెనీలు పొందుతున్న లాభాల నుంచి ఆదాయం సమకూర్చుకోవడమే లక్ష్యంగా ప్రభుత్వం జులై 1న తొలిసారి విండ్‌ఫాల్ ప్రాఫిట్ పన్నును ప్రవేశ పెట్టింది. ఆ తర్వాత ధరలు దిగిరావడంతో ప్రతి 15 రోజుల కొకసారి సవరిస్తూ వస్తోంది. గురువారం ఉదయంనాటికి అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ చమురు బ్యారెల్ ధర 105 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.



# వాణిజ్యం

## సెన్సెక్స్, నిఫ్టీలకు రోజంతా నష్టాలే

**ముంబై, సెప్టెంబరు 1:** దేశీయ స్టాక్ మార్కెట్లు సెప్టెంబరు నెలను భారీ నష్టాలతో మొదలు పెట్టాయి. అంతర్జాతీయ ప్రతికూల సంకేతాల మధ్య భారీగా క్షీణించిన సూచీలు రోజంతా అదే తీరును కనబరచాయి. దీంతో గురువారం సెన్సెక్స్, నిఫ్టీ భారీ నష్టాలను చవిచూశాయి. అయితే ఇన్వెస్టర్లలో వడ్డీరేట్ల పెంపు భయాలు, ద్రవ్యోల్బణం మార్కెట్లను వెంటాడుతూనే ఉన్నాయి. దీంతో ఐరోపా, ఆసియా ప్రాంతంలో తయారీ కార్యకలాపాలు నెమ్మదించాయన్న నివేదికలు జత కావడంతో ప్రపంచవ్యాప్తంగా ఈక్విటీ మార్కెట్లలో అమ్మకాలు జోరందుకున్నాయి. ఏప్రిల్-జులై త్రైమాసికంలో వృద్ధిరేటు 16.5శాతంగా ఉండొచ్చని ఆర్‌బిఐ అంచనా వేయగా, అది 13.5 శాతానికి పరిమితమైంది. మరోవైపు ప్రముఖ రేటింగ్స్ సంస్థ మూడీస్ ఈయేడాది



భారత వృద్ధిరేటును 8.8శాతం నుంచి 7.7 శాతానికి సవరించింది. ట్రేడింగ్ ప్రారంభంలో సెన్సెక్స్ 58,522.57 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 770.48 పాయింట్లు క్షీణించి 58,766.59 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 216.50 పాయింట్లు నష్టపోయి 17,542.80 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.79.58 వద్ద నిలిచింది. బజాజ్ ఫిన్‌సర్వ్, ఏసియన్ పెయింట్స్, భారతీ ఎయిర్‌టెల్, టైటాన్ కంపెనీ, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, మహీంద్రా అండ్ మహీంద్రా, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, టిసిఎస్, సన్‌ఫార్మా, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, ఎన్‌టిపిసి, హిందుస్థాన్ యూనిలీవర్, టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డిఎఫ్‌సి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 90 |
| డ్రెస్డ్ | (Dressed) | 112 |
| విత్ స్కిన్ | (with skin) | 162 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 185 |

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14